ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 239 పేజీలు: 10+4 వెల: 6.50

'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం 5లో

పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన

యువత భవిష్యత్తును భద్రపరిచే దిశగా నిర్ణయాత్మక అడుగు



పేపర్ లీకేజీ జరగకుండా కఠినమైన చట్టం అమలు

100 రోజుల మోదీ 3.0 పాలన
వికసిత భారత్‌కు మార్గం సుగమం
cbc 22201/13/0022/2425




బధవారం విశాఖలో జరిగిన సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వం

### అసలు చర్చలేని అంశంపై వైఎస్సార్సీ దుష్ప్రచారం

### సిట్ దర్యాప్తులో తేలనున్న 'లడ్డూ' గుట్టు

### విశాఖను ఐటి కేంద్రం చేస్తాం: సిఐఐ సదస్సులో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చేలేదని.. వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖలో సిఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది పారిశ్రామికవేత్తలు అందుకుకావాల్సిన ఫైనాన్షియర్స్ విశాఖకు ఏం చేయాలి మౌలిక >>2

## వరద బాధితులకు 602 కోట్లు..



బుధవారం విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు.

### దాతలనుంచి విరాళాలు రూ. 400 కోట్లు పైనే

### బాధితులకు అందుతున్న బ్యాంకింగ్, బీమా సేవలపై ఆరా

### పరిష్కారం కాని క్లెయిమ్‌లను 30వ తేదీలోగా పరిష్కరించాలి

### మొత్తం నష్టం రూ. 6,800 కోట్లుపైనే: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** వరద సమయంలో ప్రజలు, ప్రభుత్వం అధికారులు అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో సహాయక చర్యలను కొనసాగించినట్లు సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.విజయవాడ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ ప్రాంగణంలో బుధవారం వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలోను, వరద ముంపు బాధితులకు అందుతున్న బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, అర్బన్ క్లాప్ యాప్ సేవలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల మరమ్మతుల సేవలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాల మరమ్మత్తుల సేవలపై సమీక్షను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం అన్నారు.ఒక వైపు వర్షపు నీరు వస్తుంటే, మరో వైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు తాను స్వయంగా బురదలో దిగానన్నారు.తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగామన్నారు. వరద బాధితులకు విరాళాలు అందించేందుకు రాష్ట్ర ప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సిఎం సహాయనిధికి రూ.400కోట్లు విరాళాలు వచ్చాయి, ఇది ఒక విధంగా చరిత్రలో నిలిచిపోయే విషయమన్నారు.ప్రభుత్వంపై అత్యంత విశ్వాసంతో ఇది జరిగిందన్నారు.నాతో పాటు క్షేత్రస్థాయి నుంచి ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేసారన్నారు.వరద నీటిలో బాధితులకు అన్ని రకాలు సాయం అందించే ప్రయత్నం చేసామన్నారు. ఈ రోజున బాధితులకు రూ.602కోట్లు విడుదల చేసామన్నారు.

బుడమేరుతో పాటు ప్రకాశంబ్యారేజీకి ఈ స్థాయిలో వరద ఎప్పుడు రాలేదన్నారు.11.90 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది.గత పాలకుల నిర్లక్ష్యవైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైందన్నారు.11రోజులపాటు కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించానన్నారు. మొట్టమొదటగా సింగ్‌నగర్ వెళ్లి పరిసితి పరిశీలించి ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడినట్లు తెలిపారు.వారు వెంటనే స్పందించి హెలికాప్టర్లు పంపించారు పెద్ద సంఖ్యలో ఆహర పొట్లాలు,నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసామన్నారు.సహాయక చర్యల్లో 780 పోక్లెయిన్లు పని చేసాయన్నారు.75వేల ఇళ్లను., 331 కిలో మీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి.మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటి వరకు రూ.400కోట్లు మేర సిఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. రూ.602 కోట్లు ఇప్పటికి బాధితులకు విడుదల చేసాం,అందులో రూ.400కోట్లు ఇప్పటి వరకు బాధితులకు విడుదల చేసామన్నారు. మొత్తం నష్టం రూ.6800కోట్లు మేర జరిగిందన్నారు.ఈ నష్టం తరువాత ఎన్యూమరేషన్‌లో రూ.7500కోట్లుకు పెరిగిందన్నారు. అందరికి నష్ట పరిహారం అందుతుందన్నారు.16 జిల్లాలు వరదలు,వర్షాలకు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4లక్షల మందికి ఆర్థిక సాయం అందించామన్నారు.ద్విచక్ర వాహనాలు,ఆటోలు,కిరాణ దుకాణాలు,తోపుడు బండ్లకు సహాయం అందిస్తున్నామన్నారు.ఇళ్లమునిగిన వారికి రూ.25 వేలు, మొదటి అంతస్తులో ఉన్న వారికి >>2



## 1న డి.సిఎం పవన్ కాలినడకన తిరుమలకు

### 2న శ్రీవారి దర్శనంతో దీక్ష విరమణ

**తిరుమల,సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనెకలిపి కల్తీ నెయ్యి వినియోగించారనే వివాదంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్తదీక్ష విరమణలో భాగంగా అక్టోబర్ 1వతేదీ తిరుమలకు రానున్నారు. ఆ రోజు >>2

## 28న తిరుమలకు మాజీ సిఎం జగన్

### తిరుమల పవిత్రతకోసం ఆరోజున పూజలు చేయాలని పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ స్వప్రయోజనాల కోసం సిఎం చంద్రబాబునాయుడు తిరుమల పవిత్రకు భంగం కలిగించారని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీ నేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.ఆయన చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎక్స్ సామాజిక వేదికగా ఆయన ఈ పిలుపునిస్తూ రాజకీయ దుర్బుద్ధితోనే చంద్రబాబు అబద్దాలు >>2

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జెల లక్ష్మి రాజీనామా

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మహిళా కమిషనర్ చైర్‌పర్సన్ గజ్జెల వెంకట లక్ష్మి తన పదవికి రాజీనామా చేశారు. నిజానికి ఆగస్టు నెలలోనే ఆమె పదవీ కాలం ముగిసిపోయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రభుత్వం నిన్న మెమో జారీ చేసింది. ఈ నేపథ్యంలో గజ్జెల వెంకట లక్ష్మి ఇవాళ రాజీనామాచేశారు. చైరపర్సన్ పదవీ కాలం ముగిసిపోవడంతో కమిషనర్‌లోని మిగతా సభ్యుల పదవీకాంకూడా ముగిసిపోయినట్టేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## గత ఐదేళ్లలో అసలెంత! కల్తీ ఎంత?

### లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో 'సిట్' దర్యాప్తు కీలకం

### టెండర్ల కేటాయింపు నుంచి సరఫరా వరకు విచారణ!

### ఎఆర్ డెయిరీపై తిరుపతిలో పోలీసు కేసు నమోదు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే వాదనలపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం "స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించింది. ఈ సిట్ బృందంలోని ముగ్గురు ఐపిఎస్ అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగామారాయి. ఈవివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది.



సామాన్య భక్తుల నుండి ఎన్‌డిఎ కూటమి లోని అధికార పార్టీల ప్రజాప్రతి నిధులు, రాజకీయ నేతలు, ప్రజా సంఘాలు చివరకు సినిమా రంగ ప్రముఖులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. దీనిపై వరుసగా నాలుగురోజులు తీవ్రస్థాయిలో చర్చసాగింది. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీనెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్టత్రిపాటి నేతృత్వంలో అనకాపల్లి రేంజి డిఐజి గోపీనాథ్‌జెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుసభ్యులుగా నియమితులయ్యారు. ఈ ముగ్గురు అధికారులు >>2

## జత్వాని కేసు: ఐపిఎస్ అధికారి విశాల్ గున్నికి ఊరట

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి హీరోయిన్ కాదంబరి జత్వానిపై లైంగిక వేధింపుల కేసులో ఆరవ నిందితునిగా ఉన్న ఐపిఎస్ అధికారి విశాల్ గున్నికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది, ఆయనపై అక్టోబరు1 వరకు ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.జత్వాని కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ విశాల్ గున్ని హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు ఆయన పిటిషన్ ఈరోజు విచారించింది. తదుపరి విచారణను వచ్చేనెల 1వ తేదికి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని స్పష్టం చేసింది.ఈ కేసులో కీలక నిందితునిగా ఉన్న కుక్కల విద్యాసాగర్‌కు కోర్టు ఇప్పటికే 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ >>2

## తాయిలాల జాబితా రెండోది రెడీ!

### అందరి పనితీరుపై నా దగ్గర సమాచారం ఉంది

### సామాన్యులకంటే పదవులు పొందినవారు ఎక్కువ కాదు..

### కొత్త కార్పొరేషన్ చైర్మన్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పదవులు హుందాతనానికి,సేవాభావానికి నిర్వచనంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.కొత్తగా నామినేషన్ విధానంలో కొత్తగా ఎంపికైన వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు సిఎం చంద్రబాబును బుధవారం సాయంత్రం తరువాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులకంటే పదవులు పొందిన వారు ఎక్కువ కాదన్నారు.వారు తామెప్పటికి ప్రత్యేకం కాదనే స్పృహతో పనిచేయాలన్నారు.ప్రభుత్వంలో పదవి అనేది ఒకబాధ్యతన్నారు. ఎక్కడా అహంకారం కన్పించకూడదన్నారు. ఏ పదవిలో ఉన్నా ప్రజాసేవకులు అని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలకంటే మనం ప్రత్యేకం అని భావించకూడదన్నారు. మననడవడిక, తీరు ప్రజలు గమనిస్తారన్నారు. మన ప్రతి కదలిక,మాట, పని గౌరవంగా, హుందాగా ఉండాలన్నారు.ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చామన్నారు. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక విధానాన్ని పాటించామన్నారు.మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తుచేసి పదవులు ప్రకటించామన్నారు. మొదటి దశలో కొందరికి పదవులు ఇవ్వగలిగామన్నారు. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయన్నారు.జాబితాలు పరిశీలనలో ఉన్నాయి. కొందరు నాయకులు తొందరు పడుతున్నారు.ఇది మంచి పద్ధతి కదన్నారు.మన పార్టీలో క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.కష్టపడిన వారికి మొదటి లిస్టులో ముందుగా అవకాశాలు >>2



ఔత్సాహిక గ్రామీణ యువతకు అవగాహన కల్పిస్తాం

ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం-

రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## ఇక రైతులే వ్యాపారవేత్తలు

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామీణ ఔత్సాహిక యువతను, రైతులను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు పక్కా ప్రణాళికతో పని చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ సహకార, పశుసంవర్థక మార్కెటింగ్ పాడిపరిశ్రమాభివృద్ధి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సిఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలుచేసేందుకు కసరత్తు చేసామని బుధవారం ఒక ప్రకటనద్వారా తెలియజేశారు. లబ్దిదారుల ఎంపిక నుంచి పర్యవేక్షణ ప్రాజెక్టు రిపోర్టు తయారీ దరఖాస్తు సమర్పణ బ్యాంకర్ల ప్రోత్సాహం వంటి అన్నిఅంశాల్లో పశు సంవర్థక శాఖ అధికారుల సహకారం ఉండేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. దశలవారీగా నియోజకవర్గాల్లో పథకం గ్రౌండింగ్ అయ్యే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు పెంపకానికి 50 శాతం రాయితీ అందిస్తున్నామని వెల్లడించారు. కనిష్టంగా రూ.20 లక్షల నుంచి గరిష్టంగా రూ.కోటి వరకు 50శాతం రాయితీ 10 శాతం రైతువాటాతో పాటు మిగిలిన 40 శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగేందుకు వేగంగా రుణాలు మంజూరు అయ్యేందుకు బ్యాంకర్ల ప్రోత్సాహం అందించే విధంగా కృషి చేస్తున్నామని, అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో రైతు ప్రయోజనం కలిగే ఎటువంటి నిర్ణయాలు ప్రోత్సాహకచర్యలు చేపట్టలేదని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని నియోజవకవర్గాల్లో పథకం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లాల వారీగా లక్ష్యం ఏర్పాటు చేసుకుని జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.



బుధవారం హర్యానాలోని సోనిపట్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోడీ

# జరగనివ్వం

>> సదుపాయాల ప్రాజెక్టులను ఎలాముందుకు తీసుకెళ్లాలి భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో పోష్ ఏరియా గతంలోనే టిడిపి ప్రభుత్వం రూపొందించింది. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయి. వైఎస్సార్సీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్ లా అవి ఆగిపోయాయి వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనేఅంశాలపై కూడా చర్చించడం జరిగింది. గత వైఎస్సార్సీ పాలనలో వెనుకబడిన ఎపిని ముందుకు తీసుకెళ్తాం.

గత ప్రభుత్వం రోడ్లు నిర్మించలేదు. కనీస గుంతలు కూడా పూడ్చలేదు దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారు పారిశ్రామికవేత్తలు కూడా వెనక్కి వెళ్లిపోయారు ఎకనామిక్ యాక్టివిటీ మొత్తం రివైజ్ చేయాలని మౌలిక సదుపాయాలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి. వెనుకబడిన ఎపిని మళ్లీ ముందుకు తీసుకుళ్లేందుకు సమ్మిట్ ద్వారా చర్చిస్తున్నాం. 20లక్షల ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం ఎవరెక్కువ ఉద్యోగాలు కల్పిస్తే అందుకు తగ్గట్టుగా రాయితీలు కల్పిస్తాం... పెట్టుబడులను పెద్దఎత్తున ఆహ్వానిస్తున్నాం.

రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున విశాఖలో పెట్టుబడులు రాబోతున్నాయి విశాఖను ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చేస్తాం. నిరుద్యోగ యువతకు సొంత రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పిస్తాం. ఇప్పటికే విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలతో సమావేశమై వారికున్న సమస్యలపై చర్చించడం జరిగింది. అవన్నీ పరిష్కరించడం జరిగింది. ఓ పెద్ద ఐటీ కంపెనీ 1500మందికి ఉద్యోగాలు కల్పించనుంది.

**రాబోయే వంద రోజుల్లో ఐటీ పాలసీ తీసుకువస్తాం**

రాబోయే వంద రోజుల్లో ఐటీ జిసిసి పాలసీ తీసుకువస్తాం. గతంలో ఓసంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం దాదాపు లక్ష కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. భూమి కూడా ఇచ్చి శంకుస్థాపనకూడా చేశాం, వైఎస్సార్సీ ప్రభుత్వంలో నీరుగారిపోయింది. వారందరితో సమావేశమై త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం

**గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు**

పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న రాయితీలను అందజేస్తాం వారం రోజుల్లో కన స్లేటివ్ ఫోరం ఏర్పాటుచేస్తాం పెట్టుబడిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం గత ఐదేళ్లలో విధ్వంసం చేశారు. ఇడిబి (ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు) ని రద్దు చేశారు దీనిని పునరుద్ధరించాం. గతంలో ఐటీ మంత్రి ఎప్పుడూ ఐటీ పరిశ్రమలతో సమావేశం నిర్వహించలేదు మేం ఫోకస్డ్‌గా వెళ్తున్నాం...టాటా చైర్మన్ స్వయంగా వచ్చారు. ఇప్పుడు వైజాగ్ గురించి ఎపి గురించి మాట్లాడుకుంటూన్నారు. గతంలో లులుకు బాబు రెడ్‌కార్పెట్ వేసి తీసుకువచ్చారు. 20వలే మందికి ఉద్యోగాలు వచ్చేవి జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏపీలో తప్ప అన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్నారు. పొరపాటున మళ్లీ సైకో వస్తే పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు.

**విశాఖ ఉక్కుపై వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోంది.**

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై వారిపై న్యాయబద్దంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది మేం ఎవరం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉన్నాం. ఎన్నికలకు ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేం మాట్లాడాం గత ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమలను పట్టించుకోలేదు. వారికి కావాల్సిన రాయితీలు ఇవ్వలేదు. మైనింగ్ రద్దు చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చేర్చే లేదు. వైఎస్సార్సీ దుష్ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని మా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టంగా చెప్పారు. కేంద్రం ఇటీవల రూ.500కోట్ల గ్రాండ్ కూడా ఇచ్చింది.

**తిరుమల లడ్డూపై సిట్ దర్యాప్తులో అన్ని విషయాలు బయటకు వస్తాయి**

బాబాయి హత్యకేసులో జగన్‌రెడ్డి ఎందుకు సిబిఐ విచారణ కోరలేదు సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఎగ్గొడుతున్నారు. తిరుమల లడ్డూపై ప్రమాణానికి నేను సిద్ధమని సవాల్ చేస్తే...వైవీ సుబ్బారెడ్డి పారిపోయారు. నెయ్యిని మార్కెట్ ధర కంటే 40శాతం తక్కువ ధరకు ఇచ్చారు. సిట్‌లో అన్ని విషయాలు బయటకు వస్తాయి అన్నారు.

# వరద బాధితులకు 602 కోట్లు..

>> రూ.10వేల చొప్పున అందించామన్నారు. ఇంకా సెటిల్ కాని క్లైమ్‌లను ఈ నెల 30వ తేదిలోగా సెటిల్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 30వ తేదిన డెడ్‌లైన్‌గా పెట్టుకుని పనిచేయాలన్నారు. వరద ముంపులో దెబ్బతిన్న వాహనాల బీమా క్లైయిమ్‌లు చెల్లింపు, మరమ్మత్తులు, గృహోపకరణాల మరమ్మత్తులు, బ్యాంకు రుణాల రీషెడ్యుల్ చేయాలన్నారు. 11 వేల వాహనాల క్లైయిమ్‌లు వచ్చాయని సిఎం చంద్రబాబు తెలిపారు. ఇప్పటికి 6500లు క్లైయిమ్‌లు పరిష్కరించామని అధికారులు తెలిపారు. 5వేలకుపైగా గృహోపకరణాల మరమ్మత్తులకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎల్జీ, శాంసంగ్ కంపెనీలు త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ముంపు ప్రాంతాల్లో నీటి కాలుష్యం కారణంగా అంటూ వ్యాధులు తలెత్తకుండా బయో టెక్నాలజీ వినియోగించినట్లు తెలిపారు. నేను అసమర్ధుడిని కాదు, ఎవరు తప్పు చేసినా తెలిసేలా వ్యవస్థను ఎస్టాబ్లిష్ చేస్తున్నాం అన్నారు. ఎవరైనా కుట్రలు పన్నితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు.

ఇటీవల సంభవించిన విపత్తులో ప్రభుత్వం వైపు నుంచి ఎంత వరకు సాయం చేయాలో అంతవరకు చేసామన్నారు, నాలుగు లక్షల మందికి రూ.602 కోట్లు అకౌంట్లో వేసామన్నారు. ప్రతి ఇంటికి రూ.25వేలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మొదటి అంతస్తులో ఉండే వారికి రూ.10వేలు, ఇళ్లలోకి నీళ్ళు వచ్చిన వారికి రూ.10వేలు, చిరువ్యాపారులకు రే.25వేలు, చొప్పున ఇస్తున్నామన్నారు. ఫిషింగ్ బోట్, నెట్ పాక్షికంగా డ్యామేజీ అయితే రూ.9వేలు, పూర్తి డ్యామేజీ అయితే 20వేలు ఇస్తామన్నారు. సేరి కల్చర్‌కు రూ.6వేలు, పశువులకు రూ.50వేలు, వరికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తాన్నమన్నారు. చెరుకు రూ.25వేలు, డ్రాగెన్ ఫ్రూట్‌కు రూ.35000 ఇస్తాన్నమన్నారు. అరటికి రూ35వేలు, పసుపుకు రూ.35వేలు, కూరగాయలకు రూ.25వేలు, బిటిల్‌వైన్ (ద్రాక్ష)కు రూ.75వేలు, యామ్‌కు రూ.35వేలు, మిర్చికి రూ.35వేలు, బొప్పాయికి రూ.25వేలు, టమోటాకు రూ.25వేలు, జామకు రూ.25వేలు, పూదోటలకు రూ.25వేలు, ఉల్లికి రూ.25వేలు, నిమ్మ, మామిడితోటలకు రూ.35వేలు, కాఫీ తోటలకు రూ.25వేలు పరిహారం అందిస్తారు. ఇవి కాక పలు పంటలకు ప్యాకేజీ ప్రకటిస్తున్నామన్నారు. రూ.40 లక్షల టర్నోవర్ కంటే తక్కువ ఉన్న ఎంఎస్‌ఎంఈలకు రూ. కంటే తక్కువ ఉన్న రూ.50వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. రూ.40 లక్షల నుంచి 1.50కోట్లు టర్నోవర్ ఉన్న వాటికి రూ.లక్ష అందిస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన చిన్న షాపులయాజమానులకు రూ.లక్ష అందిస్తున్నామన్నారు. అంతకన్నా ఎక్కువ టర్నోవర్ వున్న వాటికి రూ.1.50లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాన్నారు. టూ వీలర్లకు రూ.3వేలు, ఆటో లకు రూ.10వేలు, ఎంతఖర్చయిన తోపుడు బండ్లకు కొత్తవి ఇస్తామన్నారు. చేనేత కార్మికులకు రూ.25 వేలు, పాక్షికంగానష్టపోతే రూ.10వేలు ఇవ్వనున్నామన్నారు. చేపల చెరువులు నష్టపోతే హెకార్టుకు రూ.15వేలు అంవదిస్తామన్నారు ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్. వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, కలెక్టర్ జి.సృజన తదితరులు పాల్గొన్నారు.

# రెండోది రెడీ!

>> ఇచ్చామన్నారు. మీకు అవకాశాలు వచ్చాయి. అంటే మిగిలిన వారు పనిచేయలేదని కాదన్నారు. అర్హత లేదు అని కాదన్నారు. జైలుకు వెళ్లిన వాళ్లు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారన్నారు. పార్టీకి ఎవరు ఎలా పని చేసారో తమ దగ్గర పూర్తి సమాచారం ఉందన్నారు.

పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం చెయాలన్నారు. కష్టపడిన ఏ ఒక్కరిని విస్మరించ నన్నారు .సామాజిక న్యాయం పాటించామన్నారు. ఆయా నామినేటెడ్ పదవులు పొందినవారు ముందుగా తమ విభాగం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి అంశంపైన అవగాహన ఉండాలన్నారు. అన్నింటికి మించి అధికారులతో సమన్వయం కలిగిఉండాలన్నారు. ఈ 100రోజుల్లో మనం ఘన విజయాలనే సాధించామన్నారు. అతి స్వల్పకాలంలో అంటే 15 రోజుల్లో వరద బాధితులకు పరిహారం అందజేమన్నారు. ఇంకా పరిహారం కోసం అర్జీలు వస్తున్నాయి. వాటిలో న్యాయమైన వాటికి పరిహారం ఇస్తామన్నారు. ఇవ్వలేని వారికి ఎందుకు ఇవ్వలేదో చెబుతాం, అయితే వారికి తగిన న్యాయం చేస్తామన్నారు.

మన ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో రూ.7600 కోట్లు నష్టం జరిగింది. బాధితులలో మనో స్థయిర్యం నిలిపాం. బాధితులకు సహాయక చర్యలో పదవులతో నిమిత్తం లేకుండా నాతో సహా మంత్రులు, ఎంఎల్ఏలు పనిచేసారు. మనం ప్రజాసేవలో ఉండాలన్నారు.

# తిరుమలకు మాజీ సిఎం జగన్

>> ఆడుతున్నారన్నారు. కల్తీ జరుగకుండానే జరిగిందని చెబుతున్నారన్నారు. వైఎస్సార్సీ నేతలంతా ఈ పూజల్లో పాల్గొనాలని జగన్ పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టిటిడి పేరు ప్రఖ్యాతలను, వెంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్దాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్లుగా చంద్రబాబు చెబుతున్నారు. ఈ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా అసత్య ప్రచారాలతో సిఎం హోదాలో చంద్రబాబు తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసారన్నారు. ఈ నెల 28న శనివారం పార్టీ శ్రేణులు ఆలయాల్లో ప్రక్షాళన, పూజలు చేయాలని కోరారు. ఈ నెల 28న జగన్‌సైతం తిరుమలకు కాలినడక వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 609896
2nd Prize Rs.7000/- 40043
3rd Prize Rs.3500/-
11844 24895 48818 49346 53874
55772 70784 86815 90203 97448
4th Prize Rs.200/-
0513 2649 3176 3529 4221
6154 6915 8834 9003 9014
5th Prize Rs.100/-
1490 1821 2456 3423 3792
4976 5153 7903 8926 9662
6th Prize Rs.50/-
0344 1812 3472 5348 7156 8332
0372 1884 3494 5397 7347 8412
0490 1950 3499 5604 7353 8445
0634 1983 3517 5731 7372 8509
0689 1994 3518 5757 7468 8529
0711 2053 4003 5942 7560 8551
0718 2504 4041 6045 7650 8578
0894 2831 4059 6107 7679 8766
1003 2857 4270 6231 7722 8770
1050 2991 4274 6469 7777 8891
1081 3009 4323 6697 7789 9242
1090 3060 4377 6724 7800 9247
1326 3082 4460 6811 7915 9326
1370 3145 4530 6828 7916 9633
1562 3181 4579 6935 7995 9686
1699 3420 5007 7035 7998
1714 3456 5250 7058 8053

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 722320
2nd Prize Rs.7000/- 37343
3rd Prize Rs.3500/-
15878 20397 30373 38497 68721
71453 77019 80401 82435 88420
4th Prize Rs.200/-
0315 0983 1965 3514 5100
6478 6561 7438 8870 8936
5th Prize Rs.100/-
1272 2530 3365 3537 3789
5814 6312 6615 7871 9561
6th Prize Rs.50/-
0063 1661 3193 5051 6853 8504
0273 1939 3209 5154 6927 8905
0337 1969 3383 5170 6999 8957
0418 2028 3472 5273 7254 9036
0477 2209 3502 5308 7267 9039
0622 2255 3503 5311 7351 9092
0633 2295 3599 5440 7403 9095
0773 2303 3679 5471 7451 9142
0955 2307 4101 5504 7610 9254
1045 2312 4331 5545 7736 9356
1079 2321 4345 5576 8131 9402
1127 2351 4410 5597 8239 9553
1274 2577 4503 5754 8244 9593
1305 2833 4544 5795 8252 9717
1358 2922 4552 5998 8312 9832
1412 3103 4866 6550 8364
1475 3148 4930 6618 8428

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 629641
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
04477 08348 43693 45248 58818
65072 71627 72295 76216 95627
4th Prize Rs.200/-
2537 3462 4101 4262 4696
5493 5509 5745 8572 9628
5th Prize Rs.100/-
0716 1051 1593 1766 3123
4289 4892 4940 5004 9079
6th Prize Rs.50/-
0311 1867 3860 5540 7124 8963
0316 2052 4046 5578 7269 9015
0526 2434 4141 5601 7483 9115
0557 2559 4174 5702 7676 9148
0598 2626 4181 5770 7789 9155
0791 2632 4286 6337 7842 9182
0992 2810 4389 6347 7914 9218
1005 2902 4410 6421 8055 9335
1043 2988 4534 6531 8209 9338
1110 3195 4551 6576 8233 9421
1210 3273 4626 6652 8245 9613
1221 3286 4662 6668 8509 9728
1239 3330 4724 6720 8731 9739
1564 3564 4770 6748 8778 9922
1634 3734 4839 6758 8897 9977
1700 3789 4885 6854 8919
1800 3791 5284 6883 8959

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 721602
2nd Prize Rs.7000/- 63108
3rd Prize Rs.3500/-
06181 14254 24028 27908 43800
67317 78654 84615 88281 99934
4th Prize Rs.200/-
1266 2510 3006 4273 4349
5043 5631 6725 6998 8395
5th Prize Rs.100/-
2128 2350 2860 3037 3356
5073 5777 6121 7187 8493
6th Prize Rs.50/-
0169 2143 3765 4838 6758 8487
0510 2344 3768 4930 6896 8509
0627 2406 3779 5050 6912 8526
0766 2497 3816 5104 7030 8662
0850 2515 3851 5157 7050 8678
0909 2749 3895 5220 7149 8727
0987 2845 3987 5310 7273 8826
1016 2942 3999 5446 7375 9089
1138 3102 4126 5565 7440 9136
1223 3214 4182 5587 7458 9216
1234 3230 4226 5702 7600 9360
1463 3361 4232 5882 7802 9374
1822 3365 4352 5924 8066 9547
1825 3386 4360 6023 8248 9595
1864 3491 4491 6097 8258 9863
1892 3606 4666 6145 8384
1913 3717 4825 6511 8406

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 637488
2nd Prize Rs.7000/- 34274
3rd Prize Rs.3500/-
02710 06488 26193 41225 44857
47468 56565 86493 86534 89128
4th Prize Rs.200/-
0293 0652 1621 2337 2735
4815 5841 7268 7447 8982
5th Prize Rs.100/-
0485 1060 1330 1827 2248
4608 7181 7905 8717 9443
6th Prize Rs.50/-
0009 1178 3537 4986 6778 8187
0043 1181 3538 5007 6885 8199
0100 1296 3632 5208 6978 8203
0191 1325 3700 5248 7065 8229
0350 1426 3734 5295 7161 8364
0399 1506 3945 5393 7175 8519
0410 1984 4168 5473 7249 8657
0448 2171 4211 5507 7306 8665
0501 2529 4337 5538 7320 8728
0508 2593 4504 5540 7344 8822
0587 2681 4509 5829 7454 9037
0655 2762 4627 5890 7588 9226
0750 2968 4660 5947 7907 9537
0864 2986 4782 6136 7963 9574
0962 3305 4811 6164 8011 9806
1049 3443 4871 6224 8035
1100 3482 4950 6505 8175

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 598297
2nd Prize Rs.7000/- 24982
3rd Prize Rs.3500/-
05154 06087 08205 14097 22962
28366 37311 48877 93592 97895
4th Prize Rs.200/-
0788 1925 3969 4318 5717
6619 6969 8141 8405 9187
5th Prize Rs.100/-
0259 1660 1881 2488 3153
3322 3736 4458 6024 6435
6th Prize Rs.50/-
0015 1612 2800 4924 7247 8789
0158 1682 2827 4955 7275 8806
0174 1753 3069 5095 7399 8861
0195 1809 3089 5284 7473 8864
0294 1836 3519 5388 7650 8922
0370 1970 3555 5446 7798 8933
0455 2020 3618 5453 7815 9052
0746 2043 3734 5518 7883 9297
0987 2105 3829 5672 7913 9525
1044 2117 3834 5776 8021 9592
1045 2306 4133 5959 8109 9684
1060 2352 4170 6347 8166 9761
1061 2394 4340 6605 8271 9781
1240 2529 4385 6841 8484 9939
1356 2549 4417 7013 8602 9959
1439 2553 4564 7124 8603
1546 2797 4587 7231 8634

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 661149
2nd Prize Rs.7000/- 40353
3rd Prize Rs.3500/-
03339 13132 43302 47897 67594
72141 72419 74094 76782 82164
4th Prize Rs.200/-
1292 1319 1523 1690 1925
3343 4384 5123 7299 9456
5th Prize Rs.100/-
0400 0736 5427 5479 5616
6417 7551 7928 8100 9308
6th Prize Rs.50/-
0085 1500 3143 5092 6098 8076
0101 1732 3325 5120 6330 8154
0146 1791 3344 5197 6581 8307
0197 1858 3403 5361 6668 8477
0214 1922 3419 5374 6763 8520
0340 1943 3567 5423 6887 8577
0371 2016 3578 5451 6930 8625
0377 2110 3669 5626 7267 8706
0738 2182 3719 5792 7300 8850
1028 2271 4303 5799 7310 8958
1123 2475 4305 5832 7346 9517
1168 2561 4335 5867 7432 9581
1202 2577 4520 5889 7521 9840
1263 2592 4600 5944 7549 9945
1289 2669 4785 5970 7596 9971
1439 2721 4862 6006 7727
1472 3101 5072 6086 7808

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 574151
2nd Prize Rs.7000/- 80708
3rd Prize Rs.3500/-
08324 12221 16061 16618 22679
23443 41910 71187 74360 76420
4th Prize Rs.200/-
0646 1277 1339 1657 2518
3046 4846 5541 7586 7753
5th Prize Rs.100/-
0134 0496 0914 1439 1477
5435 7080 8405 9071 9661
6th Prize Rs.50/-
0027 1598 3758 5733 7277 8796
0048 1778 3763 6073 7321 8839
0076 1820 3772 6077 7666 8843
0098 1858 3915 6146 7701 8856
0160 2116 4028 6158 7769 8898
0350 2187 4096 6321 7910 9007
0366 2215 4194 6446 7926 9012
0483 2288 4366 6758 7959 9481
0690 2396 4494 6773 7984 9578
0759 2660 4529 6777 8089 9652
0795 2703 4770 6853 8150 9725
0904 2723 4843 6950 8195 9741
1019 2966 4859 6969 8334 9802
1042 3125 4952 7108 8434 9832
1111 3129 5215 7203 8488 9862
1140 3361 5419 7243 8590
1389 3580 5660 7264 8614

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 768884
2nd Prize Rs.7000/- 82422
3rd Prize Rs.3500/-
03379 07652 11346 15138 19907
28307 36999 64951 75106 91665
4th Prize Rs.200/-
1071 1189 1322 2915 3287
5291 5689 6035 9513 9827
5th Prize Rs.100/-
0169 3023 3080 3364 5238
7489 7703 7725 8063 9712
6th Prize Rs.50/-
0178 2190 4296 5480 7315 8777
0249 2315 4417 5481 7350 8840
0255 2460 4528 5503 7369 8842
0370 2492 4626 5523 7377 8870
0395 2591 4648 5682 7405 8993
0850 2917 4671 5754 7420 9250
0918 2927 4682 5765 7437 9375
0977 2960 4695 5826 7471 9639
1009 3011 4763 5828 7683 9722
1055 3027 4978 5876 7763 9778
1173 3029 5052 6077 7963 9817
1194 3034 5065 6388 7967 9829
1215 3641 5332 6478 8133 9916
1481 3785 5342 6981 8261 9943
1615 4121 5429 6982 8436 9947
2069 4141 5435 7198 8491
2141 4277 5477 7273 8708

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 867363
2nd Prize Rs.7000/- 01889
3rd Prize Rs.3500/-
18304 26662 46627 49731 75359
80907 84737 91496 94874 96888
4th Prize Rs.200/-
0634 1311 2506 3000 3694
3769 4095 4958 5161 6615
5th Prize Rs.100/-
0175 0177 1343 2967 3413
4206 5204 6541 9724 9947
6th Prize Rs.50/-
0065 1420 3488 5034 6150 8606
0086 1870 3810 5045 6248 8612
0151 1901 3820 5078 6326 8773
0225 1910 3852 5100 6338 8835
0314 1981 3987 5229 6384 8865
0463 1984 4005 5237 7009 9151
0515 2092 4032 5292 7081 9153
0574 2480 4146 5305 7187 9222
0720 2701 4333 5421 7320 9305
0818 2709 4359 5479 7331 9378
0862 2820 4456 5580 7457 9485
0904 2822 4612 5620 7475 9618
0943 2824 4659 5791 7625 9672
1006 2954 4762 5830 7903 9776
1331 3158 4881 5942 8445 9968
1351 3213 4971 6071 8496
1401 3305 4981 6119 8591

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 527306
2nd Prize Rs.7000/- 38102
3rd Prize Rs.3500/-
16682 38677 49456 51278 62155
62380 73223 73831 84826 95612
4th Prize Rs.200/-
0438 2029 2696 3868 4267
4642 5734 6051 6345 7607
5th Prize Rs.100/-
0857 1780 2592 3210 4897
5390 6767 6781 8496 8819
6th Prize Rs.50/-
0431 1852 3905 5149 7390 8393
0471 1999 3929 5163 7522 8405
0502 2108 4064 5425 7603 8477
0567 2187 4090 5471 7627 8585
0658 2218 4151 5561 7646 8754
0873 2559 4240 5605 7749 8916
0901 2692 4320 5655 7755 8953
0966 2763 4451 5705 7849 8984
1120 2788 4455 5776 7890 9155
1227 2852 4494 5815 8037 9359
1277 3114 4499 6136 8120 9361
1498 3297 4568 6299 8145 9515
1559 3363 4605 6424 8215 9758
1584 3618 4770 6545 8247 9827
1642 3781 4829 6743 8298 9830
1706 3852 4843 6887 8329
1773 3864 5044 7354 8392

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 859140
2nd Prize Rs.7000/- 72484
3rd Prize Rs.3500/-
15134 26380 37530 48197 48578
59502 61481 83333 94430 94757
4th Prize Rs.200/-
1099 3358 3481 3974 5549
5760 6004 6591 8154 8960
5th Prize Rs.100/-
1276 1541 2188 3522 5586
8392 8797 8921 9716 9722
6th Prize Rs.50/-
0018 1691 3841 5524 6872 8513
0171 2137 3852 5546 6898 8518
0347 2325 4087 5849 6968 8595
0356 2364 4246 5850 7341 8735
0375 2801 4252 5864 7527 8863
0389 2898 4418 6145 7539 9037
0392 2959 4562 6148 7607 9038
0421 3081 4650 6275 7611 9284
0573 3118 4687 6298 7831 9401
0947 3231 4708 6335 8048 9422
1110 3242 4714 6356 8090 9433
1182 3348 4856 6364 8175 9468
1192 3537 4887 6433 8218 9658
1425 3618 5085 6557 8272 9946
1437 3706 5259 6657 8332 9995
1464 3717 5296 6756 8488
1484 3752 5299 6766 8506



వరద బాధితులకు పరిహార పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో హోంమంత్రి అనిత ఉన్నారు

# సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల కేసును కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** సత్యవేడు తెలుగుదేశం బహిష్కృత శాసనసభ్యుడు కోనేటి ఆదిములానికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తనను బెదిరించి అత్యాచారం చేసారంటూ తిరుపతి జిల్లా కెవిబి పురం మండలానికి చెందిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆదిమూలంపై తిరుపతి నార్త్ స్టేషన్‌లో పోలీసులు కేసును నమోదు చేసారు. ఈ కేసును కొట్టేయాలంటూ ఆదిమూలం హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల జరిగిన విచారణలో ఆయన తరపున సీనియర్ న్యాయవాది రఘు వాదనలు వినిపిస్తూ పోలీసులు ప్రాథమిక విచారణ చేయకుండా కేసు నమోదు చేసారన్నారు. మూడో వ్యక్తి ఒత్తిడితో పిటిషనర్‌పై ఆ మహిళ ఫిర్యాదు చేసారన్నారు. హనీ ట్రాప్‌గా దీనిని న్యాయవాది పేర్కొన్నారు. అత్యాచారం సెక్షన్ చెల్లదని, ఎఫ్ఐఆర్ కొట్టేయాలన్నారు. ఫిర్యాదు చేసిన మహిళ తరుపున న్యాయవాది కె.జితేందర్ వాదనలు వినిపించారు. ఆ మహిళ కుడా స్వయంగా కోర్టుకు హాజరై, ఆదిమూలంపై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని ఆరోపణలు, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశాలన్ని అవాస్తవాలంటూ ప్రమాణపత్రం న్యాయస్థానానికి అందజేసారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యేపై కేసు కొట్టివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనులు నిలుపుదలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ, సెప్టెంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లాలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనులను నిలుపుదలకు హైకోర్టు ఆదేశించింది. ఇక్కడి తవ్వకాలపై ఇటీవల ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలైంది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ మత్స్యకార నాయకుడు శంకర్ ఇందుకు సంబంధించి పిల్ దాఖలు చేసారు. దిబ్బలు తవ్వుతున్న ప్రదేశం వారసత్వ సంపద పరిధిలోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా సొసైటీ పనులు చేస్తోందని పిటిషనరన తరపు న్యాయమూర్తి వాదనలు వినిపించారు. ఈ క్రమంలో పనులు నిలపాలని జీవీఎంసీ, ఇతర సంబంధిత శాఖలకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# తిరుమలకు

>> మధ్యాహ్నం ఆయన తిరుపతికి చేరుకుని అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వస్తారు. రాత్రికి తిరుమలలోనే బసచేసి మరుసటిరోజు అక్టోబర్ 2వతేదీ బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రాయశ్చిత్త దీక్ష విరమిస్తారు.

3వతేదీ తిరుపతిలోనే వారాహిసభ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించి అపవిత్రం చేశారనే అభియోగంపై ఉపముఖ్య మంత్రి దీక్ష చేపట్టిన విషయం విదితమే. దీక్ష విరమణకు తిరుమలకు చేరుకుంటున్నారు. ఆయన రాకకోసం టిటిడి అదికారులు అవసర మైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# ఆర్టీజీఎస్ సిఇఓగా దినేష్ కుమార్

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్టీజీఎస్ సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి కె.దినేష్ కుమార్ ఏపీ ఫైబర్ నెట్ ఎండీగా ఉన్న దినేష్ కుమార్‌కు ఆర్టీజీఎస్ సిఇఓగా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం ఆర్టీజీఎస్‌లో బాధ్యతలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 26-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.12.26,
పునర్వసు రా.11.33
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.10.07-10.55,
(2) మ.2.57-3.45
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు.

**వృషభం :** సంతానంనకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** శ్రమకు తగిన ఫలితం కష్టమే. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టినా జీవిత భాగస్వామి సాయంతో పూర్తిచేస్తారు.

**తుల :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సంతానం నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. షేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** విద్యార్థులకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుండును.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వివాహ యత్నాలు కొంతవరకు కలిసివస్తాయి.

**కుంభం:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మీనం :** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. మాట పట్టింపులు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాల్ గున్నికి ఊరట

>> కేసులో ముగ్గురు ఐపిఎస్ అధికారులను నిందితులుగా చేర్చారు.

ఏ2గా ఐపిఎస్ అధికారి పీఎస్సాఆర్ ఆంజనేయులు, ఏ3గా కాంతి రాణా తాత, ఏ6గా విశాల్ గున్ని ఉన్నారు. వీరిపై నమోదు చేసిన కేసుల్లో నాన్‌బెయిల్ సెక్షన్లు ఉన్నాయి. దీంతో వీరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులు విచారణ పరిధిలో ఉన్నాయి.

**'దేవర' సినిమా టిక్కెట్లు పెంపు 10రోజులకే**

దేవర సినిమా టిక్కెట్లు పెంపు ఆదేశాలు కేవలం 10 రోజులకే వర్తిస్తోందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈనెల 27న విడుదలవుతున్న దేవరకు టిక్కెట్లు పెంపుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసునువిచారించిన హైకోర్టు టిక్కెట్లు పెంపు కేవలం 10రోజులకే వర్తింపచేయాలని ఆదేశించింది.

# అసలెంత! కల్తీ ఎంత?

>> గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో, తిరుపతి అర్బన్ జిల్లాలో ఎస్పీలుగా పనిచేసిన, తిరుమల ఆలయంతో అనుబంధం ఉంది. అంతేగాక డిఐజి గోపీనాధజెట్టీ 2018 నవంబర్ నుండి 2022 ఏప్రిల్ వరకు ఆయన టిటిడి ముఖ్య నిఘాభద్రత అధికారి(సివిఎస్ఒ)గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం కలిగివున్నాడు. ఆలయ ఆచారవ్యవహారాలు, పవిత్రత, లడ్డూప్రసాదాల తయారీపై అవగాహన ఉంది. 2015లో తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీగా పనిచేసిన అనుభవం జెట్టీకి ఉంది. ప్రస్తుతం కడపజిల్లా ఎస్పీగా ఉన్న వి.హర్షవర్ధన్ రాజు 2024 మేనెలలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. కొద్దినెలలే తిరుపతిలో ఆయన పనిచేసినా తిరుమల ఆలయంతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఆలయంలో భద్రత, పాలనపై కొంతవరకు పట్టుకలిగి వున్నాడు. ఈ నేపథ్యంలో ముగ్గురు ఐపిఎస్ అధికారులు సిట్ బృందం బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో గత ఐదేళ్ళలో జరిగిన పలు రకాల అంశాలపై, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు, ఆలయాల నిర్మాణం, తాజాగా వివాదాస్పదమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది.

ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను, టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ల కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది ఇప్పుడే సంచలనంగా మారింది. మరీ సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంత వరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది కూడా కొంత ఆసక్తికర అంశంగా మారింది. ఈ పరిణామాల నేపధ్యంలో కోట్లాదిమంది హిందు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై విచారణ చేస్తారా?అనేది కూడా సందిగ్ధంగా మారింది. పవిత్రంగా భావించే దేవుని లడ్డూప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు, చేపనూనె, ఇతరత్రా శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలపై దర్యాప్తు మొదలుపెడితే ఎంతవరకు డొంక కదులుతుందనేది వేచిచూడాల్సిందే.

**ఎఆర్ డైరీపై తిరుపతిలో పోలీసుకేసు**

ఇప్పటికే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేపధ్యంలో కల్తీనెయ్యి సరఫరా చేసిన తమిళనాడులోని ఏఆర్ డైరీపై బుధవారం టిటిడి తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుమలకు ఏఆర్ డైరీ యాజమాన్యం టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి ఈ ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20,25 తేదీలతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసిందన్నారు. ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశామన్నారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ చేయలేదని ఎఆర్ డైరీ సెప్టెంబరు 4వతేదీ టిటిడికి సమాధానం తెలియజేసిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన ఎఆర్‌డైరీపై కేసు నమోదుకు తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశామని జిఎం మురళీకృష్ణ తెలిపారు. సిట్ బృందం ఏర్పాటుసమయంలో టిటిడి స్పందించడం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

# దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు

## ఇది మంచి ప్రభుత్వం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మేలచ్చూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పక్కన కలెక్టర్ వెంకటేశ్వర్

**శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ప్రభుత్వం దీపావళి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని మేలచ్చూరు గిరిజన కాలనీలో 'ఇది మంచి ప్రభుత్వం 'కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వరన్ హాజరయ్యారు. కార్యక్రమాలను మండలాభివృద్ధి అధికారి రఫీఖాన్ ఏర్పాటు చేసారు. పేద ప్రజల ఇంట సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించి బాసట లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ వెంకటేశ్వరన్ అన్నారు. ప్రభుత్వం గురించి, పాలకులు అధికారులు కాదు. జనం చెప్పాలని శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి అన్నారు. మేలచ్చూరులో ఉట్టుపక్కల పది గ్రామాలకు సంబంధించిన ప్రజలతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసారు. వంద రోజుల్లో ప్రజలే 'ఇది మంచి ప్రభుత్వం' అని చెబుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు మంచి నాయకుడు అని విశ్వసించి ఆయనకు తిరుగులేని విధంగా 161 స్థానాలతో రాజ్యాధికారం అప్పగించా రన్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని దళిత, గిరిజనులు నోరులేని దేవుళ్ళని తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి అనే వారని మేలచ్చూరులోని గిరిజనులకు అండగా ఉంటానని సుధీర్‌రెడ్డి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలానికి పంచాయతీల్లో అభివృద్ధి చేయటానికి రూ. 2కోట్లు మంజూరు చేసారన్నారు. గ్రామాల్లో రోడ్లు, శ్మశాన వాటికల ఏర్పాటుకు వినియోగిస్తున్నట్లు వివరించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. వంద రోజుల్లో తాను మూడు హాస్టళ్ళకు తన సొంత నిధులతో ఆధునీకరించామన్నారు. తాము అధికారం చేపట్టిన వంద రోజుల్లో విజయ వాడలో ఊహాతీతంగా వరదలొచ్చాయని ఏడు పదులు దాటిన దేశం నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొల్డెజర్ ఎక్కి వరద సహాయక చర్యల్లో పాల్గొనటం ప్రజల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వమేలచ్చూరు గ్రామానికి చెందిన గిరిజనులు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారని వారి భూ సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరిస్తామని శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అసైన్ భూముల వివాదాలను నెల లోపు పరిష్కరించుటకు కలెక్టర్ భరోసా ఇవ్వటం ఎంతో సంతోషం కల్గించిందన్నారు. ఈ ప్రాంతాల్లో సేవ్ ద క్రాప్ కింద 30 బోర్లు మంజూరు చేయాలని ఎంఎల్ఏ కలెక్టర్‌ను కోరారు. ఓ వైపు గ్రామాల అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని నిరుపేదల ఆకలి తీర్చటానికి తక్కువ ధరలకు అల్పాహారం, ఆహారం అందిస్తున్నట్లు వివరించారు. ఏర్పేడు,

రేణిగుంట ప్రాంతాల్లో అన్నా కాంటిన్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల లక్ష్యం అన్నారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉచిత బస్సు ప్రయాణాన్ని త్వరలోనే అమలు చేస్తారని ఎంఎల్ఏ ప్రకటించారు.

ఈ ప్రాంతంలో ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించిన 2.38 ఎకరాల భూ సమస్యను కలెక్టర్ పరిశీలించాలన్నారు.



# అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు

## - మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో పూర్తి చేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం కడప జిల్లా పరిషత్ ప్రాంగణంలో రూ. 454.50లక్షల జడ్పీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జడ్పీఛైర్‌పర్సన్ జేష్టా శారదా, కడప కమలాపురం ఎమ్మెల్యేలు మాధవిరెడ్డి, కృష్ణచైతన్యరెడ్డిలు హాజరయ్యారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని రంగాల్లో జరిగిన అభివృద్ధిని విశ్వసనీయంగా ప్రజలకు తెలపడం జరుగుతోందన్నారు. డీఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ల మాట నిలుపుకున్న ప్రభుత్వమన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నాణ్యతతో పెరిగిన లడ్డూల అమ్మకాలు

### భక్తుల నుండి అనూహ్య స్పందన



**తిరుమల,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూప్రసాదం నాణ్యత, రుచి పెరగడంతో గత నాలుగురోజులుగా లడ్డూల అమ్మకాలు పెరిగాయి. రోజుగా వరుసగా 3.50లక్షలు లడ్డూలను భక్తులు కొనుగోలుచేశారని టిటిడి గణాంకాలు. తెలుగురాష్ట్రాల్లోనేగాక దేశవ్యాప్తంగా హిందూ భక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు. ఇలా దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడు తమవెంట లడ్డూలను తీసుకెళ్ళి బంధువులకు, స్నేహితులకు పంచి పెట్టి శ్రీవారి నామం, గోవిందనామం ఉచ్చరణ చేస్తారు. అలాంటిది లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగం, రుచిగా ప్రసాదాలు తయారుచేయడంతో గత నాలుగురోజుల్లో 14లక్షల లడ్డూలు అమ్ముడుపోయాయని టిటిడి వెల్లడించింది. వరుసగా 19వతేదీ 3.59లక్షల లడ్డూలు, 20న 3.17లక్షల లడ్డూలు, 21న 3.67లక్షల లడ్డూలు, 22న 3.60లక్షల లడ్డూలు. 23న 3.50లక్షలు లడ్డూలు, 24న 3.10లక్షలు, 25న 3.20లక్షల లడ్డూలు ఇలా రోజుకు సరాసరి 3.50లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి. మరీ రానున్న రోజుల్లో భక్తుల సంఖ్య పెరిగితే ఇంకా అదనంగా లడ్డూలు అవసరమవుతాయి. ఆ దిశగా టిటిడి అధికారులు ఆలోచన చేస్తారా?అనేది భక్తుల్లో వినిపిస్తున్న వాదనలు.

# వంద రోజుల పాలన కంటే, 'వరద' రోజుల పాలన భేష్

## ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు



వరద ముంపు ప్రాంతాల్లో పర్యటన చేస్తున్న ముఖ్యమంత్రి (ఫైల్‌ఫొటో)

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సాగిన పరిపాలనపై రాష్ట్రంలో జరుగుతున్న చర్చలో వరద రోజుల్లో ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరుతో ప్రజాభిమానాన్ని పొందారని తెలుసు_ంది. రాష్ట్ర ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఒక ప్రజా ముఖ్యమంత్రి పనితీరుతో ప్రజాభిమానాన్ని పొందారని తెలుస్తుంది. ముఖ్యమంత్రి హోదాలో వరద నీటిలో వర్షాలు పడుతున్నా స్వయంగా బాధితులకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. అదే సందర్భంగా అధికారులు తప్పనిసరిగా సహకరించాలి కాబట్టి పరిస్థితి విషమం కాకముందే చర్యలు చేపట్టారు. మరి ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకొంటూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎమ్మెల్యే, నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు చేయూత ఇవ్వడం జరిగింది. దాదాపు పది రోజులపాటు రాత్రి, పగలు తేడా లేకుండా బాధితులు రక్షణ చర్యలు, వారి బాగోగులు చూసుకొంటూ సొంత మనుషులను చూసిన విధంగా ముఖ్యమంత్రి కష్టాలు రాష్ట్ర ప్రజలు చూశారు. బాధితులకు జరిగిన ఆర్థిక, వ్యాపార నష్టాలను తొలగించాలన్న కృషిని రాష్ట్ర ప్రజలు కొనియాడుతున్నారు. గతంలో వరద బాధితులకు తూ తూ మంత్రంగా బియ్యం, పప్పులు ఇచ్చి చేతుల దులుపుకోవడం తెలసిందే. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా ఈసారి అన్ని విభాగాల ద్వారా ఆదుకునే తీరు, ప్యాకేజి ప్రకటించిన విధి విధానాలను ప్రజలు స్వాగతించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుదూద్ తుఫాన్ ఎదుర్కొన్న అనుభవం ఆకారణంగా దెబ్బతిన్న నగరాన్ని పునరి ్మంచిన తీరు ప్రజలు చూశారు. అందుకే 100రోజుల పాలన కంటే వరద బీభత్సం ఉన్న రోజుల్లో ముఖ్యమంత్రి పాలన భేష్ అంటూ ఆనందాన్ని పంచుకుంటున్నారు.

ఇలా రాష్ట్రాభివృద్ధికి, ప్రజా కష్టాలపై అనునిత్యం తపించే ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టడం, ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి వివిధ రాష్ట్రాల, దేశాల ప్రజాప్రతినిధులు సైతం కితాబిచ్చారు. ఇది ఏపి ప్రజలు చేసుకొన్న పుణ్యఫలితంగా భావించి సన్మానాలు చేసేందుకు

# విభజనం చట్టం కింద పదేళ్లలో రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.35,491 కోట్లు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్పెషల్ కేటగిరి పాకేజీకి రూ. 15,82కోట్లు, విభజన చట్టం కింద గత పదేళ్ళలో రూ. 35,491 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. విజయవాడకు చెంది ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ అడిగిన సమాచారానికి కేంద్ర ఆర్థికశాఖలోఇ ఎక్స్పెండిచర్ విభాగం ఆ వివరాలు వెల్లడింది, 201‘-19లో ఈఏపీ ప్రాజెక్టుల కింద 2015-20 మధ్య రుణానికి సంబంధించి వడ్డీ కింద రూ. 15,18 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొంది, ఏపీఆర్ఏ చట్టంలోని రిసోర్స్ గ్యాప్ కింద రూ. 16,078 కోట్లు, 7 వెనుకబడిన జిల్లాలకు 2014 నుంచి 2020 వరకు రూ. 15,147 కోట్లు ఇచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# తిరుమల విద్యాసంస్థల విరాళం రూ. కోటి 52లక్షలు

## - తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరుతిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు ఒక కోటి రెండు లక్షల 600 రూపాయల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయవాడలో అందజేసినట్లు తెలిపారు. తిరుమల విద్యా సంస్థల ఉద్యోగుల వేతనం నుండి మొత్తం రూ. 25 లక్షల 49,628 రూపాయలు, తిరుమల విద్యా సంస్థల విద్యార్థులు విరాళంగా ఇచ్చిన మొత్తం 76 లక్షల 50వేల 972, గతంలో తిరుమల యాజమాన్యం 50 లక్షల రూపాయలను అందజేయగా దీనితో తిరుమల విద్యా సంస్థల నుండి సీఎం రిలీఫ్ ఫండ్‌కు మొత్తం ఒక కోటి యాభై రెండు లక్షల 600 రూపాయలు అందించడం జరిగిందన్నారు.

దీనికి సహకరించిన విద్యార్థులకు, సిబ్బందికి, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్లు కె. సత్యనారాయణ, ఎస్. సాయిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సుప్రీంకోర్టు న్యాయవాదుల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వరద బాధితులకు విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఇప్పటికే అనేక మంది రాజకీయ సినీ ప్రముఖులు పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రముఖులు తమ వంతు సహాయాన్ని అందజేశారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాల చెక్కులను అందజేశారు కూడా తాజాగా ఏపీ వరద బాధితులకు సుప్రీంకోర్టు తెలుగు న్యాయ వాదులు విరాళం అందజేశారు. దాదాపు రూ. 15 లక్షలు విరాళంగా ఇచ్చారు. బుధవారం నాడు డిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌ను కలిసి తెలుగు న్యాయవాదులు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది వై .రాజగోపాల్ రావు మాట్లాడుతూ విజయవాడ వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం అందించామని తెలిపారు. డిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్‌ను కలిసి చెక్కులను అందజేశామన్నారు. ప్రభుత్వం వరదల్లో చక్కగా పనిచేసి ప్రజలకు ఆదుకుందని కొనియాడారు. దాదాపు 15 లక్షలరూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధికివిరాళం అందించినట్లు తెలిపారు. విరాళం అందించిన వారిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చల్లా కోదండరాం రూ. 5లక్షలు, వై రాజగోపాలరావు రూ. 2 లక్షల, దామా శేషాద్రి నాయుడు లక్ష, ఆర్ ఆనంద్ పద్మనాభన్ రూ. 75వేలు, అల్లంకి రమేష్ రూ50 వేలు , ఉదయకుమార్ సాగర్ శెట్టి రూ. 50 వేలు విరాళంగా అందజేశారు.

# అమెరికా పర్యటనలో మంత్రి కె.శ్రీనివాస్

## న్యూయార్క్‌లో పలుదేశాల వాణిజ్య ప్రతినిధులతో చర్చలు

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** ఏపి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిరూ ్మలన, ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అమెరికాలోని న్యూయార్క్‌లో పలు దేశాలకు చెందిన వాణిజ ్య, ఎన్జీవో సంస్థలకు (యుకె, ఆస్ట్రేలియా, అమెజాన్ ఫారెస్టు మొదలైనవి) చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. జనరల్ అట్లాంటిక్ ఫౌండేషన్ ప్రతినిధి కారా బారె ్నట్, ములగో ఫౌండేషన్స్ సిఈఓ కెవిన్‌స్టర్, బియాండ్ నెట్ జీరో ఛైర్మన్ లార్డ్ జాన్ బ్రౌన్ తదితరులతో చర్చలు జరిపారు. వివిధ వాణిజ్య, పెట్టుబడి అవకాశాల గురించి వారి మధ్య చర్చ సాగింది. రైతుల సంక్షేమం మరియు వాతావరణ మార్పుల నియంత్రణ కార్యకలాపాల కోసం ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి వారు ప్రధానంగా చర్చించారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నిరకాల సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సాగుతుందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన

# సూపర్‌సిక్స్ అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

## - వందరోజుల్లో ఏం సాధించారని కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన




**తిరుపతి,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం పథకాల అమలులో ఘోరంగా వైఫల్యంచెందిందని తిరుపతి జిల్లా కాంగ్రెస్‌నేతలు విమర్శించారు. సూపర్‌సిక్స్ పథకాలు ఎత్తిపోయాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చలేదని ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం ఏర్పాటై పాలనచేసి వందరోజులపైగా కావస్తున్నా ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ఘనకార్యం సాధిస్తున్నారని దుయ్యబట్టారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేయకుంటే ప్రజలే తిరగబడుతారని కాంగ్రెస్ నేతలు అన్నారు. పిసిసి రాష్ట్రకమిటీ పిలుపుమేరకు బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అధ్యక్షతన పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదె సుధాకర్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటనరసింహులు, ఎస్సీ విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు సింధుజ, మాజీ ప్రధాన కార్యదర్శి భారతి, తిరుపతి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు చేతుల్లో ప్లేట్లను పట్టుకుని వాయిస్తూ ెంండ ్ంగ ్ంటలపాటు వినూత్నరీతిలో థాలీబజావో నినాదంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపి నేతలు జనం ఓట్లకోసం సూపర్‌సిక్స్ పథకాలు హామీ ఇచ్చి గద్దెనెక్కారని, ఇప్పుడు ఏకంగా వాటిని మరచిపోతు న్నారన్నారు. అధికార ప్రభుత్వంలోని నేతలకు అవి గుర్తుచేయడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి కలెక్టర్ కార్యాలయాల వద్ద వినూత్నరీతిలో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. వందరోజుల్లో సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేస్తామని చెప్పిన నేతలు ఇప్పటికీ 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 1,500రూపాయలు , నిరుద్యోగులకు ప్రతినెలా 3వేల రూపాయలు, రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు ,మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం, చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌కు 15వేల రూపాయలు ఇలా అన్నీ ఉత్తుత్తి హామీలుగానే మార్చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఎన్‌డిఎ కూటమి నేతలు నామినేటెడ్ పోస్టుల కోసం ఆసక్తిచూపుతున్నారేగానీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై గుర్తులేకపోతోందని కాంగ్రెస్‌నేతలు తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అధ్యక్షతన పిసిసి ప్రధాన కార్యదర్శి ఈదె సుధాకర్‌రెడ్డి ఎద్దేవాచేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలుచేయకపోతే ప్రజల తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు.

# రథం దగ్ధం కేసులో ఒకరి అరెస్టు

## చందాల వివాదంతో రథాన్ని దగ్ధం చేసినట్లు వెల్లడి , - డాగ్‌స్క్వాడ్ , ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీంలతో పాటు రంగంలోకి నాలుగు ప్రత్యేక బృందాలు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కణేకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలోని రథానికి నిప్పంటించిన ఘటనను పోలీసులు ఛేధించారు. అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొడిమల్ల ఈశ్వర్‌రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లాఎస్పీ పి. జగదీష్ జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ ఘటనపై విలేఖర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి జగదీష్ మాట్లాడుతూ సోమవారం రాత్రి సమయంలలో కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామంలో శ్రీరాముల స్వామి రథమును రథ మండపములో భద్రపరిచి ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రథ మండపమునకు వేసిఉన్న తాళాలను పగులకొట్టారు. రథ మండపములోకి ప్రవేశించి భద్రపచిఉన్న రథముపై పెట్రోల్, కిరోసిన్ పోసి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. రథానికి పరిసరాలలో నివసించే గ్రామస్తులు గమనించి మిగతా గ్రామస్తుల సహాయంతో మంటలు అర్పడం జరిగింది. ఈ ప్రమాదంలో రథము ముందు బాగము కాలిపోయినది. దీనిపై కణేకల్లు పోలీసు స్టేషన్ నందు బుధవారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో డాగ్‌స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ క్లూస్ టీంల యొక్క సేవలు కూడా వినియోగించుకున్నామన్నారు. హనకనహాళ్ గ్రామంలో శ్రీరాములు వారి రథాన్ని 2022వ సంవత్సరం నందు హనకనహాళ్ గ్రామస్తుడు ఎర్రిస్వామిరెడ్డి అన్నదమ్ములు సుమారుగా రూ. 20లక్షల రూఎపాయలు వెచ్చించి రథాన్ని తయారు చేయడమైనది. ఈ రథము తయారు చేయు సమయంలో ఎర్రిస్వామిరెడ్డి కుటుంబ సభ్యులే రథాన్ని స్వయంగా తయారు చేయించారు. తద్వారా గ్రామస్తుల మధ్యన విభేదాలు ఏర్పడ్డాయి. ఆ కారణంగా మంగళవారం రాత్రి రథమును కాల్చివేశారన్నారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం కళ్యాణదుర్గం డీఎస్పీ రవికుమార్ పర్యవేక్షణలో రాయదుర్గం రూరల్ సీఐ కే. వెంకటరమణ, కణేకల్లు ఎస్సై నాగమధు, డి. హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి వారిసిబ్బంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బొడిమల్ల ఈశ్వర్‌రెడ్డి, హనకనహాళ్ గ్రామం వ్యక్తిని అరెస్టు చేసామని రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరుపరుస్తామని తెలిపారు. తదుపరి ముద్దాయి బోడిమల్లఈశ్వర్‌రెడ్డిని పోలీస్ కస్టడి కి తీసుకొని ఈనేరములో ఇంకా ఎవరి పాత్ర అయినా భాగస్వామ్యం ఉన్నదా అని గుర్తించడం జరుగుతుందున్నారు.

# తిరుమల ప్రతిష్ట మంట గలిసేలా రాజకీయాల్లోకి లాగారు :మాజీ మంత్రి కొడాలి నాని

## - చంద్రబాబు దేవుని పేరుతో అనుచిత రాజకీయాలుచేస్తున్నారు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ప్రతిష్ట మంట గలిసేలా ఆలయాన్ని రాజకీయాల్లోకి ముఖ్యమంత్రి చంద్రబాబు లాగారని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు. చంద్రబాబును దేవుడు క్షమించడన్నారు. చంద్రబాబు హయాంలో కూడ నాణ్యత లేని నెయ్యి ట్యాంకర్లు వెనక్కి వెళ్ళాయని, మా హయాంలో కూడ నాణ్యత లేని నెయ్యి ట్యాంకర్లు వెనక్కు వెళ్ళాయని తెలిపారు. సిఎంగా చంద్రబాబు ఉన్న సమయంలో తాజాగా నెయ్యి ట్యాంకర్లు వెనక్కి వెళ్ళాయని ఈ నెయ్యిని కూడ వాడలేదన్నారు. గతంలో కొన్ని వందలసార్లు ఇలానే నెయ్యిని వెనక్కి పంపడం జరిగిందన్నారు. వైసిపి హయాంలో నెయ్యి క్వాలిటీ లేదని 18 సార్లు ట్యాంకర్లు వెనక్కి పంపడం జరిగిందన్నారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఇదంతా చేస్తున్నారన్నారు. జగన్‌ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు తిరుమలను రాజకీయాల్లోకి తీసుకువచ్చారన్నారు. చంద్రబాబుకు బుద్ధి రావాలని, ప్రసాదంలో ఏ తప్పు జరుగలేదని భక్తులకు తెలియాలన్నారు. ఇప్పటి వరకు అలాంటివి జరగలేదన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసేందుకు దిగరాజారారని విమర్శలు గుప్పించారు. రాజకీయాల కోసం స్వామిని చంద్రబాబు రోడ్డుకు ఈడ్చారనివ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఎన్నిసార్లు గుండు చేయించుకున్నారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. వేంకటేశ్వర స్వామిని మతాలతో చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్‌ను ఎదుర్కోవాలంటే చంద్రబాబు డైరెక్ట్‌గా రావాలన్నారు. చంద్రబాబు, లోకేష్ సిట్ అంటే సిట్ అనే పోలీస్ ఆఫీసర్‌తో సిట ఏర్పాటు చేశారని ఎద్దేవా చేవారు. మతాలను, కులాలను విచ్ఛిన్నం చేసే పెద్ద కుట్రగా తాము భావిస్తున్నామని, దీనిపై ఎలాంటి ఎంక్వైరీకైనా సిద్ధంగా ఉన్నామన్నారు.

# శివయ్య సన్నిధిలో శాంతి హోమాలు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో 'శాంతి హోమాలు, అభిషేకాలు' నిర్వహించారు. ఆలయార్చకులు, అధికారులు అందించిన సమాచారం మేరకు శివయ్య జన్మదిన నక్షత్రం ఆరుద్ర సందర్భంగా శాంతి అభిషేకాలు జరిపారు. ఆలయంలోని 16కాళ్ళ మండపం వద్ద శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు హోమాలు ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పూజలు నిర్వహించారు. ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సంకల్పంతో శాంతి పూజలు జరిపారు. ఇక్కడ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా కలశ స్థాపన గావించారు. ఉదయం నుంచి 16కాళ్ళ మండపంలో పండగ వాతావరణం ఏర్పాటు చేసారు. అచ్యుత రాయ మండపాన్ని పూలతో ముస్తాబు చేసారు. అరటి చెట్లతో మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. హోమగుండం రూపొందించారు.

కలశ స్థాపన గావించారు. వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా పౌరోహితులు, అభిషేక గురుకుల్స్ కార్యక్రమాలను నిర్వహించారు. అయితే శాంతి హోమాన్ని ఎందుకు నిర్వహించారన్నది చర్చనీయాంశంగా మారింది. పది రోజుల క్రితమే ఆలయంలో పవిత్రోత్సవాలను నిర్వహించి ఏడాదిలో జరిగిన తప్పిదాలకు నివృత్తిని కోరారు.

వార్త

లోభగుణం, మోహత్వం కారణంగా అవగాహనా శక్తి మరుగునపడుతుంది. తెలివితేటలు తప్పుదారి పడతాయి. జ్ఞాపకశక్తి గందరగోళంగా తయారవుతుంది.

-డిఒ సెన్నెల్

# ప్రజారోగ్యానికి 'కల్తీ'!

దేశంలోకల్తీ అంతకంతకు పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులోకల్తీ, ఉప్పులో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ చివరకుప్రాణాపాయం నుండికాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. ఇదిఅది అని కాదు. ఎక్కడ చూసినా కల్తీమయం అయిపోతున్నది. స్వచ్ఛమైన సరుకులు దొరకడం గగనమైపోతున్నది. తాజాగా సాక్షాత్తు కోట్లాది మందికి ఇలవేల్పు దేవుడు తిరుపతి వెంకన్న కూడా ఈ కల్తీ రాక్షసి నుంచి తప్పించుకోలేకపోయారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిన విషయం బయటకు రావడంతో దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కలవరపరిచింది. దానిపై సమగ్ర దర్యాప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించి తీరుతామని పాలకులు ప్రకటించారు. మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. ఈ యేడాది ఫిబ్రవరిలో బ్రాండెడ్ కంపెనీ పేరుతో నాసిరకం సరుకులతో అందమైన ప్యాకేట్లుగా తయారు చేసి మార్కెట్‌కు విడుదల చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఈముఠా పేరుమోసిన బ్రాండెడ్ కంపెనీల పేరుతో నాసిరకం సరుకులతో తయారు చేస్తున్న టీపొడి, కొబ్బరినూనె లాంటి వాటిని పోలీసులు సీజ్ చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయలకుపైగా విలువైన ఈ నాసిరకం సరుకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అదే కాదు, గతంలో ఎన్నోసార్లు అలా పట్టుబడ్డాయి. కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండలేదు. అందుకే పెరుగుతున్న అవినీతికి, రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. ఫలితంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వాస్తవంగా ఆహార కల్తీ నిరోధక చట్టం 1994 ప్రకారం కఠిన శిక్షలను నిర్దేశించినా అవి అమలుకు నోచుకోవడం లేదనేచెప్పొచ్చు. ప్రజలకు పరిశుభ్రమైన స్వచ్ఛమైన ఆహారం అందేలా చూడడం పాలకుల బాధ్యత. నిత్యావసర ధరలు అదుపు లేకుండా పెరుగుతుండడంతో కొందరు దుకాణదారుల మధ్య పోటీపెరిగి కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులువిక్రయిస్తున్నారు. మరోవైపు సిద్ధంచేసిన ఆహారంవైపు ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు. ఈ ఆహార పదార్థాల తయారీలో ముఖ్యంగా తినుబండారాలలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనికాల రంగులను ఉపయోగిస్తున్నారు. మొత్తం మీద కల్తీ కారణంగా భారత్‌లో పదికోట్ల మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. 2030నాటికి ఆ సంఖ్యపదిహేను కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదిమందిలో ఒకరు కలుషిత ఆహారంవల్ల అనారోగ్యానికి గురవుతున్నట్లు డబ్ల్యుహెచ్‌ఓ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాదు కల్తీకారణంగానే దాదాపునాలుగు లక్షల ఇరవై వేలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అందులో ఎక్కువగా ఐదేళ్లలోపు చిన్నారులే ఉండడం ఆందోళనకరం. కల్తీతో ప్రధానంగా అతిసారం, కేన్సర్లు దాదాపు రెండువందల రకాలసమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సమస్య ఇంత తీవ్రరూపం దాల్చి విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధపెట్టి చర్యలు తీసుకోవడంలేదు. అప్పుడప్పుడు పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాల్లో దాడులు జరుగుతున్నాయి. ఇది రానురాను పెరగడం ఆందోళన కలిగించే అంశం. పశువుల్లో కృత్రిమంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరమైన ఆక్సోడోసిన్ ఇంజెక్షన్‌లు విచ్చలవిడిగా వాడుతున్నవైనం అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. గతంలో ఒకటి, రెండుసార్లు పెద్దఎత్తున బయటపడినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీమళ్లీ పునరావృతం అవుతుంది. ఈ ఇంజెక్షన్ చేయడంవల్ల గేదెలు, సహజంగా ఇచ్చేపాలకంటే రెట్టింపుస్థాయిలో పాలు ఇస్తాయని అంటున్నారు. ఈ ఇంజెక్షన్‌లిచ్చిన గేదెల పాలుతాగితే హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుందని, చిన్నతనంలోనే మోకాళ్ల సమస్యలు తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెపుతున్నారు. ఇక నూనెల్లో కల్తీగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదేమో. పశుకళేబరాల నుంచి తీసిననూనె నిరాటంకంగా సరఫరా అవుతున్న విషయం అనేకసార్లు బయటపడింది. రంగారెడ్డిజిల్లా శంషాబాద్ మండలపరిధిలో ఏకంగా కర్మాగారాన్నే నిర్మించి పశుకళేబరాల నుంచి నూనెతీసి సరఫరాచేస్తున్న ముఠాను గ్రామస్తులే పోలీసులకు పట్టించారు. నిరుపేదల దగ్గర నుంచి కోటీశ్వరుల వరకు నిత్యంవాడే కాఫీ, టీపొడుల్లో కూడా భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో జీడిమామిడి కాయ పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టిన పొడిని కలుపుతున్నారు. కొన్నిప్రాంతాల్లో ఇనుపరజను కూడా కలుపుతున్నట్లు సమాచారం. అందువల్ల తూకం బాగా పెరిగే అవకాశముంది. ఇలాంటి టీపొడులు వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణంతోప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదముందని డాక్టర్లు చెబుతున్నారు. నిత్యావసర వస్తువుల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. నకిలీ నాసిరకంమందులు కూడా విస్తరించిపోతున్నాయి. వీటి నియంత్రణ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇప్పుడు తాజాగా కల్తీ సాక్షాత్తు తిరుపతి వెంకటేశ్వరస్వామినే చుట్టుముట్టింది. ఇప్పటికైనా పాలకులు ఈకల్తీని నిరోధించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఈభారమంతా పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ఈకల్తీని నిరోధించేందుకు నడుం కట్టాలి. సమష్టిగా కల్తీపై పోరాటం చేస్తేతప్ప అరికట్టడం సాధ్యం కాదు.

ప్రయత్నించండి, ఆపేక్షించండి, అన్వేషించండి, కానీ లొంగిపోకండి.



మహాత్మాగాంధీ

అపజయం అంచుల వరకు పోకుండా లభించే విజయంతో పులకింత ఉండదు.



విలియం పెటర్

# ప్రజావాక్కు



## మద్యం పాలసీలో మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న మద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసిన సందర్భంగా రాష్ట్రప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారు చేసి నియమ నిబంధనలు వందశాతం అమలు జరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. విద్యాలయాలు, దేవాలయాలు, ఆస్పత్రులకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండేలా చూడాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈవిషయంలో కచ్చితంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగేలా చూడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## యదార్థవాది లోక విరోధి

ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వారు పాలన సక్రమంగా చేయడం లేదు. అసలు ఎన్నికలనేవే సక్రమంగా జరగడంలేదు. అన్నీఅవకతవకలు, మోసాలు, నిత్యావసర ధరలు, నిరుద్యోగం, అత్యాచారాలు, ఆరాచకాలు, ప్రభుత్వ ఆస్తులఅమ్మకాలు, ప్రతిపక్ష నాయకులకు వేధింపులు, నిర్బంధాలు, ఘరానా మోసగాళ్ల దోపిడీలు, రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వీటితోపాటు దేశానికి అప్పులా పెరిగిపోతున్నాయి. వీటికి తోడువర్షాలు, వరదలు, ఆస్తినష్టం, ప్రాణనష్టం ఇవన్నీ మనకళ్ల ముందు కనబడుతున్న సమస్యలు. పరిస్థితులు ఇలాఉంటే పాలకులు మాత్రం దేశంలో సమస్యలే లేవని, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తమకోనీతి, పరులకోనీతి

ఆ రాష్ట్రం, ఈరాష్ట్రం అనికాదు. అన్నిరాష్ట్రాలలోను మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలలోఅయితేమరింత ఎక్కువ. అయినా బిజెపి నాయకులు నోరు విప్పి మాట్లాడరు. అదే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలయితే పెద్ద గొడవచేస్తారు. రాష్ట్రపతి పాలన విధింపునకు ముఖ్యమంత్రి రాజీనామా కు డిమాండ్ చేస్తారు.

-మిథునం, హైదరాబాద్

## బాధ్యతను విస్మరిస్తున్నారు

రెండు జాతుల మధ్య జరుగుతున్న అల్లర్లలో మణిపూర్ అగ్నిగుండంగా మారి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా ఆ జ్వాలలు ఆరటం లేదు. ఉవ్వెత్తున ఎగిసిపడుతూనేఉన్నాయి. ఆ జ్వాలలను చల్లార్చేబాధ్యత దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీకి ఉంటుంది. కాని ఆయన ఇంతవరకు ఒక్కసారి అయినా మణిపూర్‌లో పర్యటించలేదు. బాధితులను కలుసుకోలేదు. వారిని ఓదార్చలేదు. ఆ రాష్ట్రంలో అసలు ఏ గొడవలు జరగనట్టు అంతా బాగానే ఉన్నట్టుగా ఉన్నారు. దీన్నిబట్టి మోడీ తనబాధ్యతను విస్మరించినట్టు అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచేసిన సమయంలోనూ ఆయన తీరుఇలానే ఉంది. బాధిత రాష్ట్రాలకు ప్రధానమంత్రి హోదాలో ఆయన రావాల్సి ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## స్పామ్‌కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలి

ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవల కాలంలో స్పామ్ కాల్స్ తెగ విసిగిస్తున్నాయి. అలాగే స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతోపాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి. రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీ నెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడీ' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్ కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## డిఎస్సీ ఫలితాలు విడుదల చేయాలి

పదకొండువేల అరవైరెండు టీచర్ పోస్టులకు జులై 18 నుండి ఆగస్టు ఐదు వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించిన విద్యాశాఖ పరీక్షలు ముగిసి మూడు నెలలు కావస్తున్నా, ఫైనల్ కీ ఇచ్చి 20రోజులు గడస్తున్నా ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదు. డి.ఎస్సీ ఫలితాలపై నాన్చివేత ధోరణి వల్ల లక్షల మంది అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. వెంటనే పరీక్ష ఫలితాలు విడుదల చేసి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నియామక ప్రక్రియ పూర్తి చేసి సియం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్


ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్

*భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది.*

డా. చిట్యాల రవీందర్

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 26న జరుపుకుంటారు. ఈరోజు మానవ ఆరోగ్యం, పర్యావరణం మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. 2024 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం థీమ్ 'ఆరోగ్యకరమైన భవిష్యత్ కోసం ఆరోగ్యకరమైన పర్యావరణాలు'. పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలనే కృషితోనే భారతదేశం శక్తిస్వావలంబనవైపు దూసుకెళ్తుతోంది. వాతావరణ సంబంధిత సమస్యల్ని అధిగమించి పునర్వినియోగశక్తులపై ఆధారపడే మిషన్లకు పెద్దపీట వేస్తోంది. ఈ కోవలో కీలకమైనది నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్. ఇది శక్తిరంగంలో విప్లవాత్మక మార్పులకు నాందిపలికే ఒక గొప్ప ప్రయాణం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వాడకం ద్వారా భారత్ పర్యావరణ పరిరక్షణకు పాటుపడటంతోపాటు, ప్రపంచంలోనే శక్తి దిగ్గజంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రపంచంలోని అత్యంత శుద్ధి కలిగిన ఇంధన వనరుగా నిలిచే హైడ్రోజన్ గురించి ఆలోచించినప్పుడు ఈ గ్యాస్‌ను ఉత్పత్తి చేయడానికి వివిధ పద్ధతులు ఉన్నాయి. అందులో వాతావరణానికి హానికరమైన గ్యాస్ ఉద్గారాలు ఉన్న ఫాసిల్ ఇంధనాలను వాడకుండా, పునర్వినియోగశక్తి వనరులైన సౌరశక్తి, గాలి శక్తి వంటి వనరుల ద్వారా ఉత్పత్తి చేయబడే గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడానికి ప్రధానంగా ఎలక్ట్రోలిసిస్ అనే ప్రక్రియను ఉపయోగిస్తారు. ఇందులో నీటిని విభజించి, ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువులను విడగొడతారు. ఈ ఎలక్ట్రోలిసిస్ ప్రక్రియకి అవసరమైన విద్యుత్ పునర్వినియోగ శక్తుల ద్వారా పొందినట్లయితే అప్పుడు అది గ్రీన్ హైడ్రోజన్ అవుతుంది. ఈ విధానంలో కార్బన్ ఉద్గారాలు లేకుండా శక్తి ఉత్పత్తి సాధ్యమవుతుంది. భారతదేశం 2070 నాటికి 'కార్బన్-న్యూట్రల్' లక్ష్యాన్ని సాధించాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రధానమైనది గ్రీన్ హైడ్రోజన్. భారత ప్రధాని నరేంద్రమోడీ 2021లో గ్లాస్గోలో జరిగిన సిఒపి26 శిఖరాగ్ర సదస్సులో చేసిన ప్రకటనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా కొత్తగా పునర్వినియోగ శక్తి వనరులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. భారత ప్రభుత్వం ఈ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని, పరిశ్రమలను, ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ మిషన్‌ను రూపొందించింది. ఈ పథకం కింద పునర్వినియోగశక్తి వనరుల వినియోగంతో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తిచేసి, వివిధ పరిశ్రమలలో వాడుకునేందుకు పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా స్టీల్, రసాయన పరిశ్రమలు, రవాణా రంగం వంటి విభాగాల్లో గ్రీన్ హైడ్రోజన్ వినియోగం వాతావరణాన్ని కాపాడే మార్గం అవుతుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వల్ల భారతదేశానికి వివిధ రకాల ప్రయోజనాలుంటాయి. వాటిలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, శక్తి స్వావలంబన, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ముఖ్యమైనవి. పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్ కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా ఇంధన ఉత్పత్తిలో భారీగా కార్బన్ ఉద్గారాలు వాతావరణానికి హాని చేస్తాయి. కానీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రక్రియలో వాతావరణాన్ని కలుషితం చేసేవాటిని దారుణంగా తగ్గించుకోవచ్చు. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతుల ద్వారా కొత్తగా ఆర్థిక అవకాశాలను సృష్టించుకోవచ్చు. ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా గ్రీన్ హైడ్రోజన్ వనరులను ఆకర్షించుకునే ప్రయత్నంలో ఉండగా, భారత్ ఈ రంగంలో ముందంజలో ఉండాలని ఆశిస్తోంది. తద్వారా భారత్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా కూడా ఎదగడానికి ఆస్కారం ఉంది. భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్‌రంగంలో పెట్టుబడులు పెరిగిన కొద్దీ, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయి. కొత్తగా శక్తి రంగంలో ఉద్యోగాలను సృష్టించడం వల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పునర్వినియోగశక్తి రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణలు ఇవ్వడం, పరిశ్రమలను స్థాపించడం వంటి చర్యల ద్వారా యువతకు అవకాశం కల్పించవచ్చు. గ్రీన్ హైడ్రోజన్ పథకం సమర్థవంతంగా అమలు కావడానికి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ముఖ్యంగా శక్తి నిల్వ సాంకేతికత, మౌలిక వసతులు, పెట్టుబడులు, సరైన విధానాల రూపకల్పన వంటి అంశాలు ప్రధాన అవాంతరాలు. హైడ్రోజన్‌ను నిల్వ చేయడం పెద్దసవాల్. ఇది అధికంగా పేలుడు ప్రమాదాన్ని కలిగించే వాయువుగా ఉండటంతోపాటు, దాని ఉత్పత్తి, నిల్వ, రవాణా ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. దీనిని సరైన విధానంలో ఉత్పత్తిచేసి వినియోగించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అవసరం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కావాల్సిన మౌలికవసతుల కొరతఉంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి, నీటి అందుబాటు వంటి అంశాలు కూడా పునర్వినియోగ శక్తివనరులపై ఆధారపడి ఉంటాయి. ఈ వనరులను సక్రమంగా ఉపయోగించడానికి కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు అవసరం. గ్రీన్ హైడ్రోజన్ పథకంలో పెట్టుబడులు పెట్టడానికి కార్పొరేట్ రంగం, ప్రభుత్వాల నుంచి మరింత ఆర్థిక సహాయం అవసరం. దీని వలన పెట్టుబడులు వచ్చినప్పటికీ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, మార్కెట్‌లో పోటీగా నిలబడటం కోసం మరింత ప్రణాళిక అవసరం. భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది. ●



# ఉద్యోగ కల్పనతోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ

డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

అంతర్జాతీయ నివేదికలపై అంతర్జాతీయ కార్మిక సంస్థ, అనేక దేశీయ సర్వేలు మనదేశంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, నిరుద్యోగం పెరిగిపోతున్నదని గణాంక వివరాలతోసహా తెలియచేస్తుంటే పాలకులు మాత్రం భారతదేశంలో అన్ని రంగాలలో అభివృద్ధి శరవేగంగా పరుగులుపెడుతున్నదని ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అవుతున్నదని, ఉపాధి అవకాశాలు పెరిగాయని, పేదరికం తగ్గిందని చేసే ప్రచారం ఆశ్చర్యం వేస్తుంది. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగం. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తుసేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగకల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. తద్వారా ప్రజల ఆదాయాలు దేశ ఆదాయం పెరిగి ఆర్థికవ్యవస్థ స్థాయి ఐదవదా, నాలుగోవదా అనేది నిర్ణయించబడుతుంది. అంతేగాని దేశంలో పేదరికం నిరుద్యోగిత విపరీతంగా ఉండి ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదైనా ఏమి ప్రయోజనం. నిరుద్యోగంతో ఉపాధి అవకాశాలు (మేనేజ్రియల్ పోస్టులే కాకుండా స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఔత్సాహిక పెట్టుబడిదారులు ఉత్పత్తి కార్యక్రమాలు మొదలైనవి) లేనందున మొత్తం మార్కెట్ పతనం అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో వస్తూ సేవల సప్లయ్ డిమాండ్ సమానంగా ఉంటే ఆర్థిక మాంద్యం లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు, ఆదాయాలు తమంతటతామే పురోగతిలో ఉంటాయి. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు పరుగులుతీస్తాయి. దేశంలో మూడోవంతు ప్రజలునిరుద్యోగంతో మార్కెట్లోకి పోలేకకొనుగోలు శక్తిలేకుండాఉంటే ఆర్థికమాంద్యం ఏర్పడి మూలధన పెరుగుదల జరగదు. నేడు మనదేశంలో నిరుద్యోగం విశ్వరూపం దాల్చడంతో విదేశీ పెట్టుబడులు 46 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా మన పెట్టుబడులు 50 శాతానికి పడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా కూడా వస్తు సేవల డిమాండ్ పడిపోయి ఉద్యోగంతో ఆర్థిక మాంద్యం ప్రభలమవుతున్నది. ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్టు అంతర్జాతీయ కార్మిక సంస్థ కలిసి సంయుక్తంగా రూపొందించిన వివరాల ప్రకారం భారతదేశ శ్రామిక జనాభా 2011లో 61 శాతంగా ఉంటే 2024లో 64శాతంగా ఉంది. యువత ఉపాధి37శాతం తగ్గిపోయింది. భారతదేశం ఉపాధి నివేదిక 2024 ప్రకారం నిరుద్యోగ శ్రామిక శక్తిలో దాదాపు 83శాతం యువత ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదు. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యపెరుగుతున్నది. దేశంలో 2014లో బిజెపి పాలన ప్రారంభంలో 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగాలుండగా 2022నాటికి 14.6 లక్షలకు తగ్గింది. ఈవిధంగా కేంద్ర ప్రభుత్వ పాలనతో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది. స్వదేశీ పారిశ్రామిక విధానాలంటూ లేవు. బడా పెట్టుబడిదారుల కనుసన్నలో పారిశ్రామిక రంగం పర్యవేక్షణ జరుగుతున్నందున నిరుద్యోగం దేశంలో పెరగడానికి కారణంగా చెప్పవచ్చు. మన దేశాభివృద్ధికి తోడ్పడే పారిశ్రామిక విధానాలు మనకు ఉన్నప్పుడే దేశంలో ఉపాధి కల్పన జరుగుతుంది. 2047 కల్లా దేశాన్ని ప్రపంచంలోనే వృద్ధిరీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలి అనుకుంటున్న పాలకులు, ఉద్యోగరీత్యా మాత్రం కాదు. 2014లో ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పుడు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీఇచ్చారు. ఇప్పుడుమరలా ఉద్యోగ కల్పన కోసం వివిధ పథకాల నిర్వహణ కోసం రెండు లక్షల కోట్లు కేటాయించి 4.1 కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని అంటున్నారు. కానీ మొదటి ఎనిమిది సంవత్సరాల కాలంలో 7.2లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని లోక్‌సభలో మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అఫైర్స్ తెలియచేసినారు. పాలకుల ప్రకటనకు చేపట్టివిధానాలకు పొంతన లేకుండాపోయింది. ఖాళీగా ఉన్న పదిలక్షలకుపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉద్యోగ కల్పన పేరుతో ప్రైవేటు పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు నిరుద్యోగులు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సబ్సిడీలిస్తే ఉద్యోగ కల్పన సాధ్యమా? పెట్టుబడిదారుల మూలధన సాంద్రత ఆర్టిఫిషియల్ ఇంటెలెజెన్స్ టూల్స్ ప్రాతిపదికన ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టడం వలన నిరుద్యోగ సమస్య తీరదు. శ్రమ సాంద్రతఉత్పత్తి పద్ధతులకు వాళ్లు ఎప్పుడో మంగళం పాడారు అనే విషయం పాలకులకు తెలియదా? ఇక ఉద్యోగ కల్పన ప్రభుత్వాలు ఎలా చేయగలవు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన చేయాలంటే గాంధేయ మార్గమే శరణ్యం. ●

# కొత్త టిపిసిసి ముందు పెద్ద సవాళ్లు!



శ్రీనివాస్ గుండోజు

కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు రాజకీయాలకు పెట్టింది పేరు. సీనియర్లు, జూనియర్లు, రెడ్డి సామాజిక వర్గ నేతలు, ఇతర సామాజిక వర్గాలపరంగా కాంగ్రెస్‌కు విచ్చలవిడి రాజకీయ స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రి, పార్టీని నడిపే పిసిసి కాంగ్రెస్‌కు చాలా కీలకం. వీరిద్దరూ సమన్వయంతో సాగితేనే పార్టీ తన బలాన్ని ఎప్పటికప్పుడు నిలుపుకోగలుగుతుంది. లేదంటే శత్రువుకు తావిచ్చినట్టే అవుతుంది. ఇందుకు ఉదాహరణగా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, డి.శ్రీనివాసుల బంధాన్ని, అలాగే వైయస్సార్ ద్వయాన్ని చూడవచ్చు. ముఖ్యంగా వైయస్సార్, డిఎస్ ఇద్దరూ వ్యూహాత్మకంగా వ్యవహరించి అటు ప్రభుత్వం, ఇటు పార్టీ వ్యవహారాలను విజయవంతంగా నడిపారు. పార్టీని వ్యూహాత్మకంగా బలపరిచారు. గత దశాబ్దకాలంలో చివరి ఐదేళ్లు తప్ప పార్టీకి సరైన సారథి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. ఎప్పుడైతే రేవంత్‌రెడ్డి టిపిసిసి పగ్గాలు చేపట్టారో అప్పటి నుంచి కాంగ్రెస్ తన పూర్వ వైభవాన్ని పొందుతూ వచ్చింది. మళ్ళీ అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. రేవంత్ టిపిసిసి అధ్యక్షునిగా ఎలాంటి పాత్ర పోషించి తెలంగాణలో వేళ్లూనుకుపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా కూలగొట్టారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరించే నేత దగ్గర ఉండాల్సిన వ్యూహాలు, ధైర్య సాహసాలతో కూడిన నిర్ణయాలు, వాక్ చాతుర్యం, నాయకత్వలక్షణాలు రేవంత్‌రెడ్డిలో ప్రస్ఫుటంగా ఉన్నాయి కాబట్టే టిపిసిసిగా 100కు 100శాతం సక్సెస్ అయి, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చాడని భావించవచ్చు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి టిపిసిసి పదవి నిర్వహించడం సరికాదనే నేపథ్యంలో టిపిసిసికి అధ్యక్షుడిని నియమించింది అధిష్ఠానం. ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలఫలితాల్లో టిపిసిసి ఇంచార్జ్‌గా, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కృషిని ప్రస్తుతం నియమితులైన కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అయితే, కొత్తగా కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్ష పగ్గాలు చేపట్టడంతో మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మహేష్ కుమార్ గౌడ్ 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018లో నిజామాబాద్ అర్బన్‌టికెట్ ఆశించినప్పటికీ ఆయనకు పార్టీ ఆ స్థానాన్ని కేటాయించలేదు. 2014 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేని ఫెస్టో కమిటీ కన్వీనర్‌గా, 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న టిపిసిసి ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. 2024 జనవరి 29న శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిపిసిసి అధ్యక్షుడిగా సెప్టెంబర్ 6న కాంగ్రెస్ అధిష్ఠానం నియమించగా, సెప్టెంబర్ 15న బాధ్యతలు చేపట్టారు. క్లుప్తంగా ఇదీ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం. మరి అలాంటి నాయకుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న మహా సముద్రం లాంటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఎంత వరకు సమర్థవంతంగా నిర్వహించగలడనే ప్రశ్నలు ప్రస్తుతం నెలకొన్నాయి. చిన్నపాటి ప్రోటోకాల్ సమస్యతోనే బజారున పడే ఉదంతాలు కాంగ్రెస్ పార్టీలో కోకొల్లలు. పార్టీలో సీనియర్లు, జూనియర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, వీరందరి మధ్య సమన్వయం కుదుర్చుకొని ఏకతాటి మీదికి తీసుకురావడం ఒక పెద్ద టాస్క్ అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎటాకింగ్‌ను తట్టుకొని, అందుకు తగ్గట్టు సమర్థవంతమైన, వ్యూహాత్మక ఎత్తుగడలతో పార్టీని ముందుకు నడిపించాల్సి ఉండటం మరో అతిపెద్ద టాస్క్‌గా భావించాలి. మరి కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ రెండు అతి పెద్ద టాస్కులను సమర్థవంతంగా నిర్వహించగలడా అనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ క్వశ్చన్. ఇక గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పర్ఫామెన్స్ రాష్ట్రంలో చెప్పుకోదగ్గట్టుగా నమోదు కాలేదు. చెప్పుకోదగిన ఎమ్మెల్యేల సంఖ్యలేని బిజెపికి సమానంగా మాత్రమే కాంగ్రెస్ ఎంపీ స్థానాలు గెలిచియావరేజ్‌గా నిలిచింది. రాష్ట్రంలో ప్రధాన శత్రువైన బీఆర్ఎస్ క్రమక్రమంగా తిరిగి తన పూర్వ వైభవాన్ని పొందేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై బీఆర్ఎస్ గట్టిగానే ఫోకస్‌చేస్తోంది. ప్రజాక్షేత్రంలో రుణమాఫీ నుంచి పాక్షికంగా అమలైన కొన్ని పథకాలపై, ఇంతవరకు అసలు అమలు కాని పథకాల హామీలపై బీఆర్ఎస్ ఫోకస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కాకలుదీరిన బీఆర్ఎస్ ఎత్తుగడలను కొత్త టిపిసిసి అధ్యక్షుడు సమర్థవంతంగా ఎదుర్కోగలరా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఇరు పార్టీలకు ప్రధానమైనవి. స్థానికసంస్థల ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తిరిగి బస్సుయాత్రను ప్రారంభించే అవకాశాలున్నాయి. గత కొంతకాలంగా వ్యూహాత్మక మౌనం పాటిస్తున్న గులాబీ బాస్ తిరిగి ప్రారంభించబోయే ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై ప్రధానంగా ఫోకస్‌చేసే అవకాశాలున్నాయి. అలాగే సంపూర్ణంగా అమలు కాని రుణమాఫీతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయని తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ ముందుకు దూసుకుపోయే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ ఎన్నికలు కేంద్రానికి సంబంధించినవి ప్రధానమంత్రి ఎంపికకు సంబంధించినవి అని తమ ఫెయిల్యూర్‌ను సమర్థించుకున్న బీఆర్ఎస్, స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాంగ్రెస్‌కు ధీటుగా స్థానాలను తెలుసుకోవాలని భావిస్తోంది. ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తాజా తీర్పుగా భావించేలా చిత్రీకరించేందుకు గులాబీ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే కాకుండా టిపిసిసి అధ్యక్షుని మొదటిటాస్క్‌గా భావించాల్సి ఉంటుంది. మరి అంతకు ప్రధాన వార్తల్లో ఎటాకింగ్‌గా ఉపన్యాసాలు ఇవ్వని కొత్త టిపిసిసి ఎంత వరకు ఈ టాస్క్‌ను విజయవంతంగా పూర్తి చేయగలరనే విషయంపై ప్రస్తుతం అనుమానాలు నెలకొన్నాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో తనకంటే సీనియర్లను, జూనియర్లను, ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న నేతలను, సామాజిక వర్గాలపరంగా ముఖ్య నేతలను కలుపుకొని బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా ఎలా ఎదుర్కొంటారు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను ఎలా గెలుపొందగలరు అనేది ప్రస్తుతానికి అతి పెద్ద సవాలుగా భావించవచ్చు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు ఆశాజనకంగా రాబట్టగలిగితే.. మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ మొదటి పరీక్షలో పాస్‌అయినట్టే. ●

## తమిళనాడులో ఘోర ప్రమాదం..
### ఆరుగురు మృతి, 14 మందికి తీవ్ర గాయాలు

**చెన్నై, సెప్టెంబరు 25:** తమిళనాడులోని ఉలుందూరుపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మెట్టటూరు సమీపంలో టూరిస్ట్ వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది గాయపడ్డారు. వీరిని వెంటనే విల్లుపురం ముండియంబాక్కం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకాపెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. టూరిస్ట్ వాహనంలో ఉన్నవారు తిరుచెందూర్ మురుగన్ ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. వాహనం డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. చనిపోయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరు ఆరణి సమీపంలోని మంబాక్కం నుంచి తిరుచెందూర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, కళ్లకురిచ్చి జిల్లా సూపరింటెండెంట్ రజత్ చతుర్వేది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# 'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం



## విచారణకు సిద్ధమన్న సిద్దరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 25:** 'ముడా' కుంభకోణంలో తానువిచారణ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన విచారణను కర్ణాటక లోకాయుక్తకు అప్పగిస్తూ బెంగళూరు ప్రత్యేక కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కర్ణాటక లోకాయుక్త మైసూరు పోలీసులు ముడా స్కామ్‌పై విచారణ జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ ఆదేశించారు. సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను చట్ట విరుద్ధంగా 'ముడా' కేటాయించిందనే ఆరోపణలను సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. తనపై విచారణకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది.

ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టును పిటిషనర్ స్నేహమయి కృష్ణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సిఎం తాజాగా స్పందించారు. నేను ఈ కేసులో పోరాడతాను. దేనికి నేను భయపడను. విచారణను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. న్యాయపరంగా ఎదుర్కొంటాను అని పేర్కొన్నారు. ఈ కేసులో సిద్ధరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన విషయం తెలిసిందే.

ఈ కుంభకోణానికి సంబంధించి తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సిఎం హైకోర్టులో సవాల్ చేయగా ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ చర్యలు చట్టప్రకారం ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఆయన చర్యల్లో ఎలాంటి లోపాలు లేవని, ఈ కేసులో పేర్కొన్న అంశాలు విచారణ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది. మరోవైపు సిఎం సిద్ధరామయ్యపై బిజెపి విరుచుకుపడింది. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి ముఖ్యమంత్రి స్థానానికి రాజీనామా చేయాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ముడా అక్రమాల నేపథ్యంలో ముఖ్యమంత్రిని విచారించేందుకు గవర్నర్ గెహ్లాట్ అనుమతినివ్వడం సబబేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని తెలిపారు.

కొద్ది నెలలుగా ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలపై నిరంతర పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. ముడా స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు రుజువులతో సామాజిక కార్యకర్త టిజె అబ్రహాం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్‌కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సిఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రవర్గం తీర్మానించగా దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సిఎం హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.




'ముడా' స్కాంలో సిఎం సిద్ధరామయ్య రాజీనామా డిమాండ్ చేస్తూ బుధవారం బెంగళూరులో నిరసన ప్రదర్శన జరిపిన జెడి (ఎస్) కార్యకర్తలు

## లెబనాన్‌పై బాంబుల వర్షం..
### 550 మంది మృతి



**బీరుట్, సెప్టెంబరు 25:** ఇజ్రాయెల్, హెజ్బొల్లా పూర్తిస్థాయి యుద్ధం దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్ కూడా దక్షిణ లెబనాన్‌పై దాడులు కొనసాగించింది. దీంతో దాడుల్లో దాదాపు 558 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. మరోవైపు లెబనాన్‌లోని బీరుట్, సిడాన్ నగరాల్లో నిర్వాసితుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేశారు. హోటళ్లన్నీ పూర్తిగా బుక్ అయిపోయాయి. గదుల ధరలను హోటల్ యాజమాన్యాలు విపరీతంగా పెంచేశాయి. వసతి దొరకని యుద్ధ బాధితులు పార్కులు, కార్లలోనే నిద్రపోతున్నారు. లెబనాన్ ఆరోగ్యశాఖ మంత్రి ఫిరాస్ అబియాద్ విలేకరులతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 558 మరణించారని, 1,835 మంది గాయపడ్డారని చెప్పారు. గాయపడిన వారిని 54 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు తెలిపారు. మృతుల్లో నలుగురు పారామెడిక్స్ ఉన్నారని, గాయపడిన వారిలో 16 మంది పారామెడిక్స్, ఫైర్‌ఫైటర్స్ ఉన్నారని వివరించారు. లెబనాన్‌లో ఓ జర్నలిస్టు లైవ్ టివిలో ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో ఓ మిస్సైల్ వచ్చి అతని ఇంటిపై పడింది. ఆ సమయంలో జర్నలిస్టు ఫాది బౌదయా వెనుక ఉన్న నిర్మాణ భాగం కూలిపోయింది. మిరాయా ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఎడిటర్ అయిన ఫాది బౌదయా ఒక్కసారి కిందపడిపోయారు. స్క్రీన్ కూడా ఊగిపోయింది. ఇంటిపై మిస్సైల్ పడిన క్షణం లైవ్ టివిలో కవర్ అయింది. ప్రస్తుతం ఆ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. వార్తలు చదువుతున్న బౌదయా ఒక్కసారిగా మూగబోయాడు. పేలుడుతో పాటు అతను కూడా గట్టిగా అరిచాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి.

# కాశ్మీర్ ఎన్నికలకు 15 మంది విదేశీ దౌత్యవేత్తలు



## జమ్ముకాశ్మీర్‌లో రెండో విడత పోలింగ్ ప్రశాంతం

**శ్రీనగర్, సెప్టెంబరు 25:** జమ్మూకశ్మీర్‌లో దశాబ్దం తరువాత జరుగుతున్న ఎన్నికలు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు. బుధవారం ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రారంభమైంది. పీర్ పంజాల్ పర్వత శ్రేణికి ఇరువైపులా ఉన్న శ్రీనగర్, బడ్‌గామ్, రాజౌరీ, పూంఛ్, గండేర్‌బల్, రియాసీ జిల్లాల్లోని 26 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ విడతలో 25.78 లక్షల మంది ఓటర్లు 239 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. 3,502 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. వాటిలో 1,056 పోలింగ్ కేంద్రాలు పట్టణాల్లో, 2,446 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను 15మంది విదేశీ దౌత్యవేత్తల బృందం పరిశీలిస్తుంది. అందులో భాగంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఈ ప్రతినిధుల బృందం పర్యటిస్తున్నది. ఆ క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకొనేందుకు బారులు తీరిన ప్రజలతో ఈ ప్రతినిధుల బృందం మాట్లాడింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు 15 మంది విదేశీ దౌత్యవేత్తల బృందం ఈ రోజు ఉదయం శ్రీనగర్ చేరుకుంది. ఈ ప్రతినిధి బృందానికి యుఎస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ జోర్గాన్ అండ్రూస్ నేతృత్వం వహిస్తున్నారు. మరో రెండు రోజులపాటు రాష్ట్రం ఈ దౌత్యవేత్తల బృందం పర్యటించనుంది.

ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలతో ఈ బృందం భేటీ కానుంది. ఈ ప్రతినిధి బృందం వెంట భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలపట్ల విదేశీ ప్రతినిధుల బృందం హర్షం వ్యక్తం చేసిందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో రెండు, మూడు విడతల్లో ఎన్నికల పోలింగ్ జరగనుందని వాటిని పరిశీలించేందుకు న్యూఢిల్లీలోని వివిధ రాయబార కార్యాలయాల ద్వారా వివిధ దేశాల నుంచి 20 మంది దౌత్యవేత్తలను ఆహ్వానించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి తెలిపారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలున్నాయి. ఈ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలి విడత పోలింగ్ పూర్తయింది. రెండో విడత నేడు జరుగుతుంది. ఇక మూడో విడత అక్టోబరు 1వ తేదీన జరగనుంది. తొలి విడతలో 61 శాతానికిపైగా పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 8న వెలువడనున్నాయి.

## పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన



**ఒడిశా, సెప్టెంబరు 25:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. పూరీ జగన్నాథుడికి నైవేద్యంగా సమర్పించే పదార్థాల్లో వినియోగించే నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించింది. ఈ మేరకు పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్ బుధవారం పూరీలో వెల్లడించారు. శతాబ్దం నుంచి జగన్నాథుడికి వివిధ రూపాల్లో ప్రసాదాలు సమర్పిస్తున్నామని తెలిపారు. అయితే ఏ నాడు విమర్శలు అయితే రాలేదన్నారు. జగన్నాథుడి ప్రసాదం తయారీలో ఒడిశా మిల్క్ ఫెడరేషన్ సంస్థ తయారు చేసిన నెయ్యినే వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం సందేహాన్ని నివృత్తి చేసుకునేందుకే ఈ నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గుడి ఆవరణలో దీపాలు వెలిగించేందుకు కల్తీ నెయ్యి వినియోగించినట్లు గుర్తించామని, జగన్నాథస్వామి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న జగన్నాథ స్వైన్ మహాపాత్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.

దీంతో ఆ నెయ్యి సరఫరాను దేవాలయ ఉన్నతాధికారులు నిలిపి వేశారన్నారు. భక్తుల విశ్వాసమే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా మహాపాత్ర గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డిడిబి నివేదిక వెల్లడించింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసిన విషయం విదితమే.



## గుజరాత్‌లో కారును ఢీకొన్న లారీ
### ఏడుగురి మృతి

**గుజరాత్, సెప్టెంబరు 25:** గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సబర్‌కాంతా జిల్లాలోని హిమ్మత్‌నగర్ వద్ద కారు - లారీ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. కారు పూర్తిగా ధ్వంసమైంది. కారు శ్యామలజీ నుంచి అహ్మదాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## హర్యానాలో బిజెపికి మద్దతు పెరుగుతోంది: మోడీ



**చండీగఢ్, సెప్టెంబరు 25:** హర్యానాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపికి ప్రజల మద్దతు పెరుగటంతో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా, బంధుప్రీతితోనే వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడు పోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హర్యానాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోడీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని కోరారు. కాగా, కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతులకు బిజెపి ద్రోహం చేసిందని, వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు.

రైతుల డిమాండ్లు తీరుస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేతలు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారంటూ దుయ్యబట్టారు. మోడీ సర్కార్‌పై హర్యానా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. 90 స్థానాలున్న హర్యానా శాసన సభకు అక్టోబరు 5న పోలింగ్ జరగనుండగా, జమ్మూకాశ్మీర్‌తో పాటే అక్టోబరు 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 82 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. ఆయన బుధవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ టెంపుల్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఒడిశా గంజాం జిల్లా బెరూ య్ల్‌బాడినకు చెందిన బబ్రుబెహన్ స్వైన్ మరియు మహారాష్ట్ర నాసిక్ జిల్లా భజరంగ్‌నగర్‌కు చెందిన లలిత్ ప్రదీప్ ఖైనర్ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కిలో గంజాయికు 500రూపాయలు కిరాయి తీసుకుని వీటిని తరలిస్తున్నట్లు చెప్పారు వీరిద్దరు సునీల్ పొలాట వద్ద ఆరు బ్యాగుల్లో గంజాయిని తీసుకుని తరలిస్తున్నట్లు చెప్పారు.

# మళ్లీ శాంతి సదస్సు జరుపుతాం

## ఐరాస సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** రెండేళ్ల నుంచీ కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ముగిసిపోతుందా అని యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. సంపూర్ణంగా యుద్ధాన్ని ముగించేందుకు రెండోదఫా శాంతి సదస్సును నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నామని, దానికి ఇప్పటికే భారత్‌ను ఆహ్వానించామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఎన్నో అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతోన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ తనంతట తాను ఆగరని ఎద్దేవా చేశారు. "రష్యా యుద్ధాన్ని ఆపాలని నిజంగా కోరుకుంటే ఏం చేయాలో అందరికీ తెలుసు. అందుకోసం ఎలాంటి అనవసర విభజనలు సృష్టించకుండా ఐక్యతతో పనిచేయడం ఆవశ్యకం. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి రెండోదఫా శాంతి సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆ సదస్సుకు యూఎన్ ఛార్టర్‌ను గౌరవించే అన్ని ప్రధాన దేశాలకు మేం ఆహ్వానంపంపాం. చైనా, బ్రెజిల్‌ను ఆహ్వానించాం. భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం పంపాం. ఈ విషయమై ఆఫ్రికా, లాటిన్, మధ్యప్రాశ్చ, ఐరోపా, సెంట్రల్ ఆసియా, ఉత్తర అమెరికా, పసిఫిక్ దేశాలతో పనిచేస్తున్నాం. శాంతి ప్రక్రియలో అన్ని దేశాలకు సమాన ప్రాముఖ్యం ఉంది. మొత్తంగా కావాల్సింది శాంతి మాత్రమే. శాంతి సాధనకు అవసరమైన శక్తి ఉంది. కానీ కావాల్సింది సంకల్పమే" అని జెలెన్‌స్కీ మాట్లాడారు. రష్యాతో చర్చలు అనే ఆలోచనను తిరస్కరించిన జెలెన్‌స్కీ, ఆ దేశాన్ని బలవంతంగా శాంతి ఒప్పందంలోకి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. "రష్యా అధ్యక్షుడు పుతిన్ అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో నిబంధనలను ఉల్లంఘించారు. ఆయన తనంతట తాను ఆగరు. అందుకే ఈ యుద్ధం ఆగదు. ఇది చర్చల ద్వారా సద్దుమణగదు" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు అన్నారు. ఏదో ఒకరోజు యుద్ధం ముగిసిందని ఇదే హాల్‌లో మాట్లాడుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సైనికచర్య మగింపుదిశగా ఐరాస పనిచేస్తుందనే విశ్వాసం ప్రకటించారు. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఎలాంటి తోడ్పాటు అవసరమైనా అందించేందుకు సిద్ధమని భారత ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఐరాస సమావేశాలకు వచ్చిన వీరిద్దరు సోమవారం న్యూయార్క్‌లో 45 నిమిషాలసేపు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వాలు నెలకొనడానికి అన్ని విధాలా మద్దతునిస్తామని తాను భరోసా ఇచ్చినట్లు మోడీ 'ఎక్స్'లో వెల్లడించారు. గత నెలలో ఉక్రెయెన్‌కు తాను వెళ్లినప్పుడు తీసుకున్న నిర్ణయాల అమలుపైన సమీక్షించినట్లు చెప్పారు. దీర్ఘకాలం నిలిచేలా శాంతియుత పరిష్కారం కుదిరేందుకు సంపూర్ణంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

యుద్ధం ఎప్పుడు ముగిసేది కాలమే చెబుతుందని, ఘర్షణకు ముగింపు పలకడంపైనే ప్రపంచ నేతలందరి దృష్టి ఉందని చెప్పారు. భారత్‌తో వివిధ రంగాల్లో సంబంధాలు బలోపేతం చేసుకోవడా నికి తాము చురుగ్గా ప్రయత్నిస్తున్నామని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. తమ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్పష్టమైన భరోసా ఇచ్చి నందుకు భారత్‌కు రుణపడి ఉంటానని అన్నారు. ఇరువురు నేతలు భేటీ కావడం గత మూడు నెలల్లో ఇదిమూడోసారి.

## ఆత్మరక్షణకే కాల్పులు
### బద్లాపుర్ నిందితుడి ఎన్‌కౌంటర్‌పై సిఎం షిండే



**ముంబయి, సెప్టెంబరు 25:** మహారాష్ట్రలోని ఠాణె జిల్లా బద్లాపుర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. నిందితుడు రెండు రోజుల క్రితం పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే స్పందిస్తూ, నిందితుడి పట్ల పోలీసుల చర్యను సమర్థించారు. 'పోలీసులు ఆత్మరక్షణ కోసమే నిందితుడిపై కాల్పులు జరిపారని' సిఎం శిండే పేర్కొన్నారు. "షోపీస్‌లా పోలీసుల వద్ద తుపాకీలు లేవు. వారు ఆత్మరక్షణ కోసమే ప్రతిస్పందించారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి.

అతడిని కావాలనే పారిపోయేలా చేసినట్లు ఆరోపిస్తున్నాయి. ఒకవేళ అతడు తప్పించుకుని ఉంటే ఏం జరిగేది? దురదృష్టవశాత్తు ఎన్‌కౌంటర్‌లో పోలీసులకు గాయాలయ్యాయి. మనమంతా వారికి మద్దతివ్వాలి" అని ఏక్‌నాథ్ శిండే వ్యాఖ్యానించారు. "నలుగురు భార్యల్లో ఒక మహిళ నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడు రాక్షసుడంటూ తన ఆవేదనను తెలిపింది. తన కుమార్తెలతో సమానమైన చిన్నారులపై అతడు ఏ విధంగా ప్రవర్తించి ఉంటాడో ఒక్కసారి ఊహించండి. ఇదొక దురదృష్టకర ఘటన" అని పేర్కొన్నారు. కాగా, బద్లాపుర్ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన సంచలనంగా మారింది. ఈ క్రమంలోనే నిందితుడిపై మొదటి భార్య పెట్టిన కేసులో భాగంగా అతడిని ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. తలోజా జైలు నుంచి బద్లాపుర్‌కు తీసుకొస్తున్న సమయంలో పోలీసులపై నిందితుడు తిరగబడ్డాడు. వారి వద్ద తుపాకీ లాక్కుని కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపటంతో నిందితుడు తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటన ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. మృతుడి తండ్రి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. నిందితుడు కాల్చిన ఆ రెండు బుల్లెట్లు ఎక్కడ? అంటూ ప్రశ్నించింది. పోలీసుల చర్యకు స్పందించిన సిఎం వ్యాఖ్యలు చేశారు.

# సచ్చిదానంద మూర్తి పేరుతో ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పద్మ విభూషణ్ ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్‌ను నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు విడుదల చేశారు. కార్యక్రమానికి సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో ఏషియన్ ఫిలాసఫీ డైరెక్టర్ ఆచార్య త్రిమూర్తిరావు అధ్యక్షత వహించి సచ్చిదానందమూర్తి సేవలను కొనియాడారు. నేటికి ఆయన శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో అవసరం అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ, జిడ్డు కృష్ణమూర్తి తదితరులతో ఈయనకు తాత్వికక ఆలోచనల పోలికలున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడతూ ఈ ప్రాంతంలో జన్మించిన గొప్ప తత్వవేత్త సచ్చిదానందమూర్తి అని కొనియాడారు. ఆయన తన 14వ ఏటనే రచనలు రచించిన మేధావి అని కొనియాడారు. ఆయన చివరి రోజుల్లో ఎంతో సహజమైన జీవితాన్ని గడిపి మరణించారని అంతటి గొప వ్యక్తి జీవితాన్ని విద్యార్థులు అధ్యాయనం చేసిమార్గదర్శిగా ఎంచుకొని ఆయన లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. గౌరవాతిధి ఉపకులపతి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ కొత్త సచ్చిదానందమూర్తి తత్వశాస్త్రానికి కొత్త భాష్యం చెప్పిన ప్రఖ్యాత తత్వవేత్త అని, భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేశారని పేర్కొన్నారు. చైనాలో సైతం సచ్చిదానంద మూర్తి సేవలు అందించడం, ఆయన ప్రతిభకు నిదర్శనమని భారతీయ తత్వవేత్త భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో తాత్విక అంశాల గురించి విపులంగా చర్చించేవారని సామాన్యులకు అర్థమయ్యేట్లు వివరించడంలో ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక అతిధిగా హాజరైన విజయవాడ ప్రాంతీయ పోస్టు మాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్ మూర్తి మాట్లాడుతూ భారతీయ తత్వవేత్తలో ప్రముఖులైన ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్లును విడుదల చేయడం గొప్ప విషయమన్నారు. మరో గౌరవాతిధి రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి మాట్లాడుతూ కొత్త సచ్చిదానంద మూర్తి ఎన్నో గ్రంధాలను ఆంగ్లంలోనూ తెలుగు హిందీలో కూడా రచించిన విశ్వవిఖ్యాతిగాంచిన మహా మేధావిగా పేరొన్నారు. 1980లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సచ్చిదానంద మూర్తి పేరిట అధ్యాయన కేంద్రాన్ని నెలకొల్పినట్లు వివరించారు. ఆయనను మరింతగా తెలుసుకునేందుకు వివిధ కార్యకలాపాలన విస్తరింప చేయాలని సూచించారు.

రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు కొత్త సచ్చిదానంద మూర్తి బోధనలను తమ జీవితంలో అనువదించుకోవాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సిద్దయ్య, ఆచార్య ప్రమీలరాణి, అధ్యాపక సంఘం, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు

# తిరుమల పవిత్రతను రాజకీయానికి వాడుకుంటున్నారు

## - ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు - మాజీ మంత్రి పేర్ని నాని కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు తిరుమల పవిత్రతను దుర్మార్గంగా రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సిఎం పదవిలో ఉండి తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చెప్పి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. ల్యాబ్‌లో గుర్తించిన ఆవు నెయ్యి ట్యాంకర్‌లను వెనక్కి తిప్పి పంపామని ఈఓ శ్యామలరావు చెప్పారని ఆయన వెల్లడించారు. చంద్రబాబు, లోకేష్ పచ్చి అబద్దాలు ఆడారన్నారు. చంద్రబాబు, లోకేష్ ప్రసాదంపై చేస్తున్న అసత్య ప్రచారానికి పవన్ కూడ జత కలిశారన్నారు. దున్నపోతు ఈనిందంటే అన్న సామెత మాదిరి పవన్ తీరు ఉందన్నారు. కూటమి చేసిన ఈ అపవిత్ర ప్రచారం నేపథ్యంలో వచ్చే శనివారం ఆలయాల్లో పూజలు చేయడం ద్వారా పరిహారం చేయాలని నిర్ణయించామన్నారు. కూటమి నేతల పాపాల పరిహారం కోసం ఆలయాల్లో పూజలకు వైసిపి పిలుపునిస్తోందన్నారు.

ప్రాయశ్చిత్త దీక్ష తప్పు చేసిన వారు చేస్తారని, తెలిసీ తెలియక తప్పులు చేసిన వారు ఈ దీక్ష చేస్తారని పేర్ని నాని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ శరీరాలు వేరు తప్ప ఆత్మ ఒక్కటేనన్నార. చంద్రబాబు కుళ్ళిన మెదడుతో తిరుమల ప్రసాదంపై మలినపు మాటలు మాట్లాడారని విమర్శించారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, జగన్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు తిరుమల ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆ పాపం దహించుకు పోవడంతో పవన్ ఈ దీక్ష చేస్తున్నారన్నారు. పవన్ హిందువు అని చెబుతున్నారా? భీమవరంలో బాప్టిజం తీసుకున్నాను అని పవన్ చెప్పారు కదా అంటూ వ్యాఖ్యానించారు.

జనం ఏ విషయం మర్చిపోరు అనే విషయం పవన్ తెలుసుకోవాలన్నారు. పవన కొత్తగా హిందూ మతం తీసుకున్నారు అనుకుంటా అంటూ ఆయన అన్నారు. హెరిటేజ్‌లో కిలో ఆవు నెయ్యి 400కి అమ్ముతున్నారన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ: కొండా సురేఖ

## భవిష్యత్ తరాలకు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి : పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆమె పోరాట పటిమను మంత్రి స్మరించుకున్నారు. దొరల గడీల అరాచకాలను నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన వీరవనిత ఐలమ్మ అని పేర్కొన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇంటినే కార్యాలయంగా మార్చి పోరాటానికి జవసత్వాలు అందించిన ఐలమ్మ చరిత్ర సాయుధ పోరాటంలో ప్రత్యేక అధ్యాయమని తెలిపారు. ఒకవైపు ఆయుధం పట్టి పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టి తన దాతృత్వాన్ని చాటిన మహనీయురాలుగా ఐలమ్మకు తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ సాయుధ తొలి పోరాట యోధురాలుగా ఐలమ్మ ధీర చరిత్ర ఎన్నో ప్రజా పోరటాలకు స్ఫూర్తినిచ్చిందనీ, ఆ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడంతో పాటు ఐలమ్మ సేవలకు గుర్తింపుగా ఆమె మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రభుత్వం నియమించిందని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు.

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఆమె జయంతి సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దొరల గడీల అరాచకాలకు నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకుంటూ ఆమె జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహిస్తున్నదనీ, ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖ నుంచి నిధులు విడుదల చేశామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తు చేశారు.

# లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి

## రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్



బుధవారం రవాణా అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** రవాణా శాఖలో లక్ష్యానికి అనుగుణంగా ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్‌పై నిరంతరం తనిఖీలు నిర్వహించాలనీ, ఇసుక, ఫ్లైయాష్‌ల ఓవర్ లోడింగ్‌పై వేయింగ్ మిషన్‌లతో చెక్ చేయాలని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో స్క్రాప్ పాలసీపై వివిధ రాష్ట్రాలలో రవాణా శాఖ అధికారులు అధ్యయనం చేసిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, కమిషనర్ ఇలంబర్తి, జేటీసీలు రమేశ్, మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గతంలో సీఎం సమీక్షా సమావేశంలో రెవెన్యూ జనరేట్ చేయడానికి కావాల్సిన అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని చేసిన సూచనలు ఎంతవరకు ముందుకు వెళుతున్నామని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల బస్సుల విషయంలో కఠినంగా వ్యవహరించాలనీ, ఆటోలలో విద్యార్థులను తీసుకుని ఓవర్ లోడ్‌తో వెళుతున్న ఆటోలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే యూనిసెఫ్ రాష్ట్రంలో రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన కార్యక్రమాలపై పలుమార్లు సమావేశాన్ని నిర్వహించిందనీ, దాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో నిర్వహించి ప్రతీ విద్యార్థికి రోడ్డు భద్రతపై అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతీ ఏటా దేశంలో రోడ్డు ప్రమాదాలలో లక్షా 60 వేల మంది మరణిస్తుండగా, తెలంగాణలో ప్రతీ రోజు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారనీ, వీటిని నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, మోటార్ వాహన చట్టం ప్రకారం వారి లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. స్క్రాప్ పాలసీ, ఆటోమేటిక్ టెస్టింగ్ మెషిన్స్ ఇతర రవాణా పాలసీలను అధ్యయనం చేయడానికి అధికారుల బృందం పర్యటించిన రూపొందించిన బెస్ట్ పాలసీపై సమగ్ర నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికపై మరోసారి చర్చించి తుది నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నందున వాటి జాబితా రూపొందించి కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాల కోసం విజ్ఞాపనలు పెట్టాలని సూచించారు. **తెలంగాణ ఉమెన్స్ చెస్ ఛాంపియన్ శివంశికకు సన్మానం:** కాగా, మంత్రి పొన్నం సెక్రటేరియట్‌లో తెలంగాణ స్టేట్ ఉమెన్స్ చెస్‌ఛాంపియన్‌షిప్ 2024విజేత శివంశికను అభినందించి సన్మానించారు.

# బ్యాంకింగ్,ఫైనాన్స్,బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

## యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించాం: మంత్రి శ్రీధర్‌బాబు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు25: రానున్న కొద్ది సంవత్సరాలలో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ, పరిశ్రమ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చుని తెలిపారు. బుధవారంనాడు మాసబ్ ట్యాంక్‌లోని ఫైన్ ఆర్ట్స్ కాలేజీల ఆడిటోరియంలో జరిగిన బిఎస్ఐఎస్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్యూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో శ్రీధర్‌బాబు ప్రసంగించారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు, యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్‌బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు. ఇంజనీరింగ్, ఐఐటి, మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఏ, బికాం, బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్ చదివినా అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసినట్టు వివరించారు. తాను ఎక్విప్ అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం ఉత్సాహానిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కింద ఎక్విప్ రూ.2.5 కోట్లు వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందుకొచ్చిందని తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కోర్సుల ఆఖరి సంవత్సరంలో ఆరు నెలల పాటు క్షేత్ర స్థాయిలో పని చేస్తూ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడానికి పలు బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ సంస్థలు సంసిద్ధత తెలిపాయని వెల్లడించారు. దీని వల్ల చదువు పూర్తయి డిగ్రీ పట్టా చేతికి అందిన వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని శ్రీధర్‌బాబు హితవు చెప్పారు.



పవిత్రకృష్ణానదీమతల్లికి పంచహారతుల ట్రైల్‌రన్ దృశ్యం

# పవిత్ర కృష్ణమ్మకు పంచహారతులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 25, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తజనం ముందుగా పవిత్రస్నామాచరించే కృష్ణానదీమతల్లికి బుధవారం పంచహారతులను సమర్పించారు. ట్రైల్‌రన్‌గా ఈ కార్యక్రమాన్ని వేదోక్తంగా నిర్వహించగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. కృష్ణమ్మకు పూజాదికాలు నిర్వహించిన అనంతరం పంచహారతులు జరిపి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- దుర్గమ్మ సేవలో కలెక్టర్:** దుర్గమ్మను ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ సృజన తమ కుటుంబసభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దుర్గమ్మ వారికి సాయం సంధ్యా సమయాన నిర్వహించే పంచ హారతుల సేవలో పాల్గొన్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- కూచిపూడి నృత్యారాధనతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై బుధవారం విజయవాడకుచెందిన శ్రీనృత్య కళానిలయం నాట్యాచార్యులు గోనుగుంట శైలశ్రి నేతృత్వంలో వారి శిష్యబృందం వినాయకకౌతం, అంబాపరాకు, శివశివభవ, బ్రోచేవారెవరురా, నారాయణీయం, పలుకే బంగారమాయే, బృందావన నిలయే,



కలెక్టర్ సృజన మరియు కుటుంబ సభ్యులకు దుర్గమ్మ వారి జ్ఞాపిక నందిస్తున్న దృశ్యం

తరంగం, దుర్గాస్తుతి, నమ:శ్శివాయతే, అదివో అల్లదివో, జయజయ వైష్ణవి, మాధవ కేశవ మదుసూధన అంటూ సాగిన కీర్తనలకు అనుగుణంగా నాట్యరీతులను పలికించి దుర్గమ్మకు నీరాజనాలర్పించారు.

# కడియం నర్సరీ ప్రాంతంలో చిరుతపులి పాదముద్రలు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ కడియం మండలం కడియం నర్సరీలో చిరుత తిరుగుతున్నట్లు స్థానిక రైతులు సమాచారంతో అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చురుకుని పాదముద్రలను పరిశీలించి అవి చిరుతపులి పాదముద్రలుగా గుర్తించారు. తూర్పుగోదావరి జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి, కోనసీమ జిల్లా అటవీశాఖ అధికారి ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి రైతుల నుండి వివరాలు అడిగి తెల్సుకున్నారు. అలాగే జాగ్రత్తలు తెలిపారు. చిరుత సంచారం రేపిందన్న వార్తల నేపథ్యంలో జిల్లా అటవీ శాఖాధికారులను రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అటవీశాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెల్సుకున్నారు. చిరుతను పట్టుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# షార్‌లో ఘనంగా ఇస్రో మాజీ చైర్మన్ సతీష్ ధావన్ జయంతి



షార్‌లోని సతీష్‌ధవన్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న డైరెక్టర్ రాజరాజన్ తదితరులు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** శ్రీహరికోటలో బుధవారం ఇస్రో మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ 124వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోటకు ఆయన చేసిన సేవల వలన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఎస్‌డిఎస్‌సి (షార్)గా మార్చారని గుర్తు చేశారు. ఆయన ఇక్కడ అంతరిక్ష పరిశోధనలతో పాటు ప్రకృతి అందాలను వీక్షించేవారని కొనియాడారు. శ్రీహరికోటలోని జీరో పాయింట్ వద్ద ఉన్న అతిపెద్ద సతీష్‌ధవన్ విగ్రహం వద్ద వేడుకలు జరిపారు. ముందురోజ రాత్రి నుంచే విద్యుద్దీపాలతో అలంకరించిన విగ్రహాన్ని బుధవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత కంట్రోల్ సెంటర్‌లో ఉన్న ధవన్ చిత్రపటం వద్ద, సూళ్లూరుపేటలోని సతీష్‌ధవన్ మెమోరియల్ హాస్పిటల్ చిత్రపటం వల్ల ఘనంగా నివాళి అర్పించారు. హాస్పిటల్‌లో షార్ డైరెక్టర్ కేక్ కట్ చేశారు. షార్‌లోని ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 123 మంది షార్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, పి.సునీల్, గ్రహదొరై, వెంకటరెడ్డి, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్‌లో కారుణ్య నియామకాలు చేపట్టండి

## - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి: పంచాయితీరాజ్ శాఖలో కారుణ్య నియామకాల జాబితాలో వేచి చూస్తున్న వారిని జిల్లా కలెక్టర్‌ల కామన్ పూల్ లోని ఖాళీల్లో నియమించే విషయమై రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ ఉన్నతాధికారులతో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల పరిషత్ ఉద్యోగులు, వాటి పరిధి లోని పాఠశాలల ఉపాధ్యాయులు మరణిస్తే.. వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు ఇచ్చే విషయమై పంచాయితీరాజ్ శాఖ కార్యదర్శి, కమీషనర్‌తో ఉప ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పంచాయితీరాజ్ సంస్థల పరిధిలో ఖాళీలు తక్కువ ఉండటంతో కారుణ్య నియామకాలలో జాప్యం అవుతున్నట్లు అధికారులు వివరించారు.

**ఎదురుమొండి-గొల్లమంద రోడ్డు పునర్నిర్మాణానికి రూ.13.45 కోట్లతో రహదారి**

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం లోని ఎదురుమొండి-గొల్లమంద రోడ్డు పునర్నిర్మాణాన్ని రూ.13.45 కోట్లతో ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేవించారు. ఎంతో ప్రాధాన్యం గల ఈ రోడ్డు ఇటీవల భారీ

ప్రధాని మోడీ అమెరికా పర్యటన భారత్ లోని ప్రతి పౌరుడినీ తట్టి లేపిందని పవన్‌కళ్యాణ్ అన్నారు. ఆయన చేసిన ప్రతి ప్రసంగంలో 140 కోట్ల

భారతీయుల ఆశలు కనిపిస్తున్నాయని 'ఎక్స్'లో మంగళవారం పేర్కొన్నారు. 'క్వాడ్, ఐక్యరాజ్య సమితి సదస్సులో దేశ భవిష్యత్తును ప్రపంచ దేశాలకు చాటిచెప్పారు.

మరోవైపు, వెలకట్టలేని 297 పురాతన వస్తువులను తిరిగి పొందడంతో పాటు శాంతి సంస్కరణలపై మోడీ ఇచ్చిన పిలుపు ప్రపంచ దేశాల సంబంధాలను

మరింత బలోపేతం చేస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు.

# దసరా పండుగ లోపు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలి

## సర్పంచులు రాష్ట్ర వ్యాప్తంగా చేసే అందోళనకు మద్దతు ఇస్తాం బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పరిస్థితులు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయిందని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ వాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను, సర్పంచులను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులను, గ్రామ పంచాయితీలను ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే చేస్తుందని అన్నారు. సర్పంచ్‌లకు బాకీ ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామి డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇవ్వకపోవడం వల్ల అవి కూడా విడుదల చేయాలన్నారు. ఉపాధి హామి డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇవ్వకపోవడం వల్ల అవి కూడా విడుదల కావడం లేదన్నారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన రిజిస్ట్రేసన్ వాటా, మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ వాటా లాంటివి రాకుండా చేశారన్నారు. మరోపక్క కేంద్రం నుంచి వచ్చే నిధులు పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. బాకీలు విడుదల చేయకపోతే మంత్రులను నిలదీయాలని రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు చెప్పారన్నారు. నువ్వు చెప్పిన మాటే నీకు అప్పజెప్పడానికి సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారన్నారు. అప్పుడు బిఆర్ఎస్ నిర్లక్ష్యం గురించి ప్రశ్నించి వారి ఓట్లు దండుకొని ఇప్పుడు గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు గతంలో ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటికీ అదే కొనసాగుతోందని అన్నారు. దసరా పండుగ లోపు పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి డెడ్‌లైన్ విధించారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు చేసే ఆందోళనలకు బిజెపి సంపూర్ణమద్దతు ఇస్తుందని, వారి ఆందోళనలో మేము క్రియాశీలకంగా పాల్గొంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు సకాలంలో జరిగితేనే నిధులు వస్తాయన్నారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక సమస్యలు పట్టించుకునే నాథుడే లేక వల్లకాడుగా



బుధవారం బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

మారుతున్నాయన్నారు. బిసిలకు 43శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట కాంగ్రెస్ నేతలు ఇచ్చారని, రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# తిరుమలకు నెయ్యి సరఫరాకు సిద్ధం: పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య చైర్మన్ అమిత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో నెయ్యి వివాదం తలెత్తిన నేపథ్యంలో తాము నాణ్యమైన నెయ్యిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ జినఅమిత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు దీనికి సంబంధించి నెయ్యి సరఫరా చేసేందుకు తమ సంస్థ విజయ డెయిరీ ఆసక్తి చూపుతున్నటున తిరుమల తిరుపతి దేవస్థానం పాలమండలికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ పాడి రైతుల వద్ద నుండి సేకరిస్తున్న పాల ధర విషయంలో ఇతర డెయిరీలతో పోల్చి చూస్తే తెలంగాణ విజయ డెయిరీలోనే 10 రూపాయలు అదనంగా చెల్లిస్తోందన్నారు. పాడి రైతుల శ్రేయస్సే తమ ప్రధాన ప్రాధాన్యత, లక్ష్యమని పేర్కొన్నారు. విజయ డెయిరీని అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం 750 కోట్ల రూపాయలుగా ఉన్న డెయిరీ టర్నోవర్‌ను 1,500 కోట్ల రూపాయలకు పెంచే ధ్యేయంతో ప్రణాళికా బద్ధంగా ముందు కెళతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలను విజయ డెయిరీకి మంజూరు చేసిందని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన పాల సేకరణ బకాయిలను త్వరలోనే చెల్లిస్తామన్నారు. 50 ఏళ్లకు పైగా ఉన్న డెయిరీ చరిత్రలోనే ప్రభుత్వం నుండి ఒకేసారి 50 కోట్ల రూపాయలు మేర నిధులు విడుదల కావడం ఇదే మొదటిసారని వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, దవాఖానాలు, దేవాలయాలు, జైళ్ల సింగరేణి, సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టులువంటి ప్రభుత్వ సంస్థలలో విజయ డెయిరీ పాల ఉత్పత్తులనే వినియోగించాలని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు వివరించారు.

# 27న ప్రవాసి ప్రజావాణి ప్రారంభం

## గల్ఫ్‌కార్మికులు ఎన్నారైల కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక కౌంటర్

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జోతి బా పూలే ప్రజాభవన్‌లో ఈనెల 27 శుక్రవారం ఉదయం 10 గంటలకు గల్ఫ్ కార్మికులు ఎనానసరైల కోసం“ ప్రవాసీ ప్రజావాణి” ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించనున్నారు. గల్ఫ్ దేశాలల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికుల సమ్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి బాధితులకు ఒక వేదికను నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంది. ప్రతి మంగళ,శుక్రవారాల్లో ప్రవాసి ప్రజావాణి నిర్వహించనున్నారు. గల్ఫ్‌లో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఈ వేదిక ఉపయోగించుకోవాలని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడార్ డా. బిఎంవినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ సమన్వయం చేయడంతో ఈ వేదిక ఏర్పాటు సాధ్యమైంది. గల్ఫ్ కార్మికులు ఎక్కువగా ఉండే ఉత్తర తెలంగాణకుచెందిన మంత్రులు, ఎమ్మె ల్యేలు,ఎమ్మెల్సీ ల,ఎంపిల సమక్షంలో ప్రవాస ప్రజావాణికార్యక్రమం ప్రారంభిస్తామని వినోద్ కుమార్ తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులు తీసు కోవడానికి పరిష్కారానికి వ్యవస్థలు ప్రవాసుల కోసం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి .చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యాదేవరాజన్ టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి, గల్ఫ్ కార్మిక కుటుంబాలు,గల్ఫ్ సంఘాల నేతలు పాల్గొంటారని వినోద్‌కుమార్ తెలిపారు.

# ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర ఫార్మసిస్టులదే

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టులు కీలకపాత్ర పోషిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. బుధవారం వరల్డ్ ఫార్మసిస్ట్స్ డేను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కాలేజీలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఫార్మసిస్టులకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న కొత్త రోగాలకు తగినట్లుగా నూతన వెర్షన్లను దృష్టిలో పెట్టుకుని నివారణ మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైందన్నారు. రక్తదానంతో పాటు అవయవ దానం పట్ల అవగాహనను కల్పించేలా ఫార్మసీ కళాశాలలు కృషి చేయాలని కోరారు. ఫార్మసీ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజి చైర్మన్ వలీయుల్లాఖాన్, కార్యదర్శి జాఫర్ జావేద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అనుపమ, తెలంగాణ రెడ్‌క్రాస్ చాప్టర్ చైర్మన్ అజయ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ జోగులాంబ బ్రహ్మోత్సవాల్లో..

# భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలి

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



బుధవారం మంత్రి కొండా సురేఖకు ఆహ్వానపత్రం అందచేస్తున్న జోగులాంబ ఆలయ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలోనే ఏకైక శక్తిపీఠమైన ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. బుధవారం జోగులాంబ ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12 తేదీ వరకు నిర్వహించే శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మంత్రిని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని పేర్కొన్నారు.

ప్రసాద్ స్కీం నిధులతో నిర్మించిన నూతన భవనంలో భక్తులకు అన్నదానం, వసతి కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాగా, దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరఫున మంత్రి సురేఖ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

# గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులపై ఒత్తిడి పెంచండి

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, సర్వీయాదయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామపంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంపై బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు లక్ష్మి నర్సింహారెడ్డి, సర్వీ యాదయ్యలతో పాటు పలువురు నేతలు కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో 2019-2024 మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమైన గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. అభివృద్దిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందక పోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈక్రమంలో ప్రభుత్వం ఉంచి మేము అధికారంలో ఉన్నప్పు డుగానీ, మా పాలకమండలి గడువు ముగిసి ఏడు నెలలు కావోస్తున్నాగానీ, ఇప్పటికీ బిల్లులు అందక 12,769 సర్పంచ్‌ల బాధలు, గ్రామలలో అస్తవ్యస్థమవుతున్న పారిశుధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఎంపికి వివరించినట్లు తెలిపారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పెండింగ్ బిల్లులు, పారిశుధ్య కార్మికుల వేతనాలు మొత్తం చెల్లించే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేవిధంగా సర్పంచ్‌లకు న్యాయం జరిగే వరకు మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, రాజేందర్, మధులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన పోలీసులను అభినందించిన డిజిపి



పోలీసు శాఖలో పౌరుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలందించినందుకు డిజిపి జితేందర్ నుంచి అవార్డులు అందుకున్న పోలీసు అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌరుల అభిప్రాయాల ఆధారంగా ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందిని డిజిపి జితేందర్ బు ధవారం సన్మానించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. సిఐడి ఆధ్వర్యంలో పనిచేసే సిటిజన్ ఫీడ్ బ్యాక్ సెంటర్ నుంచి వచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పది మంది ఎస్‌హెచ్‌ఓలు, ఐదుగురు రిసెప్షనిస్టులు, ఐదుగురు విచారణాధికా రులకు అవార్డులు లభించాయి. మొత్తం 2116 మంది పౌరుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా వీరిని ఎంపిక చేశారు. సిఐడి ఆధ్వర్యంలో పనిచేసే సిటి జన్ ఫీడ్ బ్యాక్ సెంటర్ పోలీసుల సామ ర్థ్యం, జవాబుదారితనం మెరుగు పరచడంలో కీలకపాత్ర వహిస్తోందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ అన్నారు. పౌరులకు పోలీసులు అందించే సేవలు నాణ్యమైనవిగా వుండాలని, ఇదే సమయంలో ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని డిజిపి కోరారు.

పోలీసు శాఖ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వుందని ఆయన తెలిపారు. ఉత్తమ అధికారులుగా అవార్డులు అం దుకున్న అధికారులను డిజిపి అభినందించడంతో పాటు భవిష్యత్తులో మరింత మె రుగైన విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఎస్‌పి శ్రీనివాస్, డిఎస్‌పి సీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోసం కాంగ్రెస్ డిఎన్ఎలో లేదు : మంత్రి రాజనర్సింహ

## టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ నేతృత్వంలో కార్యకర్తలకు మంత్రులతో ముఖాముఖి ఏర్పాటు

## 285 విన్నపాలు అందించిన కాంగ్రెస్ శ్రేణులు



బుధవారం గాంధీభవన్‌లో కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** అబద్ధాలు, మోసం కాంగ్రెస్ డిఎన్ఎలో లేదని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభమైన కార్యకర్తలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో దామోదర రాజనర్సింహ హాజరై కార్యకర్తల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అద్భుతమైన ఆలోచన చేశారని కొనియాడారు. పిసిసిఅధ్యక్షుడు మహేష్ కుమార్ సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన కారణంగా కార్యకర్తల మధ్య ప్రజల్లోకి వారంలో రెండు పర్యాయాలు మంత్రులు రావడం వల్ల పార్టీకి ప్రభుత్వాని నేరుగా అనుబంధం పెరుగుతుందని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు,అణగారిన ప్రజలు పడే ఇబ్బందులు తెలుసుకొని పాలనవిధానాలను సంస్కరించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రజలు కార్యకర్తలద్వారా ఇచ్చిన ఆర్జిలను సంబంధిత శాఖలకు తీసుకెళ్ళి పరిష్కారంకు కృషిచేస్తామని అన్నారు. ఏశాఖ విన్నపం అయినా ప్రతి శాఖకు వాటిని పంపి వాటి పరిష్కారం కోసం తన వంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. 285కు పైగా దరఖాస్తులు స్వీకరించానని దీనివల్ల పార్టీకి ప్రభుత్వానికి మంచి జరుగుతుందని అన్నారు. పార్టీ కార్యకర్తలుమాత్రమే కాదు వారు సిఫార్సు చేసినవేయని సామాన్య ప్రజల నుంచి కూడా నేరుగా విన్నపాలు తీసుకొన్నానని ఇలాంటి వేదిక ద్వారా గాంధీభవన్ నుంచి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్ పాలనను ప్రజల మధ్యకు తీసుకెళ్ళుతున్నారని ఆయన కొనియాడారు. రాత్రికి రాత్రే సమస్యలు పరిష్కారం కావని ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామని విన్నపాలు ఇచ్చిన వారికి హామి ఇచ్చారు. గతంలో పాలకులు ప్రజల సమస్యలు వినేవారు కూడా కాదని కానిఇప్పుడు మేం చాలా సమయం ఇస్తున్నామని ప్రజల సమస్యలు వినిపరిష్కరించే దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు.పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను పార్టీ గౌవరిస్తుందని అందుకోసమే గాంధీభవన్‌లో వారానికి రెండు రోజులు ప్రజావాణి కార్యక్రమం పెట్టామని ఆయన తెలిపారు. బుధవారం,శుక్రవారం ఎవరెవరు మంత్రుల పాల్గొంటారో షెడ్యూల్ కూడా ఇచ్చామని ఆయన తెలిపారు. మంత్రులకు ఇచ్చిన విన్నపాలను సంబంధిత శాఖలకు అధికారులతో పరిష్కరించడానిక కృషిచేస్తారని తెలిపారు. గాంధీభవన్‌లో ఇది నిరంతం కొనసాగుతోందని తెలిపారు. దామోదర రాజనరిసంహకు వచ్చిన విన్నపాలలో 30 అంశాలకు వెంటనే ఫోన్‌లో సమస్య పరిష్కరించారు. గాంధీ,ఉస్మానియా, పోలీస్‌స్టేషన్లకుచెందఇన ఆర్జీలపై మంత్రి ఫోన్ చేసిపరిష్కారంకు మార్గాలు చూపారు. ఆరోగ్య పరమైన సమ్యలు,జివో317, భూవివాదాలు, అక్రమకేసులు,బదిలీలు ఉద్యోగాలు,వైద్యసేవలు వంటిఫిర్యాదుల మధ్యాహ్నం మూడున్నరవరకు ఆయన గాంధీభవన్‌లో స్వీకరించారు.మొదటి రోజు విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వైద్యసేవలు అసరం ఉన్నవారు డబుల్‌బెడ్‌రూమ్, రేషన్‌కార్డులుఅనే సమస్యలపై విన్నపాలు మంత్రికి ప్రజలు అందజేశారు. మహిళలు,వికలాంగులు, గర్భిణీస్త్రీలు, తల్లులు,వృద్దులకు ప్రత్యేక ఏర్పాటు చేసి దరఖాస్తులు ప్రాధాన్యత క్రమంలో ముందుఅవకాశం ఇచ్చి విన్నపాలు తీసుకున్నారు.దరఖాస్తులుతీసుకోవడమే కాదు వారితో మాట్లాడి దామోదర రాజనర్సింహ వివరాలు నోట్ చేసుకున్నారు.ఫోన్‌లో పనులు జరిగేవాటికి ఫోన్ చేశారు. కలెక్టర్లకు ఇతర ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుమార్‌రావు, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టసాయికుమార్, భవానిరెడ్డి బండారు శ్రీకాంత్ అల్లం బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ జరగలేదంటూ పిఎసిఎస్‌కు తాళం వేసిన రైతులు

## ఆందోళన కారులకు నచ్చజెప్పిన పోలీసులు

## సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదు అంటున్న అధికారులు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాలయ రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే పలుచోట్ల కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. కొర్రీలు పెట్టి రుణమాఫీ చేయకపోవడంతో రైతులు పిఎసిఎస్‌ల, బ్యాంకు చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లకు, సంబంధిత జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. 41 మంది రైతులు రుణమాఫీ జరగలేదంటూ సహకార సంఘం అధికారుల నిర్లక్ష్యం లోపం కారణంగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టర్లు సిబ్బందిని కార్యాలయంలో లోపల ఉంచి తాళం వేసి బయట కొంతసేపు నినాదాలు చేసారు. అధికారుల లోపం కారణంగా రుణమాఫీ జరగ కుండా జాప్యం జరుగుతుందని విమర్శించారు. కొంతసేపు కార్యాలయం ముందు వాదోపవాదలు జరిగాయి. సమస్య జటిలం కాకుండా ఉండేం దుకు పోలీ సులు రంగ ప్రవేశం చేశారు. రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం రైతులను పోలీస్ స్టేషన్కు తరలించి జరిగిన సంఘటనపై పూర్వాపరాలు సేకరించారు. రుణ మాఫీ జరగకపోవటానికి కారణాలను తెలుసు కున్నారు. రైతులకు న్యాయం జరిగిలా అధికారు లతో మాట్లాడుతామని ఆందోళనలను విరమించుకోవాలని సిఐ రజిత రెడ్డి రైతులకు సూచించారు. సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదని సిఈఓ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. రైతులు గతంలో జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

# బిసి ఉద్యమం బలోపేతానికే రాజీనామా: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** బిసి ఉద్యమం బలోపేతానికి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు రాజ్యసభ ఎంపి పదవికి రాజీనామా చేసిన తర్వాత బిసిభవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు తెలిపారు. ఈఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు న్యాయం జరగాలని వివిధ పద్దతుల్లో ఉద్యమాలు చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు న్యాయం చేయడం లేదని బిసిల తరపున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బిసిల గురించి ఆలోచించి ఎంపి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు.

**ఆర్‌కృష్ణయ్యతో తీన్మార్ మల్లన్న, మల్లురవి భేటి :** ఆర్.కృష్ణయ్యను ఎంపి మల్లు రవి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు వేర్వేరుగా కలిశారు. బిసిలకు న్యాయం జరగాలని..అందుకు కాంగ్రెస్‌పార్టీ సహ కారం అందిస్తుదని కాంగ్రెస్‌లో చేరాలని కృష్ణయ్యను ఆహ్వానించారు.

# బిసి కులగణన కార్యాచరణ వెంటనే ప్రారంభించండి

## బిసి కమిషన్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



బుధవారం సచివాలయం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బిసి కమిషన్ చైర్మన్ సభ్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు25:** బిసి కులగణన కార్యాచరణ వెంటనే ప్రారంభించి వేగంగా ప్రక్రియ పూర్తి చేయాలని బీసీ కమిషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.బుధవారం సచివాలంయలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ నేతృత్వంలో బిసి కమీషన్ చైర్మన్,సభ్యులు కలిసి కులగణనకు అనుసరించాల్సిన విధివిధానాలను చర్చించారు. బిసి కులగణన ప్రక్రియను తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

అవసరమైతే ఇతర రాష్ట్రాలకు వెళ్ళి విధానాలను అధ్యయనం చేయాలని సిఎం సూచించారు. వెంటనే బిసి కులగణనకు కార్యాచరణ ప్రారంభించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. వీలైనంత త్వరాగా ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సిఎం హామీ ఇచ్చారు.

# నేడు 700 మంది ఎఇలు, 1800 లష్కర్లకు నియామక పత్రాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:** నీటిపారుదలశాఖను బలోపేతం చేసే దిశలో భాగంగా ప్రభుత్వం క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు సాంకేతిక నిపుణులకు నియామక పత్రాలను గురువారం అందజేస్తున్నది. ఎర్ర మంజిల్‌లోని జలసౌధలో ఏడువందల మంది ఎఇలకు, 1800 లష్కరులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం హర్యానాలో పర్యటిస్తున్న చామల

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** హర్యాన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. గుర్గావ్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మంట్లలో చామల నేతృత్వంలో ప్రచార కార్యక్రమాలు,సభలు ర్యాలీలు, ఇంటింటి సందర్శన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. బుధవారం బద్షాపూర్ అసెంబ్లీ నియోజవర్గంలో పోలింగ్ బూత్ కార్యకర్తలతో సమావేశమై పోలింగ్ సందర్భంగా అనుసరించాల్సి న వ్యూహాలపై చర్చించారు.

# సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌కు ఉత్తమ అవార్డు



డిజిపి జితేందర్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సైబర్ క్రైం ఎసిపి శివమారుతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణ, నేరగాళ్ల భరతం పట్టడం, బాధితుల నుంచి నేరస్తులు కాజేసిన నగదును జప్తు చేయడం, నష్టపోయిన వారికి ఆదుకోవడంలో విశేష కృషి చేసినందుకు సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ రాష్ట్రంలో ఉత్తమ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌గా ఎంపికయ్యింది. ఇందుకుగానూ డిజిపి జితేందర్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వున్న ఎసిపి శివమారుతికి ప్రశంసా పత్రాన్ని అందించారు. బుధవారం డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి ఈ పత్రాన్ని ఎసిపికి అందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ భవిష్యత్తులో సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఇదే విధంగా శ్రమించి మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఎఐజి వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# మూసీ నిర్వాసిత కుటుంబాలకు డబుల్‌బెడ్ ఇళ్లు

## మూసీరివర్ ఫ్రంట్ ఎండి దానకిషోర్ క్షేత్రస్థాయి సర్వే నివేదిక ఆధారంగా కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** మూసి రివర్ బెడ్, దాని బఫర్ జోన్‌లకు సంబంధించి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించామని, రెండు బఫర్ జోన్‌లలో సుమారు 15వేల కుటుంబాలకు గుర్తించామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ వెల్లడించారు. మూసి నది గర్భం, దాని బఫర్ జోన్‌లోని నివాస యూనిట్లలో నివసించే చాలా కుటుంబాల ప్రజలు ఆర్థికంగా పేదలు కావడంతో ఈ కుటుంబాలకు సంబంధిత జిల్లా కలెక్టర్‌ల ద్వారా మనవతా ప్రాతిపదికన జిహెచ్‌ఎంసి ప్రాంతంలో డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని ఎండి దానకిషోర్ ప్రభుత్వానికి నివేదించారు. దీనికి స్పందించిన ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూసిరివర్ బెడ్ బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగించనున్నారు.

# పేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలని కోరుకున్న పండిత్ దీన్‌దయాళ్: లక్ష్మణ్

## బిజెపి కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ జయంతి



బుధవారం బిజెపి కార్యాలయంలో దీన్‌దయాళ్ చిత్రంపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపిలు ఈటల,లక్ష్మణ్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు, పార్టీ సిద్ధాంతకర్త ఏకాత్మతా మానవతావాది ప్రవచించిన ప్రముఖ వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బిజెపి ఎండి డా.లక్ష్మణ్ అన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రవచించి పేదలకు, నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలని కోరుకున్న వ్యక్తి అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఈటలరాజేందర్, మాజీ ఎంపి బీబీ పాటిల్, మాజీమంత్రి మర్రిశశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, నేతలు జయ, ఉమారాణి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆ శ ్ యి ్ా ల క ్ ు అ న ్ ు గ ్ ు ణ ం గా నరేంద్రమోడి పనిచేస్తున్నారన్నారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలని పేదలో అంత్యంత పేదవారికి దేశ సంపద ఫలాలు అందాలని పండిత్ ఉపాధ్యాయ కలల సాకారం చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు మోసం పూరితమైనవని, ఇతత రాష్ట్రాలతో పాటు తెలంగాణ కూడా అంతేనని తేలిపోయిందన్నారు. హార్యానాలో ఏడు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ అంటే ప్రజలను మోసం చేయడమే గ్యారెంటీ అన్నారు. పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాల కోసం నిరంతరం ప్రజల్లో ఉండాలన్నారు.

# 'గేమ్ ఛేంజర్' నుంచి సెకండ్ సాంగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి విదితమే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. గేమ్ ఛేంజర్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్, సినీ లవర్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్‌ను ఇచ్చేశారు. సెప్టెంబర్ 28న సినిమా నుంచి సెకండ్ సాంగ్ రా మచ్చా మచ్చా ప్రోమో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియచేశారు. పల్లవిలోని లైన్స్ చూస్తుంటే, మ్యూజికల్ సెన్సేషల్ తమన్ నుంచి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీ పక్కా మాస్ బీట్ సాంగ్ ఆడియెన్స్‌ను అలరించబోతుందని అర్థమవుతుంది. ఈ పాటను ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ రాశారు. ఇప్పటికే గేమ్ ఛేంజర్ నుంచి వచ్చిన జరగండి జరగండి పాట ఎంత సెన్సేషన్ అయిందో అందరికీ తెలిసిందే. తాజాగా సెకండ్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకుల్లోనూ సరికొత్త ఎనర్జీనిచ్చింది. వినయ విధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్ చరణ్, కియారా అద్వానీ గేమ్ ఛేంజర్‌లో అలరించడానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ అన్నీ మావే అనే కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది గేమ్ ఛేంజర్ యూనిట్‌లో. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కిన శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా గేమ్ ఛేంజర్‌ను రూపొందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు.

# 'సత్యం సుందరం ప్రి రిలీజ్ ఈవెంట్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రి రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మస్పెషల్ గెస్ట్‌లు పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఐ లవ్ యు బ్రదర్స్. మీ ప్రేమకి థాంక్ యూ. మీరు లేకపోతే నేను లేను. ఈ ఈవెంట్‌కి స్పెషల్ గెస్ట్‌లుగా వచ్చినవిశ్వక్, ప్రశాంత్ వర్మ, సురేష్ బాబు, సునీల్‌కి అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ఇప్పుడు తెలుగు సినిమాలంటే బాహుబలి లాంటి బిగ్ స్కేల్ సినిమాలు ఐడెంటిటీ. కానీ కొన్ని రోజుల క్రితం ఇంకో ఐడెంటిటీ కూడా ఉండేది. కె.విశ్వనాథ్ సినిమాలు, పెద్దవంశి సినిమాలు, వసంత కోకిల లాంటి సినిమాలు హార్ట్‌కి క్లోజ్ అయిన ఎన్నో సినిమాలు ఇక్కడ నుంచి వచ్చాయి అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, కార్తీ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన్ని మా తెలుగు హీరో అని చెప్పుకుంటాం. సురేష్ బాబు హ్యాండ్‌తోనే నా కెరియర్ స్టార్ట్ అయింది. మా ఫేవరెట్ ప్రొడ్యూసర్ సునీల్, వారిని ఇక్కడ కలవడం చాలా ఆనందంగా ఉంది. 96 సినిమాకి నేను చాలా పెద్ద ఫ్యాన్‌ని. ఒక లవ్ స్టోరీ అయినప్పటికీ మాస్ సినిమా లెవెల్‌లో ఆ సినిమాకి విజిల్స్, అరుపులు రెస్పాన్స్ వచ్చింది అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా ఉంది. కొన్ని నెలల క్రితమే కార్తీని కలిసాను. పివిసియులో ఆయన్ని కూడా చూస్తామేమో. కథ చెప్పాను. ఆయన ఒకే చేయడమే మిగిలుంది. ప్రేమ్



కుమర్ 96 సినిమా నాకు చాలా స్పెషల్ అన్నారు. హీరోయిన్ శ్రీదివ్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సత్యం సుందరం మా టీంకే కాదు చూసే ఆడియన్స్ అందరికీ స్పెషల్ అవుతుంది. 96 కంటే ఎక్కువ మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాను. సూర్యకి ఈసినిమా చూశాకమాటలు రాలేదని విన్నాను అన్నారు. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ నాకు చాలా స్పెషల్. ఆర్య జగడం సినిమాలతో నా కెరీర్‌ని ఇక్కడే స్టార్ట్‌చేశాను. తర్వాత షిఫ్ట్ అయ్యా ను. నేను జూనియర్ ఎన్టీఆర్‌కి బిగ్ ఫ్యాన్‌ని. దేవర కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు. నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కార్తీ లైక్ ఏ ఫ్యామిలీ. వాళ్ల నాన్న మేము కలిసి వర్క్ చేశాము. కార్తీ సూర్య రానా మంచి ఫ్రెండ్స్. కార్తీ విష్ యు ఆల్‌దిబెస్ట్ అన్నారు. రాకెందు మౌళి మాట్లాడుతూ, అందరికీ హాయ్. ఈసినిమాకి సత్యం సుందరం అనే టైటిల్ ఎందుకు పెట్టామో మీరు సినిమా చూసి తెలుసుకోవాలి. అందరిక మదిలో నిలిచిపోయే సినిమా ఇది. మనసుకు నచ్చిన సినిమా ఇది. సినిమా చూసి కార్తీకి కాల్ చేసి నా ఆనందాన్ని పంచుకున్నాను. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కూడా అదే చెప్పారు. చాలా స్వీట్ అండ్ నాస్ ఫిలిం ఇది. కార్తీక్ అరవింద్ స్వామి మధ్య కెమిస్ట్రీ మైండ్ బ్లోయింగ్. ఒక జీవితాన్ని చూసిన అనుభూమిని ఇస్తుంది అన్నారు.

# 'క' సినిమా షూటింగ్ పూర్తి

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతాగోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతు



న్నారు. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నంది పాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలిన్స్‌పై రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా 'క' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుం ది. ఎన్నో అందమైన లొకేషన్స్, భారీప్రొడక్షన్ వాల్యూస్‌తో పీరియా డిక్ బ్యాక్‌డ్రాప్‌లో బ్యూటిఫుల్ ఆర్ట్ వర్క్‌తో ఈ సినిమాను అనుకున్న టైమ్‌కు పూర్తి చేయగలిగారు మూవీ టీమ్. 'క' సినిమా ఔట్ ఫుట్ పట్ల మేకర్స్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సినిమా కంటెట్‌కు మంచి బజ్ ఏర్పడిన నేపథ్యంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు 'క' సినిమా సిద్ధమవుతోంది. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక,తన్వీ రామ్.



# ప్రియాంక మోహన్‌కు సూపర్ ఛాన్స్

ఆరేళ్ల క్రితం నాని గ్యాంగ్ లీడర్‌తో టాలీవుడ్ డబ్యూ చేసి ఆ వెంటనే శర్వానంద్ శ్రీకారంలో ఛాన్స్ దక్కించుకున్నప్పటికీ ఆ రెండూ సక్సెస్ కాకపోవడంతో హీరోయిన్ ప్రియాంక మోహన్‌కు తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఎంచక్కా తమిళంఓ సెటిలైపోయింది. శివ కార్తికేయన్‌తో వరుసగా డాక్టర్, డాన్ రూపంలో రెండు హిట్లు, సూర్య లాంటి స్టార్ సరసన ఈటిలో నటించాక కెరీర్ ఊపందుకుంది. కెప్టెన్ మిల్లర్‌లో డిఫరెంట్ పాత్ర దక్కింది కానీ తమిళంలోనే ఏవరేజ్‌గా నిలిచిన ఈ సినిమా ఇతర భాషల్లో ఫ్లాపయ్యింది. కానీ సరిపోదా శనివారం లెక్కలు మార్చేసింది. రెండోసారి న్యాచురల్ నానికి జోడి కట్టడం బ్లాక్ బస్టర్ అందించింది. ఏకంగా వంద కోట్ల గ్రాసర్‌లో భాగమయ్యేలా చేసింది. ఈ చిత్రం నిర్మించిన డివివి బ్యానరే పవన్ కళ్యాణ్ ఓజీ తీస్తున్న విషయం విదితమే. ఇందులోనూ ప్రియాంక మోహనే హీరోయిన్. కాకపోతే ఇది కొంచెం ఆలస్యమయ్యేలా ఉంది. తాజాగా విశ్వక్ సేన్ సరసన నటించేందుకు ఈ శనివారం భామ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. జాతిరత్నాలు, ప్రిన్స్ ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మించబోయే మూవీలో తననే ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇంకా అధికారిక ప్రకటనరాలేదు కానీ దాదాపు కన్ఫర్మట.

# శరవేగంగా 'రాబిన్‌హుడ్' షూటింగ్

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం రాబిన్ హుడ్ ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతోంది. అయితే ఈ షూటింగ్ మధ్యలో ఓ ఇంట్రెస్టింగ్ సీన్



చోటు చేసుకోగా, దానిని నితిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ శ్రీలీల నటిస్తోంది. అయితే షూట్ మధ్యలో ఆమె తనకు నచ్చిన విధంగా ముసుగువేసుకుని, డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఇది చూసి నితిన్ అవాక్కయ్యాడు. అంతేకాకుండా ఇది మహిళా లోకం భయ్యా..చప్పట్లు కొట్టి అభినందించడం తప్ప ఏమీ చేయలేను అంటూ కామెంట్ చేశాడు. శ్రీలీల డ్యాన్స్ వేస్తున్నప్పుడు నితిన్ ఎక్స్‌ప్రెషన్స్ అభిమానులకు నవ్వులు తెప్పిస్తున్నాయి. రాబిన్‌హుడ్ చిత్ర షూటింగ్ సమయంలో శ్రీలీ అల్లరికి నితిన్ ఇంకా ఎన్నిసార్లు అవాక్కయ్యాడో అని అభిమానులు అనుకుంటున్నారు.




# 'కలి' ట్రైలర్ రిలీజ్

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు రచించి దర్శకత్వం వహిస్తున్నారు. గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. కలి మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, కలి మూవీ ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ట్రైలర్ థ్రిల్లింగ్‌గా అనిపించింది. గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. టీమ్ అంతా మంచి ఎఫర్ట్స్ పెట్టి చేశారు. విఎఫ్ఎక్స్ హై క్వాలిటీతో ఉన్నాయి. లీడ్ యాక్టర్స్ ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహా కృష్ణన్ బాగా నటించారు. డైరెక్టర్ శివ శేషు, ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ, మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అక్టోబర్ 4న కలి సినిమా థియేటర్స్‌లోకి వస్తోంది. మీరంతా ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నా. కలి మూవీ చూసేందుకు నేనూ వెయిట్ చేస్తున్నా అన్నారు. కల మూవీ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే శివరామ్ మంచి వ్యక్తిత్వం ఉన్న పర్సన్. అతని మంచితనం వల్లే ఇబ్బందులు పడుతుంటాడు. నువ్వు మంచివాడివే కానీ, కుటుంబాన్ని ఎలా చూసుకోవాలో నీకు తెలియదంటూ ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వాళ్ల పాలను తీసుకుని వెళ్లిపోతుంది. ఈ



కష్టాలతో ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమవుతాడు శివరామ్. ఆ రాత్రి అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ వ్యక్తి ఎవరు, అతను వచ్చాక శివరామ్ జీవితంలో ఎదురైన అనూహ్య ఘటనలు ఏంటి అనే అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ప్రియదర్శి వాయిస్ ఓవర్ నవ్వించింది. మనిషి పుట్టడంతోనే జీవితం అనే శత్రువును వెంటేసుకుని మరీ పుడతాడు. దాని మీద గెలిచినోడే గొప్పోడవుతాడు. ఓడినోడు మధ్యలోనే అనే డైలాగ్ కలి కథలోని సోల్‌ను చెప్పింది. అద్భుతమైన విఎఫ్ఎక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కాబోతున్నాయి. అక్టోబర్ 4వ తేదీ నుంచి కలి సినిమా థ్రిల్లింగ్ థియేట్రికల్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. నటీనటులు: ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహా కృష్ణన్, గౌతంరాజు, గుండు సుదర్శన్, కేదార్ శంకర్, మని చందన, మధుమణి తదితరులు.

# తెలుగు ఫిలిం నిర్మాతలను కలిసిన కోస్టా రిక అధికార ప్రతినిధి

కోస్టా రిక దేశ అధికార ప్రతినిధి సోఫియా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దాముని, నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్‌ని, ప్రముఖ నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు రామ్ సత్యనారాయణని కలిసి కోస్టారిక దేశంలో షూటింగ్‌లకు గల అవకాశాలని వివరించారు. అనుమతులు అన్ని సింగిల్ విండో విధానంలో ఇస్తామని పన్ను రాయితీలు కల్పిస్తామని తెలియచేసారు. నిర్మాతలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వారిని కలిసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలియచేశారు. పలువురు నిర్మాతలు పాల్గొన్ని సోఫియాతో సందేహాలు నివృత్తి చేసుకొన్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు ఫిలిం నిర్మాతల మండలి తరపున, ప్రముఖ నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, రామ్ సత్యనారాయణ, సోఫియాని సన్మానించారు. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ మనోహర్ రెడ్డి, పలువురు నిర్మాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోఫియా సలాస్ అంతర్జాతీయ సహకారంలో తగినంత అనుభవం ఉన్న కోస్టారికన్ న్యాయవాది. ఆమె యూనివర్శిటీ ఆఫ్ కోస్టారిక నుంచి లా డిగ్రీని, యూనివర్శిటీ ఆఫ్ ఎసెక్స్ నుంచి మానవ హక్కుల ఇంటర్ డిసిప్లినరీ మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు. సహాయం, రక్షణతో సహా అనేక రకాల సమస్యలపై అంతర్జాతీయ యుఎస్ సంస్థలతో హానికర పరిస్థితుల్లో వలసదారులు, పురోగతిని వేగవంతం చేయడానికి దేశాలకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు స్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధన దిశగా 10 సంవత్సరాలకు పైగా స్థానికంగా, అంతర్జాతీయంగా పనిచేశారు. విదేశీ వ్యవహారాల, మంత్రిత్వ శాఖతో కోస్టారికా రాయబార కార్యాలయంలో మంత్రి సలహాదారుగా, కాన్సుల్ జనరల్‌గా పనిచేశారు. అక్టోబర్ 2021లో భారతదేశంలోని న్యూ ఢిల్లీలోని కోస్టారికా రాయబార కార్యాలయం డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, కాన్సుల్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు.



# తల్లికి పునర్జన్మ ఇచ్చింది !



వైభవికి చేతన జన్మనిస్తే.. ఆమెకు పునర్జన్మనిచ్చింది వైభవి. అదెలాగంటారా.. కర్ణాటకలో ఓ ఆటో ప్రమాదంలో తల్లిని కాపాడింది వైభవి. పన్నెండేళ్ల ఆ చిన్నారి అంత పెద్ద ఆటోను అమాంతం పైకి లేపి కింద పడిని అమ్మను రక్షించిన ఆ సాహస దృశ్యం వైరల్ అయ్యింది. మంగళూరు పరిసరాల్లో కిన్నిగోళికి చెందిన వైభవి ఏడో తరగతి చదువుతోంది. వైభవిని అమ్మ చేతన బైక్‌పై ట్యూషన్ సెంటర్ దగ్గర దించి తర్వాత తీసుకెళ్తుంటుంది. ఓ రోజు సాయంత్రం రోడ్డుకు అవతల బైక్ నిలిపి.. వైభవిని తీసుకువెళ్లడానికి చేతన రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన ఆటో ఢీకొంది. కళ్లముందే అమ్మ ఆటో కింద పడిపోవటంతో ఎవరి సాయం కోసం ఎదురుచూడకుండా పరుగున వచ్చింది వైభవి. ఆటోలోపల ముగ్గురున్నా తన బలమంతా ఉపయోగించి పైకెత్తి అమ్మను రక్షించింది. కానీ దెబ్బలు బలంగా తగలటంతో లేవలేని స్థితిలో ఉన్న అమ్మను పైకిలేపుతూ గట్టిగా అరిచింది వైభవి. ఆ వెంటనే చుట్టపక్కలున్నవారు స్పందించి ఆమెను



ఆస్పత్రిలో చేర్పించారు. వైభవి ఏ మాత్రం ఆలస్యం చేసినా ఆటో కింద ఉన్న చేతనకు మరింత బలమైన గాయాలు అయ్యేవే. ప్రాణాలతో బయటపడిన చేతన ఆస్పత్రిలో కోలుకుంటోంది. దాదాపు 500 కిలోల బరువుండే ఆటోను 30 కిలోలు కూడా లేని వైభవి పైకి ఎత్తింది. ఆ క్షణంలో అమ్మని కాపాడాలన్న ఆత్రుతే తప్ప ఆటోను ఎత్తగలనా లేదా అని ఆలోచించలేదు అని చెబుతోంది వైభవి. రవీంద్రచారి, చేతనల ఇద్దరు కూతుళ్లలో వైభవి చిన్నది. రవీంద్ర భవన నిర్మాణ కార్మికుడిగా, చేతన టైలర్‌గా పనిచేస్తుంటారు. ఆ రోజు సాయంత్రం రవీంద్ర కూడా బైక్‌మీద వచ్చి రోడ్డుకు అవతలివైపు నిల్చొన్నారు. అంతలో ఈ ప్రమాదం జరిగింది. రవీంద్ర రోడ్డు దాటే లోపలే తన తల్లిని కాపాడింది వైభవి. ఆమె సాహస దృశ్యాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ఆదుకోవాల్సినవారు మొబైళ్లలో వాటిని చిత్రీకరిస్తుంటారు. కానీ వైభవి ఎవరి సాయం కోరకుండా ఎంతో ధైర్యంగా ముందుకు వచ్చి సమాజానికి ఓ సందేశాన్నిచ్చింది. ఇలాంటి సంఘటనల్లో సమయం ఎంతో విలువైనది. మానవత్వాన్ని మరవద్దని చెప్పారు.

# ఓటమిని సవాలుగా తీసుకుని..



**హీరోయిన్లకు అభిమానులు ఉండటం సాధారణమే! కానీ తమ పనితీరులో.. ఆకట్టుకునే మాటలతోనూ కొందరు అధికారిణులు ఆ తరహా గుర్తింపును తెచ్చుకుంటారు. అలాంటి ఐపిఎస్ అధికారిణే ఆష్నా చౌధురి. అయితే ఆమె అభిమానులను సంపా దించుకుని ఐపిఎస్ అయ్యారు. ఆ తరవాత మరింత మంది ఫాలోవర్లను పెంచుకున్నారు. వైరల్ అవుతోన్న ఆమె కథేంటంటే..**


డిగ్రీ పూర్తయిన అమ్మాయి. అందరిలాగే కార్పొరేట్ కొలువు కోసం ప్రయత్నించింది. ఇంటర్వ్యూ వరకూ వెళ్లలేదు. ఆ తరవాతా ఇదే పరిస్థితి. ఇక ఇది మనవల్ల కాదు.. సివిల్స్‌నే ప్రయత్నిద్దామనుకున్నారట ఆష్నా. ఆ విషయమే ఇంట్లో చెప్పినప్పుడు వాళ్లమ్మ షాక్ అయ్యారట. దుందుడుకు మనస్తత్వం ఉన్న అమ్మాయి. అంత ఓపికగా ఎక్కడ సన్నద్ధమవుతుందన్నది తల్లి అభిప్రాయం. సందేహిస్తూనే ప్రోత్సహించారు. వీళ్లది ఉత్తర్‌ప్రదేశ్‌లోని పిల్ఖువా అనే చిన్న ఊరు. నాన్న డాక్టర్ అజిత్ చౌధురి ప్రొఫెసర్. అమ్మ ఇందూ సింగ్. మొదట్నుంచీ ఆష్నా మంచి విద్యార్థి. ఇంట్లో అంతా బాగా చదువుకున్న వాళ్లే. దీంతో ఈమె కూడా ఏ ప్రొఫెసరో, రిసెర్చరో అవుతుంది అనుకున్నారంతా. హ్యుమానిటీస్‌లో ఇంటర్ పూర్తయ్యాక ఢిల్లీ లేడీ శ్రీరామ్ కాలేజ్ నుంచి ఇంగ్లిష్ లిటరేచర్‌లో డిగ్రీకి చేరారు. సామాజిక సేవపైనా ఆష్నాకి ఆసక్తి. దీంతో పేద పిల్లలకు విద్యావకాశాలను అందించే ఓ ఎన్‌జిఓలో చేరి, మరెన్నో సేవా కార్యక్రమాలనీ చేపట్టారు. చదువు, సేవలో పడి నిశ్శబ్దంగా జీవితం సాగించాలనుకునే తీరు కాదు ఆవిడది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. కొత్త ఫ్యాషన్‌లు, తను విహారానికి వెళ్లిన ప్రాంతాల గురించీ పంచుకుంటూ ఉంటారు. అలా అభిమానులు వచ్చారు. అందానికి అందం, మంచి ఎత్తు.. ఇంకేం కొన్ని సంస్థలకు మోడలింగ్ అవకాశాలిచ్చాయి.



**రెండున్నర మార్కులతో చేజారింది...** సివిల్స్ నిర్ణయం తీసుకున్నాక మోడలింగ్‌ని పక్కన పెట్టారు. సొంతంగా సన్నద్ధమై 2019లో సివిల్స్ రాస్తే.. ప్రిలిమ్స్‌లోనే పోయింది. ఆ సమయంలో దీనికీ పనికిరానా అని బాధపడ్డారట ఆష్నా. ఇంట్లోవాళ్లూ దీన్ని వదిలేస్తారనే అనుకున్నారు. కానీ ఒక్క ప్రయత్నానికే ఎందుకు వెనుదిరగాలి అనుకుని రెండోసారి రాస్తే 2.5 మార్కులతో ప్రిలిమ్స్‌లోనే మళ్లీ చేజారింది. ఈసారామె దిగులుపడలేదు. తక్కువ మార్కులతో పోయిందంటే నేను సరైన మార్గంలో పోతున్నట్టేగా అనుకుని ఉత్సాహంగా ప్రయత్నించి 2022లో ఏకంగా 116వ ర్యాంకు తెచ్చుకున్నారు. ఓవైపు ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ చేస్తేనే సివిల్స్‌కి సన్నద్ధమయ్యారు. అదీ ఎలాంటి కోచింగ్ లేకుండా! అలాగని ఆ సమయంలో తన అభిరుచి అయిన విహారాలను పక్కన పెట్టలేదు. సన్నద్ధత మధ్యలో విరామాలు తీసుకుని మరీ వెళ్లిచ్చేవారు. ఆ వివరాలతోపాటు స్ఫూర్తినింపే అంశాలనూ ఇన్‌స్టాలో పంచుకునేవారు. అలా ఫాలోవర్లు పెరిగారు.

**తిరస్కరించిన చోటే...** ఉద్యోగం కోసమని జోష్ టాక్స్‌కి వెళితే తిరస్కరించారు. ఉద్యోగానికి వెళ్లిన అదే చోటుకి అతిథిగా వెళ్లి నా కథ ద్వారా ఇతరుల్లో స్ఫూర్తిని నింపా. అందుకే ఓటమికి ఎప్పుడూ భయపడొద్దు. దాన్నో సవాలుగా తీసకోండి. పొరపాట్ల నుంచే పాఠాలు నేర్చుకుని తిరిగి ప్రయత్నించండి. గెలుపు తప్పక అనుసరిస్తుంది. అనే ఆష్నా తన సివిల్స్ ప్రయాణం, సన్నద్ధత, అనుసరించిన వ్యూహాల వివరాలను ఇన్‌స్టా, యూట్యూబ్‌ల్లో పంచుకుంటూ ఉంటారు. స్ఫూర్తి కలిగించే మాటలతో హాళ్లలో ధైర్యాన్నీ నింపుతుంటారు. అందుకే ఆవిడ ఇన్‌స్టాకి 2.7 లక్షలకుపైగా ఫాలోవర్లున్నారు. చిన్న పట్టణం నుంచి వచ్చిన అమ్మాయి.. వరుస వైఫల్యాలను దాటింది. సవాళ్లను ఇష్టంగా దాటి కష్టమనుకున్న ప్రయాణంలో గెలిచి చూపింది. మరి అలాంటి కథ స్ఫూర్తిదాయకమే కదా.. అందుకే ఆమె ప్రయాణం ఎంతోమందిని ఆకర్షిస్తోంది.

# ముత్యాలు యాంటిలుక్‌లో..














ముత్యాల మెరుపూ, దానితో రెట్టింపయ్యే సొగసూ చూసి మురిసిపోని మగువలుండరంటే అతిశయోక్తి కాదేమో! అమ్మమ్మలూ, వారి అమ్మమ్మల కాలం నాటి నుంచే ముత్యాల నగల హవాఉన్నా.. ఏటికేడు యువతరాన్ని ఆకట్టుకోవడానికి కొత్తందాలను చుట్టుకుని వచ్చేస్తుంటాయివి. అందుకే, అవి అంతగా ఆడపిల్లలకు దగ్గరైపోయాయి. మరి ఇప్పుడేంటి ప్రత్యేకత అంటారా? ఇప్పుడివి బూడిదరంగులో మెరిసిపోతూ యాంటిలుక్‌లో అదరగొట్టేస్తున్నాయి. సాధారనంగా ముత్యాలంటే పాల మీగడ రంగులో ఉంటాయనుకునేవారే ఎక్కువ. కానీ, వీటిల్లోనూ ఎ న్నెన్నో ఛాయలుంటాయి.కానీ, అంతా వాటిని అరుదుగానే వాడుతుంటారు.కానీ, ఈ గ్రేమూన్‌షైన్ పెరల్స్‌ని ఇండియన్ యాంటికన పెండెంట్స్, గోల్డెన్ డిజైన్‌తో ఇవిడ్చిన గొలుసులు, హారాల్ని మాత్రం తెగ ఇష్టపడుతున్నారు. కుందన్లు, పచ్చలు, పోల్కీలతో రూపొందించిన కొన్ని డిజైన్లు ఇవి..ఓ సారి ఇటు చూడండి. మీకూ నచ్చేయొచ్చు.









# అల్పాహారంతోనే ఆనందమట !



పిల్లలు పొద్దున్నే కడుపునిండా తిని బడికెళ్లాలని అందరం కోరుకుంటాం. కానీ ఆలస్యంగా నిద్రలేవడమో, సమయానికి వంట పూర్తికాకపోవడమో.. ఇలా పలు కారణాల వల్ల అది అన్ని రోజులూ సాధ్యంకాకపోవచ్చు. పిల్లలు తినలేదని యువదంపతులు బాధపడుతుంటే కొందరు పెద్దవాళ్లు మా చిన్నప్పుడు టిఫిన్ తినే అలవాట్లు లేవు. సూర్యుడు నడినెత్తికొచ్చాకే ఓ ముద్ద తినేవాళ్లం అంటారు. ఇంకొందరేమో అసలు చాలా దేశాల్లో టిఫిన్ తినే అలవాటే లేదు. తెలుసా! అనేస్తారు. ఇలాంటి అపోహలపైనే సరికొత్త పరిశోధన చేశారు ఇంగ్లండు ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ, మెక్సికో యూనివర్సిదాద్ ది లాస్ అమెరికాస్ సంస్థల శాస్త్రవేత్తలు, ఇందుకోసం 42 దేశాల్లోని, లక్షన్నర మంది 10-17 ఏళ్ల మధ్య ఉన్న విద్యార్థుల ఆహారపుటలవాట్లనీ వాళ్ల మానసికస్థితుల్నీ పరిశీలించారు. అందర్నీ చూశాక బ్రేక్‌ఫాస్ట్ తినకున్నా అన్ని పనులూ చురుగ్గా చేసే పిల్లలున్నారు. కానీ వాళ్లలో మానసికానందం లేదు. సదా చిరునవ్వు చిందించే తత్వం కనిపించదు. అదే అల్పాహారం తినేవాళ్లలో ఆ ఆనందంపాలు ఎక్కువ. సహనం కూడా మెండుగా ఉంటోంది. బ్రేక్‌ఫాస్ట్ తిననివాళ్లతో పోలిస్తే వీళ్లు మానవ సంబంధాల్లోనూ రాణిస్తున్నారు అని తేల్చారు శాస్త్రవేత్తలు. కాబట్టి, పక్కవాళ్ల మాటలు పట్టించుకోకుండా పిల్లలు అల్పాహారం తినడం తప్పనిసరి చేయమంటున్నారు.

## చెలి చిట్కా

పసి పిల్లలకు అజీర్తిచేసి కడుపు ఉబ్బరంగ బాధపడుతుంటే తమల పాకులను (1 నుంచి 10) వెచ్చచేసి ఉదరం మీద వేస్తే సాఫీగా విరోచనం అవుతుంది.

# కొంచెం తీపి.. కొంచెం కారం




కొందరికి తీపి ఇష్టం. ఇంకొందరికి కారం ఇష్టం రెండూ కాకుండా కాస్త తియ్యగా కాస్త కారంగా ఉంటే పిల్లలకు బాగా నచ్చుతాయి. ముఖ్యంగా వేసవి సెలవుల్లో ఖాళీ దొరికి.. చిరుతిళ్ల మీదికి ధ్యాసపోతుంటుంది కదా! అలాంటప్పుడు చేయడానికి 'మష్రుమ్ లాలిపాప్స్' చాలా బాగుంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.

**కావలసినవి :** పుట్టగొడుగులు-15, మైదా-కప్పు, ధనియాల పొడి-చెంచా, పసుపు-పావు చెంచా, ఛాట్ మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్-టేబుల్‌స్పూన్ చొప్పున, మిరియాలపొడి-అర టేబుల్ స్పూన్, మొక్కజొన్నపిండి-2 టేబుల్‌స్పూన్లు, బ్రెడ్ పొడి, ఓట్స్ పొడర్-అర కప్పు చొప్పున, ఉప్పు-రుచికి తగినంత, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ముందుగా పుట్టగొడుగులను కడిగి, 5 నిమిషాలు వేడి నీళ్లలో ఉంచి, ఆ నీళ్లు తీసేసి పక్కనుంచాలి. ఓ వెడల్పాటి గిన్నెలో మైదా, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, ఛాట్ మసాలా, ధనియాల పొడి, పసుపు, మిరియాల పొడి వేసి, తగినన్ని నీళ్లతో పేస్ట్‌లా కలపాలి. ఇది మరీ చిక్కగా, మరీ జారుగా ఉండకూడదు. ఇలా మైదా మ్యారినేషన్ సిద్ధం చేసుకోవాలి. మరో గిన్నెలో మొక్కజొన్నపిండి, బ్రెడ్ పొడర్, ఓట్స్ పొడి వేసి కలపాలి. కడాయిలో నూనె కాగనిచ్చి.. ఒక్కో పుట్టగొడుగును పుల్లకు (టూత్ పిక్ వంటిది) గుచ్చి.. మైదాపిండిలో ముంచి తీసి, బ్రెడ్‌పొడి మిశ్రమంలో పొర్లించిన తర్వాత నూనెలో వేయించాలి. అంతే పుట్టగొడుగుల లాలిపాప్స్ రెడీ. వేడివేడిగా టొమాటో సాస్ లేదా చిల్లీసాస్‌తో తిని ఆనందించండి.

# ఒత్తిడిని తగ్గించుకోండి..

## వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నేను ఒక మల్టీనేషనల్ కంపెనీలో మేనేజరుగా పని చేస్తున్నాను. నెలకు రెండు లక్షల జీతం వస్తోంది నా వయస్సు 35 సంవత్సరాలు. బిటెక్, ఎంబిఎ, చదివాను. మావారు కూడ మరొక కంపెనీలో సాఫ్ట్‌వేరు. ఇంజనీరుగా ఉన్నారు. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. మా బంధువులు అందరూ మమ్మల్ని అదృష్ట వంతులంటూ ప్రశంసిస్తుంటారు. అయితే నన్ను ఆకలి సమస్య వెంటాడుతోంది. పేదవారికి అన్నం దొరక్క ఆకలి వేస్తుంది. అంటే అర్థం ఉంది. అన్ని సౌకర్యాలు ఉండి, కోరింది తినగలిగిన స్థితిలో ఉన్నా నాకు అతిగా ఆకలివేయడం ఆశ్చర్యంగా ఉంది. కడుపు నిండాతిన్నప్పటికి తిన్న అర్థగంటకే ఆకలివేస్తుంది. ఏదో ఒకటి తినాలనిపిస్తుంది. ఇంటిలో ఉన్న సమయంలో ఫ్రిజ్‌లో ఉన్న ఏదో ఒకటి తీసుకుని తింటుంటాను. ఆఫీసుకు వెళ్లే సమయంలో కూడా తినడానికి చిరుతిళ్లు స్వీట్లు తీసుకుని వెళుతుంటాను. గత ఆరు నెలల్లో 10 కిలోల బరువు పెరిగాను. దీనివల్ల మెట్లు ఎక్కే సమయంలో ఆయాసం వస్తోంది. రాత్రుల్లో సరిగా నిద్రపట్టడం లేదు. ఆఫీసులో బద్ధకంగా ఉంటోంది. నా పనితనంకూడా మందగిస్తోంది. ఈ పరిస్థితి నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, బెంగళూరు.**



**జవాబు :** అమ్మా అతిగా ఆకలి వేయడానికి కొన్ని మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు కారణం నిద్రలేమి మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వల్ల కొందరిలో ఆకలి ఎక్కువగా ఉంటుంది. అలాగే బులీమియా అన్న మానసిక రుగ్మత ఉన్న వారు అతిగా తింటుంటారు. మధుమేహం ఉన్నావారు స్టెరాయిడ్లు వాడే వారిలోను ఆకలి ఎక్కువగా ఉంటే అవకాశాలు ఉన్నాయి. సెక్స్ హార్మోన్లలో మార్పులు, ఈస్ట్రోజెన్ తగ్గడం వల్ల కూడ ఈ సమస్య తలెత్తుతుంది. ఒత్తిడి వల్ల విడుదల అయ్యే కార్టిసాల్ ఎక్కువ అయినా తినాలన్న తపన పెరుగుతుంది. అయితే మీ వయస్సు 35 సంవత్సరాలు కాబట్టి శారీరక రుగ్మతలు ఉండక పోవచ్చు. మేనేజరుగా పని చేస్తున్నందున ఒత్తిడి పెరిగి ఈ సమస్య ఉత్పన్నం అయి ఉంటుంది. కాబట్టి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. ఒత్తిళ్ళ నిర్వహణపై దృష్టిపెట్టండి. సమతుల ఆహారం సరైన వ్యాయామం సరిపడా నిద్రపోయేందుకు ప్రయత్నించండి.

# భక్తుని కోరిక



ఆధ్యాత్మికం



**సాయిబాబా మహా సమాధి** చెందక పూర్వము తనకును, నాందేడ్ మౌలానాకును అభేదమని నాందేడ్‌కు చెందిన తరంజీ వాడియాకు నిదర్శన పూర్వకముగా తెలిపారు. సాయిమహా సమాధి చెందారు. అయితే సాయికి ఇతర సత్పురుషులకును అభేదము అట్లేయుండునా? భిన్నముగా ఉండునా? అన్న ప్రశ్న ఉదయించును. దీనిని తనకు జరిగిన అనుభవ పూర్వకముగా రేగే జూన్ 11, 1936న వెల్లడించాడు. ఈ సంఘటన 1928వ సంవత్సరములో రేగేకు జరిగినది.

రేగే తీర్థ యాత్రలు చేయుచూ దక్షిణేశ్వరమునకు వెళ్లాడు. అది రామకృష్ణ ధ్యాస భూమి. ఆయన పరమహంసగా రూపొందిన స్థలము. రేగేకు అక్కడున్న రాంలాలా విగ్రహాన్ని చూద్దామని కోరిక మిక్కుటముగా నున్నది. రాంలాలా లేదా బాల రామచంద్రుడు అనేది ముద్దులొలుకు నొక చిన్న లోహ మ్రుగహము. జటాధారి అనువారు రాంలాలాను పసిబిడ్డ వలె సాకుతూ రామ దర్శనాన్ని పొందిన భాగ్యశాలి. ఆ జటాధారి ఆ రాంలాలాను రామకృష్ణులకు అప్పగించారు. ఇక రామకృష్ణులకు రాంలాలా తోటే లోకము. ఉపాసనా దైవమును. ఒక రోజు రూంలాలా ఏదో తినాలని మొండికేశాడు. రామకృష్ణులు పొట్టుతీయని అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తిని రాంలాలా నాలుక గీరుకు పోయింది.

అది చూచి రామకృష్ణులు పడిన బాధ వర్ణనాతీతం. అయో! తల్లి కౌసల్య వెన్న, మీగడలను పెట్టే నీ నోటిలోనికి మోటు పదార్థాన్ని పెట్టాను గదా! తండ్రీ ! అని రామకృష్ణులు విల విలలాడి పోయాడు. రాంలాలా ఒక చిన్న లోహ విగ్రహమా? చూచు వారలకదియే. కాని సజీవ చిన్ని రాముడే రామకృష్ణులకు, అట్టి రాంలాలాను తనివితీరా చూద్దామని రేగే కోరిక. రాంలాలా విగ్రహమును చూపమని గైడును కోరగా ఒక పెద్ద విగ్రహమును చూపి అదే రాంలాలా అని వాదించెను. రేగే మనస్సు బాధ పడెను. అంతలోని ఒక పూజారి వచ్చి దక్కను ప్రాంతము నుండి వచ్చినది ఎవరు? అని అడిగి రేగేకు రాంలాలాను చూపెను. తనకు అంతకు ముందు రాత్రి స్వప్నములో దక్కను ప్రాంతము నుండి వచ్చినతనికి అన్నీ దగ్గర ఉండి చూపమని ఆదేశము వచ్చినదని తెలిపి రేగేకు అన్నీ దగ్గర ఉండి చూపించెను. స్వప్నములో ఆదేశించినది రామకృష్ణ పరమహంసా? కావచ్చును. సాయిబాబానా?కావచ్చును. ఎవరైనను ఒకటియే గదా! భక్తుని కోరిక మహనీయులకు సంతసము గదా!

**- యం.పి.సాయినాథ్**

# భారత్, బంగ్లా టెస్ట్‌కు బ్రేక్?



## 27 నుండి రెండో టెస్ట్ మ్యాచ్

## ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరిక

**ఢిల్లీ:** భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్ మ్యాచ్ సిరీస్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది. రెండో టెస్ట్ మ్యాచ్ కాన్పూర్ వేదికగా జరగనున్న నేపథ్యంలో అక్కడ ఐదు రోజుల పాటు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రస్తుతం రెండు టెస్ట్ మ్యాచ్‌ల క్రికెట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా చెన్నైలోని చెపాక్ మైదానంలో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఇరు జట్ల మధ్య తదుపరి రెండో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 27వ తేదీన కాన్పూర్ లోని గ్రీన్ పార్క్ స్టేడియం వేదికగా జరగనుంది. వచ్చే ఏడాది 2025లో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పరంగా ఈ సిరీస్‌లోని ఈ మ్యాచ్ టీమిండియాకు చాలా కీలకమైంది. కానీ భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్‌లో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండో టెస్ట్ తొలి రోజు ఈ నెల 27వ తేదీ వర్షం కురిసే ఛాన్స్ ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలో మొదటి రోజు వర్షం పడే అవకాశం 92 శాతం ఉందని, ఇది టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటపై ప్రభావం చూపుతుందని వెల్లడించింది. దీంతో పాటు, రెండో రోజు కూడా వర్షం కురిసే వీలుందని తెలిపింది. ఇలా ఈ రెండో టెస్ట్ సిరీస్ జరగబోయే ఐదు రోజుల వరకూ వర్ష సూచనలను ప్రకటించింది. దీని ప్రకారం మ్యాచ్ మొదటి రోజు 27వ తేదీన 92 శాతం వర్షం పడే ఛాన్స్ ఉండగా, రెండో రోజు 28న 49 శాతం, మూడో రోజు 29న 65 శాతం, నాల్గవ రోజు 30వ తేదీన 56 శాతం, ఐదవ రోజు అక్టోబరు 1వ తేదీన 3 శాతం వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. దీంతో మ్యాచ్ నిర్వాహకులు ఒక వేళ వర్షం కురిసినట్లయితే మ్యాచ్‌కు అంతరాయం లేకుండా చూసేందుకు ఏర్పాట్లు చేసే దిశగా దృష్టి సారించారు. ఈ విధంగానే ఇటీవల గ్రేటర్ నోయిడాలో ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య ఐదు రోజుల పాటు జరగాల్సిన ఏకైక టెస్ట్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క రోజు కూడా టాస్ పడ లేదు. ఐదో రోజు కూడా ఒక్క బంతి కూడా ఆడే పరిస్థితి లేకపోవడంతో ఈ టెస్ట్ మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇప్పుడు మళ్లీ ఇదే పరిస్థితి కన్పూర్‌లో ఎదురయ్యే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రెండో టెస్టు మ్యాచ్‌కు టీమిండియాలో రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ధృవ్ జురెల్ (వికెటన కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యశ్ దయాల్ ఉన్నారు. ఇక బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హసన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్, మెహందీ హసన్ మిరాజ్, తైజులన ఇస్లాం, నయీమ్ హసన్, నహీద్ రాణా, హసన్ మహమూద్, తస్కిన్, సయ్యద్ ఖలీద్ అహ్మద్, జాకీర్ అలీ ఉన్నారు.




## హాంగ్జౌ ఓపెన్ టోర్నీ టైటిల్ భారత్ సొంతం

**ఢిల్లీ:** హాంగ్జౌ ఓపెన్ టెన్నిస్ టోర్నీ టైటల్ భారత్ సొంతం అయింది. దీంతో భారత్ టెన్నిస్ ప్లేయర్ విజయ్ సుందర్ ప్రశాంత్ తన కెరీర్‌లో గొప్ప విజయాన్ని అందుకున్నట్లుయింది. 19 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ తన కెరీర్‌లో తొలి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.చైనాలో ముగిసిన హాంగ్జౌ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత్‌లో తమిళనాడుకు చెందిన ప్లేయర్ 37 ఏళ్ల జీవన్ నెడుం జెళియన్‌తో కలసి విజయ్ సుందర్ ప్రశాంత్ పురుషుల డబుల్స్ విభాగంలో టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఒక గంటా 49 నిముషాల పాటు జరిగిన ఫైనల్లో విజయ్-జీవన్ ద్వయం 4-6, 7-6 (7/5), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కాన్‌స్టన్‌టిన్ ఫ్రాంట్‌జెన్-హెండ్రిక్ జెబెన్స్ జోడీని ఓడించింది. టైటిల్ దక్కించుకున్న నేపథ్యంలో విజయ్-జీవన్‌లకు 52,880 డాలర్లు (44 లక్షల 22 వేల రూపాయాలు) ప్రైజ్‌మనీతో పాటు, 250 ర్యాకింగ్ పాయింట్లు లభిచాయి. టైటిల్ గెలిచే క్రమంలో రెండో సీడ్, మూడో సీడ్ జోడీలను విజయ్-జీవన్ జోడీ పరాజయం పాల్చేయడం గమనార్హం. 35 ఏళ్ల జీవన్‌కు ఇది రెండో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 2017లో రోహన్ బోపన్నతో కలిసి జవన్ చెన్నై ఓపెన్ టైటిల్‌ను సాధించాడు.

## ప్రపంచకప్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు కాంస్యం

**ఢిల్లీ:** స్విట్జర్లాండ్‌లో జరిగిన రేసింగ్‌లో భారత్‌కు కాంస్య పతకం లభించింది. భారత్ తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు చెందిన టీమ్ కాంస్య పతకాన్ని సాధించింది. భారత్ ఫస్ట్ ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు అయిన ఇండీ రేసింగ్ అరంగేట్రం సీజన్‌లోనే కాంస్య పతకం సాధించి సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌కు చెందని ఇండీ రేసింగ్ టీమ్ స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానాలో జరిగినఎఫ్ఐఎం-ఈ ప్రపంచ కప్ లో 479పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. నార్వేకు చెందిన బొనెల్ రేసింగ్ జట్టు విజేతగా నిలిచి స్వర్ణ పతకాన్ని కైవలసం చేసుకోగా, జపాన్‌హోండా జట్టు రెండోస్థానం దక్కించుకుని రజత పతాక్ని సొంతం చేసుకుంది.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన రోహిత్, కోహ్లీ స్థానాలు

**ఢిల్లీ:** టెస్టు ర్యాకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ర్యాంకులు భారీగా పడిపోయాయి. ర్యాంకింగ్స్ జాబితాలో ఈ ఇరువురు తలో ఐదు స్థానాలను కోల్పోయారు. ఇదే సమయంలో యశస్వి, గిల్ ర్యాంకులు మెరుగుపడ్డాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. బంగ్లాదేశ్ తొలి టెస్టు మ్యాచ్‌లో చెలరేగిన శుభ్‌మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ భారీగా ర్యాంకులు మెరుగుపర్చుకుని పాయింట్ల పట్టికలో 14, 72 స్థానాలకు చేరుకున్నారు. రిషబ్ పంత్ కూడా తన రేటింగ్ పాయింట్లను మెరుగుపరుచకుని ఆరో స్థానాన్ని కాపాడుకున్నాడు. మరోపక్క రోహిత్, కోహ్లీ గత ర్యాంకింగ్‌లను అధిక మించ లేదు సరికదా, కనీసం వాటిని నిలబెట్టు కోలేకపోయారు. మరింత దారుణంగా ర్యాంకులు దిగజార్చుకున్నారు. గత వారం ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ వారం ర్యాంకింగ్స్‌లో తలో ఐదు స్థానాలు కోల్పోయి 10, 12 స్థానాలకు దిగజారారు. జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టీవ్ స్మిత్, యశస్వీ జైస్వాల్ టాప్-5 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానిక వస్తే న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 9 వికెట్లు తీసిన లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానానికి చేరాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన రవీంద్ర జడేజా ఓ స్థానం మెరుగుపర్చుకుని ఆరో స్థానానికి ఎగబాకగా, శ్విన్, బుమ్రా మొదటి రెండు స్థానాలను పదిలం చేసుకున్నారు. లంకతో టెస్టులో రాణించిన న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 10 స్థానాలు మెరుగుపర్చుకున 25వ స్థానానికి చేరుకోగా, అదే టెస్టులో రాణించిన కివీస్ పేసర్ విలియమ్స్ ఓరూర్కే 10 స్థానాలు మెరుగుపర్చుకుని 41 ప్లేస్‌కు చేరాడు. టెస్టు ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ టాప్-2గా కొనసాగుతుండగా, అక్షర్ పటేల్ ఆరో స్థానంలో నిలిచాడు.

## ఆసీస్‌పై ఇంగ్లండ్ విక్టరీ

### 46 పరుగులతో విజయం



**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడవ వన్డేలో ఇంగ్లండ్ 6 పరుగుల తేడాతో విజయం సాదించింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఈ గెలుపును రిఫరీ ప్రకటించాడు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని 2-1కి ఇంగ్లండ్ తగ్గించినట్లయింది. మూడవ వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 60 పరుగులు, గ్రీన్ 42 పరుగులు, అలెక్స్ క్యారీ 77 పరుగులు, మ్యాక్స్‌వెల్ 30 పరుగులు, హార్డీ 44 పరుగులు చేశారు. ఆ తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఓ దశలో 11 పరుగులకే 2 వికెట్లను కోల్పోయింది. అయితే ఆ సమయంలో క్రీజ్‌లోకి దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. 94 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అయితే వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. కానీ అప్పటికే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఇంగ్లండ్ విక్టరీ ఖాయమైంది. 37.4 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 254 పరుగులు చేసిన ఇంగ్లండ్ 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్రూక్స్ 110 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో విల్ జాక్స్ 84 పరుగులు, లివింగ్‌స్టోన్ 33 పరుగులు చేశారు.

# వాణిజ్యం

## ‘మేకిన్ ఇండియా’కు పదేళ్లు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమం అమలు కారణంగా విదేశాల నుంచి మొబైల్ దిగుమతులు 85శాతం తగ్గాయని వెల్లడించారు. దీంతో పాటు తయారీ ఉద్యోగాలు పుంజుకున్నాయని తెలిపారు. మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించక ముందు అంటే 2024-15లో మొబైల్ దిగుమతులు రూ.48,609 కోట్లుగా ఉండేవి. 2023-24 నాటికి ఆ విలువ రూ.7,665 కోట్లకు తగ్గాయని కేంద్ర మంత్రి తెలిపారు. 2022-24 మధ్య కాలంలో తయారీ రంగంలో ఉద్యోగాలు 200శాతం పెరిగాయన్నారు. దేశంలో ఉన్న మొబైల్స్‌లో 99శాతం భారత్‌లో తయారు చేసినవే అని ఆయన అన్నారు. 2024లో నరేంద్ర మోడీ మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశీయ తయారీరంగంలో ఇది విప్లవమైన మార్పుల్ని తీసుకొచ్చింది. ఆర్థిక వృద్ధిని బలోపేతం చేసింది. భారత్, గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అవతరించేందుకు మార్గాన్ని సుగమం చేసింది అని ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. దేశీయంగా తయారీ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని మోడీ తీసుకొచ్చారు. దీంతో పాటు కీలక రంగాలన్నింటిలో అనేక సంస్కరణల్ని గత దశబ్ద కాలంలోనే ప్రవేశ పెట్టారని గోయల్ తెలిపారు. వ్యాపార రంగాన్ని మెరుగు పరచడంలో, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం పురోగతి సాధించిందన్నారు. అంకుర సంస్థల్ని బలోపేతం చేసి, ఉపాధి అవకాశాలను సృష్టించిందని ఆయన కొనియాడారు. 2047 నాటికి వికసిత భారత్‌గా మారేందుకు మేకిన్ ఇండియా బలమైన పునాది వేసిందన్నారు.




## కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 25:** కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేషన్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన మొదటి రోజే అనూహ్య స్పందన లభించింది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మార్కెట్ నుంచి రూ.342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు రాగా, తొలిరోజు కొన్ని గంటల్లోనే దాదాపు 3.10 రెట్ల సబ్‌స్క్రిప్షన్ సొంతం చేసుకుంది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాలో 6.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను అందుకోగా, రిటైల్ పోర్షన్‌లో 3.46 రెట్ల బిడ్లు వచ్చాయి. ఇష్యూలో భాగంగా 1,09,93,000 షేర్లను ఆఫర్ చేయగా, 3,40,48,105 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఐపిఒలో భాగంగా రూ.343 కోట్లు సమీకరించాలని కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిర్ణయించింది. ధరల శ్రేణిని రూ.209-220గా నిర్ణయించింది. సెప్టెంబర్ 25న ప్రారంభమైన ఐపిఒ సెప్టెంబర్ 27న ముగియనుంది. ఐపిఒలోభాగంగా 1,55,43,000 తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ ద్వారా సమీకరించనున్న నిధుల్లో రూ.242.5 కోట్లను




రాజస్థాన్‌లోని నీమ్రానా, అల్వార్‌లో కొత్త తయారీ కేంద్రం కోసం ఉపయోగించనున్నట్లు కంపెనీ వివరించింది. మిగిలిన నిధుల్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. రాజస్థాన్‌కు చెందిన కెఆర్ఎన్ సంస్థ రిఫ్రిజిరేటర్లు, ఎసి కోసం హీట్ వెంటిలేషన్లను తయారు చేస్తుంది. హోలాని కన్సల్టెంట్స్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## హ్యుండాయ్ ఐపిఒకు సెబి అనుమతి!

**ముంబై, సెప్టెంబరు 25:** దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండాయ్ మోటార్ అనుబంధ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా 3 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదనకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. అక్టోబరులోనే ఈ మెగా ఇష్యూ ఉండొచ్చని సమాచారం. 2022లో నమోదైన ఎల్ఐసి 2.7 బిలియన్ డాలర్ల ఇష్యూ ఇప్పటి వరకు దేశీయంగా అతిపెద్ద ఐపిఒగా ఉండగా, హ్యుండాయ్ ఇకపై అతిపెద్ద ఐపిఒగా నిలవనుంది. ఈ ఇష్యూ కోసం హ్యుండాయ్ మోటార్ ఇండియా విలువను 18-20 బిలియన్ డాలర్లుగా పరిగణించనున్నారు. హ్యుండాయ్ ఐపిఒ మొత్తం ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. ఐపిఒలో భాగంగా 142,197,700 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఫ్రెష్ షేర్ల జారీ ఉండదు. 1996లో భారత్‌లో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 13 మోడళ్లను విక్రయిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న తొలి వామన కంపెనీ కూడా ఇదే అవుతుంది. 2003లో జపాన్ వాహన దిగ్గజం మారుతి సుజుకి ఎక్ఛేంజీల్లో నమోదైన విషయం విదితమే. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఈ ఐపిఒ ద్వారా రూ.10,414 కోట్లు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3,750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబికి ముసాయిదా పత్రాలను సమర్పించిన విషయం విదితమే.




## తేలిక వాణిజ్య వాహన విభాగంలోకి యూలర్ మోటార్స్

**ముంబై, సెప్టెంబర్ 25:** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ యూలర్ మోటార్స్ బుధవారం బహుళ అవసరాలకు ఉపయోగపడే రెండు ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లతో తేలికపాటి వాణిజ్య వాహనాల విభాగంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లను విక్రయిస్తున్న సంస్థ, ఇంటర్/ఇంట్రా సిటీ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన రెండు స్టార్మ్ ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేసింది. కంపెనీ ఎలక్ట్రిక్ చిన్న వాణిజ్య వాహనాల సెగ్మెంట్ వాటాను ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ విభాగంలో ఉన్నటువంటి మార్కెట్ వాటాకు సమానంగా తీసుకెళ్లాలని యోచిస్తోందని యూలర్ మోటార్స్ సిఇఒ సౌరవ్ కుమార్ తెలిపారు. యూలర్ సంస్థ ఈ రెండు కొత్త మోడళ్లను ఢిల్లీ, చెన్నై, ముంబై, హైదరాబాద్ వంటి ఏడు ప్రధాన నగరాల్లో మొదట పరిచయం చేయనుందని, ఆ తర్వాత ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తోన్న అనేక ఇతర నగరాల్లో ఈ వాహన ఉత్పత్తులను ప్రవేశపెడతామని సౌరవ్ కుమార్‌తెలిపారు. యూలర్ సంస్థ ప్రస్తుతం కంపెనీ యజమాన్యంలోని, ఫ్రాంచైజీ డీలర్ షిప్‌ల కలయికతో దాదాపు 48టచ్ పాయింట్లను నిర్వహిస్తోంది. రూ.8.99 లక్షల ఎక్స్‌షోరూం ధరతో వస్తున్న స్టార్మ్ ‘ఇవి’ 1,250 కిలోల పేలోడ్ సామర్థ్యంతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 140 కి.మీ. ప్రయాణిస్తుంది.



## నయా బిజినెస్‌లోకి అదానీ గ్రూప్..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ దేశంలోని అనేక విమానాశ్రయాలను కొనుగోలు చేసి వాటిని నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ రంగంఽ ఇప్పటికే పెద్ద ఆగడిగా అవతరించిన ఆయన ఇతర దేశాల్లోని విమానాశ్రయాల నిర్వహణకు వెళ్లగా బెడిసికొట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో విమానయాన రంగంలో మరింతగా వ్యాపారాన్ని విస్తరించేందుకు చర్చలు ప్రారంభించారు. ఈ క్రమంలో తన విమానయాన పరిశ్రమలో తన సేవా సామర్థ్యాలను పెంచుకోవడానికి అదానీ గ్రూప్ కొత్త కూటమిని ఏర్పాటుచేయడానికి బొంబార్డియర్ సిఇఒ ఎరిక్ మార్టెల్‌తో ఒక ప్రధాన సమావేశాన్ని నిర్వహించింది. ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసులు, ఎంఆర్ఒ,డిఫెన్స్‌లో భాగస్వామ్యాన్ని చర్చించినట్లు అదానీ తన ట్విట్టర్ ఖాతాద్వారా వెల్లడించారు. ఏవియేషన్ కంపెనీ ప్రధాన వాటాదారుడు పుంజ్ లాయిడ్ గ్రూప్ లిక్విడేషన్‌లోకి వెళ్లడంతో గ్రూప్ గత సంవత్సరం నిర్వహణ మరమ్మత్తు ఓవర్‌హాల్ కంపెనీ ఎయిర్ వర్క్స్ ప్రతిపాదిత రూ.400 కోట్ల కొనుగోలును నిలిపివేసిన తర్వాత ఇది జరిగింది. దీని ఫలితంగా 2022లో అదానీ ప్రతిపాదించిన ఒప్పందం క్లోజ్ చేయలేకపోయింది. బొంబార్డియర్ కెనడా ప్రముఖ వ్యాపార జెట్ తయారీదారు. విమానాల ఉత్పత్తి, రక్షణలో ప్రత్యేకత కలిగిన వాణిజ్య సామ్రాజ్యం కలిగి ఉంది. బాంబార్డియర్ విమానాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలిటరీలు, ప్రభుత్వాలు అలాగే సూపర్ ధనవంతులు ఉపయోగిస్తున్నారు. అదానీ గ్రూప్ కేవలం విమానాశ్రయ సేవలను మాత్రమే అందచేస్తుండగా, విమానాలకు కూడా అనుబంధ సేవలను అందించేందుకు సన్నాహాలు చేస్తోం ది.



వాస్తవానికి ఈ సేవల కోసం ప్రస్తుతం అన్ని విమా నయాన సంస్థలు విదేశీ కంపెనీలపై ప్రధానంగా ఆధార పడుతున్న విషయం విదితమే. ఈక్రమంలో ఎంఆర్ఒ సేవల్లో ఆత్మ నిర్భర భారత్‌సాధించడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా అదానీ గ్రూప్ వేగంగా అడుగులువేస్తోంది. ఎరిక్ మార్టెల్ గౌతమ్ అదానీ సమా వేశం భారతదేశ విమానయాన పరిశ్రమలో కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. విదేశీ ఎంఆర్ఒ సేవలపై ఆధారపడడాన్ని తగ్గించే లక్ష్యంతో, స్థానిక ఎంఆర్ఒ రంగాన్ని సృష్టించి ఆధిపత్యాన్ని సాధించాలని అదానీ ప్రయత్నిస్తోంది. వాస్తవానికి ఈ కూటమి ఏర్పాటు ఎయిర్‌లైన్ కార్యకలాపాలలో అదనపు ఖర్చులను తగ్గించడంలో తోడ్పడుతుందని తెలుస్తోంది. ఇది విజయవంతమైన విమానాల మెయింటెనెన్స్ అండ్ సర్వీస్ రంగంలో భారత్ కొత్త హబ్‌గా అవతరించడానికి చక్కటి అవకాశాలు లభిస్తాయని ఏవియేషన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ భారతదేశ రక్షణ ఏరోస్పేస్ రంగాల్లో తన పాదముద్రను విస్తరిస్తూనే ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో బుధవారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, దాదాపు రోజంతా స్తబ్దుగానే కదలాడాయి. ఆఖరి అరగంటలో బ్యాంకింగ్, పవర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు సరికొత్త గరిష్టాలను అందుకున్నప్పటికీ, బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల ఎగువన ముగియడం విశేషం. ఇంట్రాడేలో 84,743.04 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 255.83 పాయింట్లు పెరిగి 85,169.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 63.75 పాయింట్లు పెరిగి 26,004.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.60గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్‌మహీంద్రా, టాటామోటార్స్, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.66 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2681 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.